

www.andhrajyothy.com

ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHI



గురువారం | 1-5-2025

Nellore | Vijayawada | Hyderabad | Mahaboobnagar | Tirupathi | Visakhapatnam | Ananthapuramu | Karimnagar | Tadepalligudem | Warangal | Guntur | Kurnool | Srikakulam | Rajamahendravaram | Khammam | Kadapa | Ongole | Nallagonda | Nizamabad and Bengaluru

శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు సిటీ

'భాక్రా నంగల్' జలాల్ని మాకివ్వండి

- రాష్ట్ర తాగునీటి అవసరాలు తీరతాయి
- లేదంటే అదనపు నీరు పాక్‌కు వెళ్తుంది
- పంజాబ్‌ను కోరిన హరియాణా సీఎం



న్యూఢిల్లీ, ఏప్రిల్ 30: భాక్రా నంగల్ రిజర్వాయ జలాలను తమ రాష్ట్రంలో తాగునీటి అవసరాలకు విడుదల చేయాలని హరియాణా సీఎం నాయబ్‌సింగ్ సైనీ పంజాబ్ ప్రభుత్వాన్ని కోరారు. లేదంటే అదనపు జలాలు అనవసరంగా పాకిస్థాన్‌కు వెళ్తాయని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం పాక్‌తో సింధు జలాల ఒప్పందాన్ని రద్దు చేసిన నేపథ్యంలో సైనీ ఈ అభ్యర్థన చేయడం గమనార్హం. సింధు జలాల ఒప్పందం పరిధిలోకి అతిపెద్ద భాక్రా నంగల్ రిజర్వాయర్ కూడా వస్తుంది. వర్షాకాలంలోపు ఈ జలాశయంలోని నీటిని ఖాళీ చేయాల్సి ఉందని, అప్పుడే వరద నీటిని నిల్వ చేసుకోవడానికి అవకాశం ఉంటుందని సైనీ తెలిపారు. తమ రాష్ట్రానికి తాగునీటి అవసరాలకు నీళ్లివ్వాలని.. లేదంటే అదనపు జలాలు పాకిస్థాన్‌కు వెళ్లడం మినహా ప్రయోజనం ఉండదని పేర్కొన్నారు. హరియాణా ఇప్పటికే వాటాకు మించి జలాలను వాడుకుందన్న పంజాబ్ ప్రకటనపై స్పందిస్తూ.. అసలు తమకు రావాల్సిన వాటా జలాలు పూర్తిగా అందుబాటులోకి రాలేదని సైనీ చెప్పారు. సింధు జలాల ఒప్పందాన్ని రద్దు చేసిన నేపథ్యంలో.. చీనాబ్, జీలం సహా ఇతర నదుల నీటిని ఉత్తరాది రాష్ట్రాల వ్యవసాయ అవసరాలు తీర్చేందుకు మళ్లించాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు.

భారత్ దెబ్బకు పాక్‌లో ఎండిన చీనాబ్!

- సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా శాటిలైట్ చిత్రాలు



న్యూఢిల్లీ, ఏప్రిల్ 30: పహల్గాం ఉగ్ర దాడి నేపథ్యంలో సింధు జలాల ఒప్పందాన్ని భారత్ నిలిపేయడంతో దాయాది దేశం పాకిస్థాన్ ఉక్కిరిబిక్కిరవుతోంది. రోజుల వ్యవధిలోనే పాక్‌లోని సియాల్‌కోట్‌లో ప్రవహించే చీనాబ్ నది ఎండిపోయింది. దీనికి సంబంధించిన శాటిలైట్ చిత్రాలు సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారాయి. పాక్‌కు జీవనాడి అయిన సింధు జలాలను కట్టడి చేయడంతో.. ఏప్రిల్ 29వ తేదీ కల్లా పొరుగు దేశంలో ప్రధాన నది అయిన చీనాబ్‌లో ప్రవాహాలు పూర్తిగా కనుమరగయ్యాయి.

పాక్‌లో హాఫీజ్ విలాస జీవితం!

- లాహోర్‌లో కట్టుదిట్టమైన భద్రత మధ్య జీవనం
- బట్టబయలు చేసిన శాటిలైట్ ఫొటోలు, వీడియోలు



లాహోర్, ఏప్రిల్ 30: ముంబై పేలుళ్ల సూత్రధారి, లష్కరే తాయిబా ఉగ్రవాద సంస్థ చీఫ్ హాఫీజ్ సయీద్ పాకిస్థాన్‌లో విలాసవంతమైన జీవితం గడుపుతున్న విషయం బట్టబయలైంది. దీనికి సంబంధించిన ఫొటోలు, వీడియోలు తాజాగా బయటికి వచ్చాయి. పాకిస్థాన్ ప్రభుత్వం అతనికి కట్టుదిట్టమైన భద్రతను కల్పించిన విషయం కూడా ఈ ఫొటోలు, వీడియోల ద్వారా తెలుస్తోంది. పాకిస్థాన్ రాజధాని లాహోర్‌లో జనసాంద్రత ఎక్కువగా ఉన్న ప్రాంతంలోనే అతడు నివసిస్తున్నాడు. తాజాగా పహల్గాంలో జరిగిన ఉగ్రదాడికి కూడా అతడే ప్రధాన సూత్రధారిగా భావిస్తున్నారు. హాఫీజ్ సయీద్ నివాసం ఉండే ప్రాంతంలో 24 గంటలూ భద్రత కల్పిస్తున్నారు. ఉపగ్రహ చిత్రాల్లో మూడు ఆస్తులు కనిపిస్తున్నాయి. వాటిలో ఒక పెద్ద భవనంలో అతడు నివసిస్తున్నాడు. అదే మసీదు. దీంతోపాటు మదరసా, హాఫీజ్‌కు వ్యక్తిగత సౌకర్యాలు కల్పించిన ప్రైవేటు పార్కు కూడా ఉన్నాయి. ఆ ప్రైవేటు పార్కు కొత్తగా నిర్మించినది. అతడు జైల్లో ఉన్నాడని పాకిస్థాన్ ప్రభుత్వం చెబుతున్నది అబద్ధమేనని తాజా వీడియోలు స్పష్టం చేస్తున్నాయి.

చార్‌ధామ్ యాత్ర ప్రారంభం

ఉత్తరకాశీ/డెహ్రాడూన్, ఏప్రిల్ 30: అక్షయ తృతీయ పర్వదినాన్ని పురస్కరించుకొని యమునోత్రి, గంగోత్రి దేవాలయాల తలుపులు భక్తుల కోసం తెరుచుకున్నాయి. దీంతో లక్షలాది మంది భక్తులు ఎదురుచూస్తున్న పవిత్ర చార్‌ధామ్ యాత్ర ప్రారంభమయింది. ఉత్తరాఖండ్‌లోని ఉత్తరకాశి జిల్లాలో యమునోత్రి, గంగోత్రి దేవాలయాలు ఉన్నాయి. కేదార్‌నాథ్ దేవాలయాన్ని శుక్రవారం, బద్రీనాథ్ దేవాలయాన్ని ఆదివారం తెరుస్తారు. చార్‌ధామ్ యాత్ర ప్రారంభాన్ని పురస్కరించుకొని ఉత్తరాఖండ్ సీఎం పుష్కర్ సింగ్ ధామి ఎక్స్‌లో భక్తులకు స్వాగతం పలికారు. చార్‌ధామ్ యాత్ర యమునోత్రితో ప్రారంభమై గంగోత్రి, కేదార్‌నాథ్‌ల మీదుగా సాగి బద్రినాథ్‌తో ముగుస్తుంది.

చెరుకు గిట్టుబాటు ధర రూ.355కు పెంపు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 30: చెరుకు రైతులకు కేంద్రం శుభవార్త చెప్పింది. చెరుకు గిట్టుబాటు ధర(ఎఫ్ఆర్‌పీ)లను క్వింటాల్‌కు 4.41% మేర పెంచి రూ.355 చేసింది. ఈ ఏడాది అక్టోబరు నుంచి ప్రారంభమయ్యే 2025-26 సీజన్ నుంచి ఈ ధరలు అమలులోకి వస్తాయి. ప్రధాని మోదీ నేతృత్వంలో బుధవారం జరిగిన క్యాబినెట్ కమిటీ సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నారు. షుగర్ మిల్లులు చెరుకు రైతులకు చెల్లించే కనీస గిట్టుబాటు ధరను ఎఫ్ఆర్‌పీ(ఫెయిర్ అండ్ రెమ్యునరేటివ్ ప్రైస్) అంటారు. ప్రస్తుతం 2024-25 సీజన్‌కు గాను ఈ ఎఫ్ఆర్‌పీ క్వింటాల్‌కు రూ.340గా ఉంది.

ఏపీటీఎస్ ఎండీగా సూర్యతేజ

- ఇ- ప్రగతి సీఈవోగా ప్రఖార్ జైన్

అమరావతి, ఏప్రిల్ 30(ఆంధ్రజ్యోతి): ఆంధ్రప్రదేశ్ టెక్నాలజీ సర్వీసెస్ లిమిటెడ్ ఎండీగా మల్లవరపు సూర్యతేజను నియమిస్తూ ఐటీ శాఖ కార్యదర్శి కాటంనేని భాస్కర్ ఉత్తర్వు జారీ చేశారు. ఆంధ్రప్రదేశ్ ఇన్నోవేషన్ సొసైటీ సీఈవోగా సూర్యతేజ పూర్తి అదనపు బాధ్యతలు చేపడతారు. రియల్ టైమ్ గవర్నెన్స్ సొసైటీ (ఆర్టీజీఎస్) సీఈవో ప్రఖార్ జైన్‌కు ఇ-ప్రగతి సీఈవోగా బాధ్యతలను అప్పగిస్తూ ఐటీ శాఖ కార్యదర్శి కాటంనేని భాస్కర్ బుధవారం ఉత్తర్వు జారీ చేశారు.

యానాం 'జిప్‌మర్'కు ఏపీ సేవలు

- వైద్య విద్యా సంస్థకు అన్ని విధాలా అండగా ఉంటాం: మంత్రి సత్యకుమార్

అమరావతి, ఏప్రిల్ 30(ఆంధ్రజ్యోతి): యానాంలోని జిప్‌మెర్ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రికి అవసరమైన సాయాన్ని అందిస్తామని రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ తెలిపారు. కేంద్రపాలిత ప్రాంతమైన పుదుచ్చేరిలో భాగమైన యానాంలో ప్రఖ్యాత జవహర్ లాల్ నెహ్రూ ఇనిస్టిట్యూట్ ఆఫ్ పోస్ట్ గ్రాడ్యుయేట్ మెడికల్ ఎడ్యుకేషన్ అండ్ రిసెర్చ్(జిప్‌మర్) వంద పడకల సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిని నిర్మించింది. అయితే.. ఈ సంస్థ ద్వారా ప్రజలకు సేవలందించడానికి జిప్‌మర్ ఏపీ సాయాన్ని కోరింది. ఈ విషయంపై యానాం ఆరోగ్యశాఖ మాజీ మంత్రి మల్లాడి కృష్ణారావు, జిప్‌మెర్ డైరెక్టర్ వీయస్ నేగి, ఉన్నతాధికారులు బుధవారం ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్‌తో చర్చించారు. తమ మల్టీ స్పెషాలిటీ విభాగాల్లో సేవలందించడానికి అవసరమైన సిబ్బందిని సమకూర్చాలని కృష్ణారావు కోరారు. జిప్‌మర్ సేవలను తెలుగు వారు కూడా వినియోగించుకుంటున్నారని, ఈ నేపథ్యంలో సంస్థకు సాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. దీనికి మంత్రి సత్యకుమార్ అంగీకరించారు. సంబంధిత ప్రతిపాదనలు పంపాలని సూచించారు.

ఏ క్షణంలోనైనా పాక్‌పై దాడి?

(మొదటిపేజీ తరువాయి)


మంగళవారం డెహ్రాడూన్‌లో సైనికుల విన్యాసాలు(ఫైల్)

బోర్డును మోదీ సర్కారు తాజాగా పునర్వ్యవస్థీకరించింది. 'రా' మాజీ చీఫ్‌ను ఛైర్మన్‌గా, ఆరుగురు కీలక అధికారులనుసభ్యులుగా నియమించింది. పాక్ సీమాంతర ఉగ్రవాదం గురించి చాటిచెప్పడంతోపాటు తాము తీసుకోబోయే చర్యలను వివరించేందుకు భారత్ జీ-20, గల్ఫ్ దేశాలతో సహా ఇప్పటికే 25 ప్రధాన దేశాలను సంప్రదించింది. పాకిస్థాన్‌ను తీవ్రంగా వ్యతిరేకిస్తున్న తాలిబాన్‌ను కూడా విశ్వాసంలోకి తీసుకున్నట్లు సమాచారం. పహల్గాం ఉగ్రదాడిని తాలిబాన్ తీవ్రంగా ఖండించిన సంగతి తెలిసిందే. ఖైబర్ పఖ్తున్‌ఖ్వాలో పాకిస్థాన్ ఇప్పటికే తాలిబాన్ తిరుగుబాటును ఎదుర్కొంటోంది. ఈ క్రమంలో భారత విదేశాంగ శాఖ సంయుక్త కార్యదర్శి ఆనంద్ ప్రకాశ్ నేతృత్వంలో భారత ప్రతినిధులు కాబూల్ చేరుకుని తాలిబాన్ విదేశాంగ మంత్రితో చర్చలు జరిపారు. తాజాగా కేంద్ర విదేశాంగ శాఖ మంత్రి జైశంకర్ స్వయంగా పీ5 దేశాలైన అమెరికా, చైనా, బ్రిటన్, రష్యా, ఫ్రాన్స్ విదేశాంగ మంత్రులతో మాట్లాడారు. మరోవైపు బుధవారం రెండోసారి జరిగిన భద్రతా వ్యవహారాల క్యాబినెట్ కమిటీ సమావేశంలో ప్రధాని మోదీ త్రివిధ దళాల సన్నద్ధతపై సమీక్షించారు. త్రివిధ దళాలు ఇప్పటికే కీలక విన్యాసాలు ప్రారంభించాయని అధికారులు ప్రధానికి వివరించినట్లు తెలిసింది. భారత వైమానిక దళం 'ఆక్రమణ్' పేరుతో నేలపై, పర్వతాలపై దాడులు జరిపేందుకు విన్యాసాలు ప్రారంభించగా, ఆర్మీ నైరుతి కమాండ్ తమ దళాలకు ఆయుధాల ప్రయోగంలో శిక్షణను ముమ్మరం చేసింది.

పాక్ కాల్పులు.. భారత్ ఎదురుకాల్పులు..

జమ్మూకశ్మీరులోని పరగవాల్ సెక్టార్‌లో నియంత్రణ రేఖ వద్ద నిబంధనలను ఉల్లంఘించి బుధవారం పాక్ దళాలు కాల్పులు జరిపాయి. వారికి మన సైన్యం ఎదురు కాల్పులతో దీటైన జవాబిచ్చింది. మరోవైపు సింధు జలాల ఒప్పందం రద్దును అమలు చేసే విషయమై కేంద్ర హోంమంత్రి అమిత్ షా, జలశక్తి మంత్రి సీఆర్ పాటిల్ బుధవారం రాత్రి కీలక చర్చలు జరిపారు.

జాతీయ భద్రతా సలహా బోర్డు..

భారతదేశ రక్షణ పరిస్థితిని విశ్లేషించి, ఎప్పటికప్పుడు సిఫారసులు చేసేందుకు గాను జాతీయ భద్రతా సలహా బోర్డును పునర్వ్యవస్థీకరించారు. దీనికి ఛైర్మన్‌గా రా మాజీ చీఫ్ అలోక్ జోషీని నియమించారు. ఈ బోర్డులో ముగ్గురు సైనిక నేపథ్యం, ఇద్దరు పోలీసు నేపథ్యం, ఒకరు విదేశాంగ వ్యవహారాల నేపథ్యం కలిగిన వారు ఉన్నారు. సదరన్ ఆర్మీ కమాండర్ లెఫ్టినెంట్ జనరల్ ఏకే సింగ్, వెస్ట్రన్ ఎయిర్ మాజీ కమాండర్ ఎయిర్ మార్షల్ పీఎం సిన్హా, మాజీ రేర్ అడ్మిరల్ మాంటీ ఖన్నా, మాజీ ఐపీఎస్ అధిరులు రాజీవ్ రంజన్ వర్మ, మన్మోహన్ సింగ్, విదేశాంగ శాఖ మాజీ అధికారి బి.వెంకటేశ్ వర్మ వీరిలో ఉన్నారు. పశ్చిమ గోదావరి జిల్లాకు చెందిన మాజీ ఐఎఫ్ఎస్ అధికారి వెంకటేశ్ వర్మ హైదరాబాద్ పబ్లిక్ స్కూలులో, నిజాం కాలేజీలో చదివారు. 1988 బ్యాచ్ అధికారి అయిన వర్మ.. రష్యా, చైనా దేశాలకు రాయబారిగా పనిచేశారు. భారత్-అమెరికా అణు ఒప్పందంలో కీలక పాత్ర పోషించారు. పాకిస్థాన్‌పై తదుపరి దశ ఆంక్షలు, దాడులపై ఈ బోర్డు సలహాలు ఇవ్వనుంది.

పాక్‌కు మన గగనతలం బంద్

పాకిస్థాన్‌కు చెందిన అన్ని రకాల విమానాలకు గగనతలాన్ని మూసివేస్తూ భారత్ బుధవారం నిర్ణయం తీసుకుంది. పాక్ ఇప్పటికే భారత విమానాలకు తమ గగనతలాన్ని మూసివేసింది. తాజాగా భారత్ ఆ చర్య తీసుకుంది. దీనితో పాక్ నుంచి దక్షిణాసియా, ఆగ్నేయాసియా దేశాలకు వెళ్లే విమానాలు.. చైనా లేదా శ్రీలంక మీదుగా చుట్టూ తిరిగి వెళ్లాల్సిందే. ఇప్పటికే ఆర్థికంగా కుదేలైన పాక్ విమానయాన సంస్థలకు దీనితో మరింత దెబ్బతగలడం ఖాయమని నిపుణులు చెబుతున్నారు.

786 పాకిస్థాన్‌కు.. 1,465మంది భారత్‌కు..

పాకిస్థానీల వీసాల రద్దు నిర్ణయం తర్వాత భారతదేశం నుంచి 786 మంది పాక్ దేశస్థులు వెళ్లిపోయారు. వీరిలో దౌత్యవేత్తలు, వారి కుటుంబసభ్యులు, సిబ్బంది కూడా ఉన్నారు. వీరితో పాటు పాక్ వీసా కలిగి ఉన్న 8 మంది భారతీయులు కూడా వెళ్లిపోయారు. మరోవైపు, పాకిస్థాన్ నుంచి 1,465 మంది ఇండియాకు వచ్చారు.

ఆలస్యం చేయొద్దు: రాహుల్

న్యూఢిల్లీ, ఏప్రిల్ 30: పహల్గాంలో 28 మంది పర్యాటకుల ప్రాణాలను బలిగొన్న ఉగ్రమూక భారీ మూల్యం చెల్లించుకోవాల్సిందేనని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ అన్నారు. ఈ దాడికి బాధ్యులైన వారిపై ఆలస్యం చేయకుండా ప్రధాని మోదీ కఠిన చర్యలు తీసుకోవాలని.. తద్వారా ఇలాంటి మూర్ఖపు చేష్టలకు పాల్పడితే భారత్ ఎంతమాత్రం ఉపేక్షించదనే గట్టి సందేశాన్ని ఇవ్వాలని పేర్కొన్నారు. పహల్గాం ఘటనలో ప్రభుత్వం తీసుకోబోయే చర్యలకు తమ నుంచి వందశాతం మద్దతు ఉంటుందని రాహుల్ ఈ సందర్భంగా స్పష్టం చేశారు.

లోకం తీరు



పాక్ సైన్యంలో తిరుగుబాటు?



న్యూఢిల్లీ, ఏప్రిల్ 30: పహల్గాం ఉగ్ర దాడికి ప్రతీకారంగా భారత్ యుద్ధానికి దిగుతుందని పాకిస్థాన్ పాలకులే కాదు.. సైన్యం కూడా భయపడుతున్నట్లు వార్తలు వెలువడుతున్నాయి. కొందరు సైనికులు, సైన్యాధికారులు తిరుగుబాటు చేయగా.. పలువురు ఏకంగా ఆర్మీకే గుడ్‌బై చెప్పేశారని 'ఎకనమిక్ టైమ్స్' పత్రిక తాజాగా కథనం ప్రచురించింది. అన్నిటి కంటే ముఖ్యంగా.. ఆర్మీ చీఫ్ జనరల్ అసీం మునీర్ అజ్ఞాతంలోకి వెళ్లినట్లు ప్రచారం జరుగుతున్నట్లు వెల్లడించింది. ఆయన పాక్ ఆర్మీ హెడ్‌క్వార్టర్స్ రావల్పిండిలో బంకర్లో దాక్కుని ఉన్నారని పాక్ ప్రభుత్వంలో కొందరు అధికారులు చెబుతుండగా.. కుటుంబంతో కలిసి విదేశాలకు పరారయ్యారని సోషల్ మీడియాలో కథనాలు వెలువడుతున్నాయి. అయితే, పాక్ దీన్ని కొట్టిపారేసింది. యుద్ధభయంతో కుటుంబ సభ్యుల ఒత్తిడి తట్టుకోలేక ఇప్పటికే 4,500 మంది సైనికులు, 250 మంది సైన్యాధికారులు పాక్ సైన్యానికి గుడ్‌బై చెప్పేశారని 'ది డైలీ గార్డియన్' పత్రిక తెలిపింది. ఇంకొన్ని వేల మంది ఉద్యోగాలకు రాజీనామా దరఖాస్తులు సమర్పించారు. దీంతో ఆర్మీ చీఫ్ మునీర్ షాకైనట్లు తెలిసింది. సైన్యంలో ధైర్య స్థైర్యాలు నింపేందుకు ఇంటర్-సర్వీసెస్ పబ్లిక్ రిలేషన్స్ (ఐఎస్‌పీఆర్) డీజీ మేజర్ జనరల్ ఫైసల్ మెహమూద్ మాలిక్‌ను రంగంలోకి దించారు. ఆయన అన్ని ర్యాంకుల సాయుధ బలగాల నుద్దేశించి ఏప్రిల్ 26న రాసిన రహస్య లేఖ వెలుగులోకి వచ్చింది. మనోబలం కోల్పోవద్దని.. దేశానికి విశ్వాసపాత్రులుగా ఉండాలని మాలిక్ అందులో కోరారు.

24-36 గంటల్లో మాపై దాడి..


తరార్

న్యూఢిల్లీ, ఏప్రిల్ 30: రాబోయే 24-36 గంటల్లో (నేడో, రేపో) భారతదేశం తమపై సైనిక దాడి చేస్తుందని పాకిస్థాన్ సమాచార, ప్రసారాల శాఖ మంత్రి అతుల్లా తరార్ అన్నారు. ఈ విషయమై తమకు విశ్వసనీయ సమాచారం ఉందని చెప్పారు. సైనిక చర్య కోసం భారత్.. పహల్గాం ఉగ్రదాడిని సాకుగా వాడుకోవాలని చూస్తోందన్నారు. భారత్ దాడి చేస్తే మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు. సైనిక దాడి తర్వాతి పరిణామాలకు బాధ్యత వహించాల్సి ఉంటుందని బుధవారం ఎక్స్‌లో పోస్టు చేశారు. అయితే, ఈ వ్యాఖ్యలపై భారత్ స్పందించలేదు. త్రివిధ దళాలకు భారత ప్రభుత్వం పూర్తి స్వేచ్ఛనిచ్చిందన్న వార్తల నేపథ్యంలో తరార్ వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి. మరోవైపు, భారత్ దాడి చేస్తుందన్న అంచనాల నేపథ్యంలో ఇస్లామాబాద్, లాహోర్ నగరాలను నో ఫ్లై జోన్‌గా ప్రకటించారు. ఈ రెండు నగరాల గగనతలంలో ఎలాంటి విమానాలు, హెలికాప్టర్లు, డ్రోన్లు ఎగరకుండా ఆదేశాలు జారీ చేశారు. శుక్రవారం వరకు ఈ ఆదేశాలు అమల్లో ఉంటాయని తెలిపారు. పాకిస్థాన్‌లో రెగ్యులర్ విమాన సర్వీసులను కూడా తగ్గించినట్లు సమాచారం. పాక్ ఆక్రమిత కశ్మీరులోని గిల్గిట్, స్కర్దు వైపు వెళ్లే విమాన సర్వీసులను ప్రైవేటు విమాన సంస్థలు రద్దు చేశాయి. కాగా, పాక్ రక్షణ మంత్రి ఖవాజా ఆసిఫ్ కూడా తరార్ చేసినటువంటి వ్యాఖ్యలే చేశారు. పాకిస్థాన్‌పై ఇండియా తప్పకుండా దాడి చేస్తుందని భావిస్తున్నానని చెప్పారు.

రంగంలోకి ఐక్యరాజ్య సమితి

- ఉగ్రదాడిని ఖండించిన గుటెర్రస్
- జైశంకర్‌కు, పాక్ ప్రధానికి ఫోన్



న్యూఢిల్లీ, ఏప్రిల్ 30: పహల్గాం ఉగ్రదాడితో ఉద్రిక్తతలు పెరుగుతున్న వేళ ఐక్యరాజ్య సమితి రంగంలోకి దిగింది. భారత విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్‌తో పాటు పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్‌తో యూఎన్ సెక్రటరీ జనరల్ ఆంటోనియో గుటెర్రస్ మంగళవారం వేర్వేరుగా ఫోన్‌లో మాట్లాడారు. ఉగ్రదాడిని ఆయన తీవ్రంగా ఖండించారు. భారత్-పాక్ మధ్య పెరుగుతున్న ఉద్రిక్తతలపై ఆందోళన వ్యక్తం చేశారు. విషాదకర పరిణామాలకు దారితీసే ఘర్షణను నివారించాల్సిన అవసరాన్ని నొక్కిచెప్పారు. కాగా, ఈ మారణకాండకు పాల్పడిన వారితో పాటు దీనికి కుట్రదారులు, మద్దతుదారులను కఠినంగా శిక్షించాలని భారత్ కృతనిశ్చయంతో ఉందని ఆయనకు వివరించినట్లు జైశంకర్ ఓ పోస్టులో తెలిపారు. కాగా, పహల్గాం ఘటనపై పారదర్శకమైన, తటస్థ దర్యాప్తు కోసం విజ్ఞప్తి చేశానని షరీఫ్ తెలిపారు. ఇదిలా ఉండగా, ఉగ్రదాడిపై అల్జీరియా, గ్రీస్, సియెర్రా లియోన్, గయానా, స్లోవేనియా, సోమాలియా, పనామా దేశాల విదేశాంగ మంత్రులతో జైశంకర్ చర్చించారు. పహల్గాం ఉగ్రదాడిని ఖండించడంతో పాటు భారత్‌కు సంఘీభావం తెలిపినందుకు ఆయా దేశాలకు జైశంకర్ కృతజ్ఞతలు తెలిపారు.

భారత్‌పై పాక్ దుష్ప్రచార యుద్ధం!

యుద్ధానికి ఆర్మీ సిద్ధంగా లేదని.. రక్షణ సమావేశంలో తేల్చారంటూ నకిలీ పత్రాల సర్క్యులేషన్

- పహల్గాం దాడికి భద్రతా వైఫల్యమే కారణమంటూ జనరల్ సుచీంద్రను తొలగించారనే వదంతులు
- అవన్నీ అవాస్తవాలని తేల్చిన పీఐబీ



జనరల్ సుచీంద్రను తొలగించారంటూ పాకిస్థాన్ చేసిన ప్రచారాన్ని ఫ్యాక్ట్ చెక్ చేసి వదంతులుగా కొట్టిపారేస్తూ పీఐబీ పోస్టు చేసిన చిత్రం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 30: పహల్గాం ఉగ్రదాడి నేపథ్యంలో అంతర్జాతీయంగా పాకిస్థాన్ దుర్నీతిపై చర్చ జరుగుతుండటం, భారత్ తీవ్ర చర్యలు చేపట్టిన నేపథ్యంలో... పాకిస్థాన్ తప్పుడు ప్రచారాలకు దిగింది. ఆ దేశానికి చెందిన మీడియా, సోషల్ మీడియా ఖాతాల ద్వారా అడ్డగోలుగా దుష్ప్రచారం చేస్తోంది. కేంద్ర ప్రభుత్వానికి చెందిన ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరో (పీఐబీ) ఫ్యాక్ట్ చెక్ విభాగం ఈ దుష్ప్రచారం నిగ్గు తేల్చి.. నకిలీ వార్తలని స్పష్టం చేస్తూ వస్తోంది. అయినా పాక్ నుంచి ఇలాంటి తప్పుడు ప్రచారం మరింతగా సాగుతూనే ఉంది. భారత సైన్యం మానసిక స్థైర్యాన్ని దెబ్బతీయడానికి ఇలాంటి ప్రయత్నాలు జరుగుతున్నాయని రక్షణ వర్గాలు తెలిపాయి. కేంద్ర సైబర్ నిఘా సంస్థలు ఇలాంటి తప్పుడు ప్రచారంపై చేస్తున్న సోషల్ మీడియా ఖాతాలపై నిఘా పెట్టి, తగిన చర్యలు చేపట్టనున్నాయని వెల్లడించాయి. పౌరులెవరూ ఈ తప్పుడు ప్రచారాలను నమ్మవద్దని సూచించాయి. అసలు పహల్గాం ఉగ్రదాడికి స్థానిక ఉగ్రవాదులే కారణమని, భద్రతా వైఫల్యంతోనే దాడి జరిగిందని భారత్ తేల్చిందని.. అందుకే నార్తర్న్ కమాండెంట్ లెఫ్టినెంట్ జనరల్ సుచీంద్ర కుమార్‌ను పదవి నుంచి తొలగించి, విచారణ చేపట్టారని పాక్ మీడియా, సోషల్ మీడియా ఖాతాల్లో ప్రచారం చేయడం మొదలుపెట్టింది. నిజానికి సుచీంద్రకుమార్ ఏప్రిల్ 30న పదవీ విరమణ చేస్తున్న నేపథ్యంలో.. ఆ స్థానంలో లెఫ్టినెంట్ ప్రతీక్ శర్మకు బాధ్యతలు అప్పగించారు.

+ అరేబియా సముద్రంలో గస్తీ కాస్తున్న ఐఎన్ఎస్ విక్రాంత్ యుద్ధ నౌకను పేల్చివేస్తామంటూ యెమెన్ హౌతీ తిరుగుబాటుదారులు హెచ్చరించారని, దానికితోడు యుద్ధ నౌకలో అగ్ని ప్రమాదం జరగడంతో.. భారత్ దాన్ని వెనక్కి పిలిపించిందంటూ కూడా ప్రచారం చేస్తున్నారు. కానీ అవసరమైతే పాకిస్థాన్‌పై దాడి చేయడానికి వీలుగా ఐఎన్ఎస్ విక్రాంత్‌ను అరేబియా సముద్రంలోనే మోహరించి ఉంచారు.

+ ఏవో చిన్నపాటి దాడులు తప్ప.. పాక్‌పై పూర్తిస్థాయిలో దాడికి ఆర్మీ సిద్ధంగా లేదని యుద్ధ సన్నాహాల సమావేశంలో తేల్చారంటూ.. కొన్ని నకిలీ పత్రాలను పాక్ అనుకూల సోషల్ మీడియా ఖాతాల ద్వారా వైరల్ చేస్తున్నారు. అవి తప్పుడు పత్రాలని పీఐబీ తేల్చింది.

+ ఇక కశ్మీర్‌లోని పూంఛ్ సెక్టార్‌లో ఎల్వోసీ వెంట భారత రాఫెల్ యుద్ధ విమానాన్ని పాక్ కూల్చివేసిందంటూ ఓ వీడియోను సర్క్యులేట్ చేస్తున్నారు. నిజానికి అది గత ఏడాది మహారాష్ట్రలో కూలిపోయిన సుఖోయ్-30ఎంకేఐ యుద్ధ విమానం తాలుకు వీడియోగా తేల్చారు.

అగ్నికీలల్లో ప్రాణాలు బుగ్గి!

- కోల్‌కతాలో అగ్నిప్రమాదం..14మంది మృతి

కోల్‌కతా, ఏప్రిల్ 30: కోల్‌కతాలో ఘోర అగ్ని ప్రమాదం సంభవించింది. సెంట్రల్ కోల్‌కతాలోని ఓ హోటల్(లాడ్జి)లో మంగళవారం సాయంత్రం మంటలు చెలరేగి ఇద్దరు చిన్నారులు సహా 14 మంది దుర్మరణం చెందారు. మరో 13 మంది ఆస్పత్రిపాలవ్వగా వారిలో కొందరి పరిస్థితి విషమంగా ఉంది. నగరంలోని ప్రముఖ హోల్‌సేల్ మార్కెట్ అయిన బుర్రాబజార్‌లోని ఇరుకైన సందుల్లో ఉన్న రితురాజ్ హోటల్‌లో ఈ దుర్ఘటన జరిగింది. ఆరు అంతస్తులలో ఉన్న రితురాజ్ హోటల్‌లోని 42 గదుల్లో ప్రమాదం జరిగిన సమయంలో 88 మంది అతిథులు ఉన్నారు. అయితే, ఏం జరిగిందో తెలియదు కానీ మంగళవారం సాయంత్రం ఏడున్నర గంటల తర్వాత హోటల్‌లో ఒక్కసారిగా మంటలు చెలరేగి క్షణాల్లో భవనం అంతా వ్యాపించాయి. హోటల్‌లో నుంచి బయటికి వచ్చేందుకు భవనంలో ఒకేఒక్క సన్నని మెట్ల మార్గం ఉండడంతో చాలామంది బయటికి రాలేక లోపలే ఇరుక్కుపోయారు. కొందరు భవనంపైకి ఎక్కారు. అయితే, అగ్నికీలలు చెలరేగుతుండడం, భవనం అంతా పొగ వ్యాపించడంతో.. కాలిన గాయాలతో కొందరు, పొగ వల్ల ఊపిరాడక మరికొందరు ప్రాణాలు కోల్పోయారు. అగ్నికీలల నుంచి తప్పించుకునేందుకు కొందరు భవనం కిటికీల్లోంచి కిందికి దూకి చనిపోయారు. ఘటనాస్థలికి చేరుకున్న అగ్నిమాపక సిబ్బంది 10 గంటలకు పైగా శ్రమించి మంటలను అదుపులోకి తీసుకొచ్చారు.

డిజిటల్ యాక్సెస్ ప్రాథమిక హక్కు

- సుప్రీంకోర్టు కీలక తీర్పు



న్యూఢిల్లీ, ఏప్రిల్ 30: డిజిటల్ యాక్సెస్ ఓ ప్రాథమిక హక్కు అని, ప్రజలందరికీ దానిని ప్రభుత్వం అందుబాటులో ఉంచాలని సుప్రీం కోర్టు స్పష్టం చేసింది. గ్రామీణ ప్రాంతాల్లో నివసించే వారికైనా, సమాజంలో వెనుకబాటుకు గురవుతున్న వర్గాల వారికైనా సమానంగా డిజిటల్ సేవలు అందాల్సిందేనని పేర్కొంది. రెండు ప్రజా ప్రయోజన వ్యాజ్యాల(పిల్)ను విచారించిన జస్టిస్ పార్థీవాలా, జస్టిస్ ఆర్.మాధవన్‌లతో కూడిన ధర్మాసనం ఈ చరిత్రాత్మక తీర్పును బుధవారం వెలువరించింది. డిజిటల్ అంతరాలను తగ్గించడం ఇక ఎంతమాత్రం విధానపరమైన విచక్షణకు సంబంధించిన అంశం కాదని, గౌరవప్రదంగా జీవించే హక్కును పరిరక్షించేందుకు రాజ్యాంగపరమైన ఆవశ్యకత ఉన్న అంశంగా మారిందని ధర్మాసనం స్పష్టం చేసింది. "ప్రస్తుత పరిస్థితుల్లో అత్యవసర సేవలు, పాలన, విద్య, ఆరోగ్య భద్రత, ఆర్థిక అవకాశాలు డిజిటల్ ప్లాట్‌ఫామ్‌ల ద్వారా అందుతున్నాయి. ఈ సాంకేతిక యుగంలో రాజ్యాంగంలోని అధికరణ 21 కింద జీవించే హక్కును పునర్నిర్వచించి ప్రస్తుత పరిస్థితులకు అన్వయించుకోవాల్సిన అవసరం తప్పనిసరిగా ఉంది. అసమానలతో కూడిన డిజిటల్ పరికరాలు, నైపుణ్యం, కంటెంట్ ద్వారా డిజిటల్ విభజన కొనసాగుతోంది" అని కోర్టు పేర్కొంది. కోర్టు విచారించిన రెండు పిల్స్‌లో ఒకటి యాసిడ్ దాడి బాధితురాలు ప్రజ్ఞ ప్రసూన్ దాఖలు చేశారు. ఓ బ్యాంకులో ఖాతా తెరిచేందుకు నో యువర్ కస్టమర్ (కేవైసీ) సమర్పణలో తాను ఎదుర్కొన్న ఇబ్బందులను పిటిషన్‌లో ఆమె పేర్కొన్నారు. యాసిడ్ దాడిలో తన ముఖం ఆకృతి మారిపోవడంతో పాటు, కళ్లకు కూడా చాలా నష్టం కలగడంతో కనురెప్పలను మూయలేక బ్యాంకులో లైవ్ కేవైసీ పూర్తి చేయలేకపోయానని ఆమె వాపోయారు. తనలాంటి యాసిడ్ దాడి బాధితుల విషయంలో కేవైసీ పూర్తి చేయడానికి కేంద్రానికి తగిన మార్గదర్శకాలు జారీచేయాలని ఆమె తన పిటిషన్‌లో కోరారు. ఈ పిటిషన్ విచారణ సందర్భంగా కేవైసీ విధివిధానాలను మార్చాల్సిన ఆవశ్యకత ఉందని ధర్మాసనం స్పష్టం చేస్తూ 20 మార్గదర్శకాలను జారీ చేసింది.

మా కంపెనీ కోడ్‌లో 30 శాతం.. ఏఐతోనే!

- మైక్రోసాఫ్ట్ సీఈఓ సత్య నాదెళ్ల వెల్లడి



వాషింగ్టన్, ఏప్రిల్ 30: ప్రస్తుతం తమ కంపెనీ కోడ్‌లో 20 నుంచి 30 శాతం వరకూ కృత్రిమమేధ (ఏఐ)తోనే రాస్తున్నామని మైక్రోసాఫ్ట్ సీఈఓ సత్య నాదెళ్ల తెలిపారు. ఏఐతో కోడ్ రాయించే ప్రక్రియను రోజురోజుకీ పెంచుతున్నామన్నారు. మంగళవారం అమెరికాలోని కాలిఫోర్నియాలో మెటా కంపెనీ ఏఐ అంశంపై నిర్వహించిన ఓ కార్యక్రమంలో.. ఆ సంస్థ సీఈఓ మార్క్ జుకర్‌బర్గ్‌తో మాట్లాడుతూ సత్య నాదెళ్ల ఈ వివరాలు వెల్లడించారు. కోడ్ తయారీలో మెటా ఏ మేరకు ఏఐను వాడుతోందని జుకర్‌బర్గ్‌ని సత్య నాదెళ్ల ప్రశ్నించగా.. తనకు కచ్చితమైన వివరాలు తెలియవన్నారు. కాకపోతే భవిష్యత్తులో తమ కంపెనీకి చెందిన ఏఐ లామా వర్షన్లను రూపొందించేందుకోసం అవసరమైన ఏఐ మోడల్‌ను తయారుచేస్తున్నామని జుకర్‌బర్గ్ తెలిపారు. వచ్చే ఏడాదికి తమ ప్రాజెక్టుల అభివృద్ధిలో దాదాపు సగం మేర ఏఐనే వాడతామన్నారు. తమ కంపెనీ కోడ్‌లో 25 శాతానికిపైగా ఏఐతోనే రూపొందిస్తున్నామని గూగుల్ సీఈఓ సుందర్ పిచాయ్ గత ఏడాది అక్టోబరులో వెల్లడించారు.

www.andhrajyothy.com

ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHI

గురువారం | 1-5-2025

Nellore | Vijayawada | Hyderabad | Mahaboobnagar | Tirupathi | Visakhapatnam | Ananthapuramu | Karimnagar | Tadepalligudem | Warangal | Guntur | Kurnool | Srikakulam | Rajamahendravaram | Khammam | Kadapa | Ongole | Nallagonda | Nizamabad and Bengaluru | శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు సిటీ

అతి వేగానికి ఆరుగురు బలి

ఇంట్లోకి దూసుకెళ్లిన కారు.. ఐదుగురు మెడికోల దుర్మరణం

ఇంట్లోని వృద్ధుడూ బలి.. నెల్లూరు జిల్లాలో ఘోర ప్రమాదం

2

ఘటనాస్థలిలో తుక్కుతుక్కైన కారు.. పూర్తిగా కుప్పకూలిన పూరిల్లు.. కారు కింద వృద్ధుడు రమణయ్య మృతదేహం



చందనోత్సవంలో పెను విషాదం

సింహగిరిపై గోడ కూలి ఏడుగురు భక్తులు మృతి





సింహాచలం వరాహలక్ష్మీనృసింహ స్వామి చందనోత్సవం సందర్భంగా కూలిన గోడ వద్ద సహాయక చర్యలు (ఇన్‌సెట్) దుర్ఘటనలో అసువులుబాసిన యువ జంట పిల్లా మహేశ్, శైలజ

- నాలుగు రోజుల కిందటే గోడ నిర్మాణం పూర్తి
- బలమైన పునాది లేదు.. నాసిరకంగా పనులు
- సింహాచలంలో భారీ వర్షం, గాలులు
- ఒక్కసారిగా కుప్పకూలిన రిటైనింగ్ వాల్
- సిమెంటు ఇటుకలు, మట్టి కింద నలిగిన భక్తులు
- ఒకే కుటుంబంలో నలుగురు మృతి
- వారిలో మూడేళ్ల కిందట పెళ్లయిన యువజంట
- మృతుల కుటుంబాలకు 25 లక్షల ఎక్స్‌గ్రేషియా
- విచారణకు కమిటీ ఏర్పాటు.. 72 గంటల్లో నివేదికకు సీఎం ఆదేశం.. ముర్ము, మోదీ దిగ్భ్రాంతి



విశాఖపట్నం, ఏప్రిల్ 30 (ఆంధ్రజ్యోతి): సింహాచలం వరాహలక్ష్మీనృసింహ స్వామి చందనోత్సవంలో ఘోర విషాదం చోటుచేసుకుంది. వర్షపు నీటిని మళ్లించేందుకు నిర్మించిన గోడే... భారీ వర్షానికి కుప్ప కూలింది. సరైన నాణ్యత, బలమైన పునాదిలేకుండా నిర్మించిన రిటైనింగ్ వాల్.. కట్టిన మూడు రోజులకే కూలిపోయింది. అప్పన్న నిజరూప దర్శనం కోసం.. క్యూలో కదులుతున్న ఏడుగురు భక్తులను

మిగతా 9వ పేజీలో...

దేవుడి శాఖకు ఇన్‌చార్జులే దిక్కు!
ఈవోలూ అదనపు బాధ్యతల్లోనే

సింహగిరిపై నిర్లక్ష్యపు 'గోడ'
హడావుడిగా నాసిరకం పనులు

● క్షణాల్లో సజీవ సమాధి
కూలిన గోడ రాళ్లు, మట్టిలో కూరుకుపోయి కొందరు.. ఇలా నలిగిపోయి కొందరు అక్కడికక్కడే చనిపోయారు



మార్చురీ వద్ద మృతుల కుటుంబీకులను ఓదారుస్తున్న హోంమంత్రి అనిత

దేశవ్యాప్తంగా కులగణన



తదుపరి జనాభా లెక్కలతో పాటు నిర్వహణ.. కేంద్ర క్యాబినెట్ కీలక నిర్ణయం

- కొన్ని రాష్ట్రాలు రాజకీయ కారణాలతో కులాల లెక్కలు తీశాయి.. అవి అసమగ్రం
- ఇలాంటి వాటితో సమాజంలో సందేహాలు
- ఈ నేపథ్యంలోనే కులగణనకు నిర్ణయం
- దేశంలో సామాజిక ఐక్యత దెబ్బతినకుండా ఉండాలన్న లక్ష్యమే ఇందుకు కారణం
- కులగణనకు కాంగ్రెస్ తొలినుంచీ వ్యతిరేకం
- మేం జరిపే జన, కులగణనతో దేశం పటిష్ఠం
- ఏ వర్గాన్నీ నొప్పించకుండా 10 శాతం ఈడబ్ల్యూఎస్ కోటాను మేం తీసుకొచ్చాం
- కేంద్ర సమాచార మంత్రి అశ్వినీ వైష్ణవ్
- సెప్టెంబరు నుంచి జన, కులగణన ప్రారంభం?



మీడియాతో కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్

న్యూఢిల్లీ, ఏప్రిల్ 30 (ఆంధ్రజ్యోతి): దేశవ్యాప్తంగా కులగణనకు విపక్షాలు డిమాండ్ చేస్తున్న తరుణంలో.. మోదీ సర్కారు కీలక నిర్ణయం తీసుకుంది. బుధవారం జరిగిన రాజకీయ వ్యవహారాల క్యాబినెట్ కమిటీలో.. త్వరలో చేపట్టనున్న జనాభా లెక్కలతోపాటే.. కులగణనను నిర్వహించాలని తీర్మానించింది. తెలంగాణ, కర్ణాటకల్లో కులగణన జరిపిన కాంగ్రెస్‌ను రాజకీయంగా తిప్పికొట్టేందుకు మోదీ ఆధ్వర్యంలోని క్యాబినెట్ కమిటీ(సీసీపీఏ) తీసుకున్న ఈ నిర్ణయం 'మాస్టర్ స్ట్రోక్' అని రాజకీయ వర్గాలు అభివర్ణిస్తున్నాయి. దశాబ్దాలుగా కాంగ్రెస్ ఈ అంశాన్ని విస్మరించిందని బీజేపీ విమర్శించగా.. కాంగ్రెస్ అగ్రనేతలు తమ డిమాండ్ నెరవేరిందని వ్యాఖ్యానించారు. రాహుల్‌గాంధీ ఏకంగా మోదీ సర్కారు 'ఆకస్మిక నిర్ణయం' అని పేర్కొంటూ.. కులగణనను స్వాగతించారు. వామపక్షాలు మాత్రం ఇప్పటికే ఆలస్యం జరిగిందని ఆరోపించాయి. బీజేపీ మిత్రపక్షాలు మోదీ సర్కారు నిర్ణయాన్ని స్వాగతించాయి. దేశంలో 'సమ్మిళిత వృద్ధి' వేగం పుంజుకుంటుందని అభిప్రాయపడ్డాయి. కేంద్ర ప్రభుత్వం ఈ ఏడాది సెప్టెంబరులో జన, కులగణనను ప్రారంభించి.. రెండేళ్లలో ముగించనున్నట్లు తెలిసింది. బుధవారం నాటి క్యాబినెట్ భేటీ తర్వాత ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కేంద్ర సమాచార ప్రసార శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ వివరాలను వెల్లడిస్తూ.. కాంగ్రెస్‌పై మండిపడ్డారు. తెలంగాణ, కర్ణాటకల్లో కాంగ్రెస్ పాలిత ప్రభుత్వాలు

మిగతా 2వ పేజీలో...



11 ఏళ్లుగా విస్మరించి..

ఇప్పుడు నిర్ణయం తీసుకున్నారు


అయినా స్వాగతిస్తున్నాం: రాహుల్

మోదీ నిబద్ధతకు నిదర్శనం

ప్రధాని మోదీకి సమ్మిళిత పాలన పట్ల ఉన్న నిబద్ధతను కులగణన నిర్ణయం ప్రతిబింబిస్తుంది. ఈ నిర్ణయం దేశంలోని అణగారిని వర్గాల అవసరాలను తీర్చేందుకు అవసరమైన సమాచార సేకరణకు దోహదపడుతుంది. సామాజిక న్యాయం పునాదులను బలోపేతం చేస్తుంది. - చంద్రబాబు



ఏ క్షణంలోనైనా పాక్‌పై దాడి?



సర్వసన్నద్ధమవుతున్న భారత్!

- అమెరికా, చైనా సహా పలు దేశాలకు పరిస్థితిని వివరించిన విదేశాంగ శాఖ
- పీ5 దేశాలతో జైశంకర్ చర్చలు
- తాలిబాన్ కూడా మనవైపే..
- సీసీఎస్ భేటీలో సైనిక సన్నద్ధతపై ప్రధాని సమీక్ష
- కీలక విన్యాసాలు ప్రారంభించిన త్రివిధ దళాలు
- జాతీయ భద్రతా సలహా బోర్డు పునర్వ్యవస్థీకరణ
- చైర్మన్‌గా 'రా' మాజీ చీఫ్ అలోక్ జోషి
- తెలుగు అధికారి వెంకటేశ్ వర్మకూ స్థానం
- మాపై నేడో, రేపో సైనిక దాడి
- దాడి చేస్తే భారత్‌కు మూల్యం తప్పదు: పాక్

న్యూఢిల్లీ, ఏప్రిల్ 30 (ఆంధ్రజ్యోతి): పాకిస్థాన్‌కు బుద్ధి చెప్పేందుకు భారత్ సిద్ధమవుతోందా? ఏ క్షణంలోనైనా పాక్‌పై విరుచుకుపడేందుకు సన్నద్ధమవుతోందా? దాయాదికి గట్టి గుణపాఠం నేర్పనుందా? పహల్గాం ఉగ్రదాడికి బదులు తీర్చుకోనుందా? కేంద్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యల్ని చూస్తే అవుననే అనిపిస్తోంది. పాకిస్థాన్ కూడా తమపై నేడో రేపో దాడి జరగడం తథ్యమని భావిస్తోంది. మొత్తంమీద మోదీ సర్కారు పాక్‌పై ఏ క్షణంలోనైనా విరుచుకుపడేందుకు సర్వసన్నాహాలు చేస్తోంది. 2018 నుంచీ పెద్దగా పనిలేకుండా ఉన్న జాతీయ భద్రతా సలహా

మిగతా VIవ పేజీలో...



10

డీజీపీగా హరీశ్‌కుమార్ గుప్తా

పూర్తిస్థాయి నియామకానికి ఓకే!

యూపీఎస్సీ ప్యానెల్ ద్వారా ఎంపిక

మే నెలలో మంటలే

నైరుతి సీజన్‌లో సాధారణం కంటే ఎక్కువ వర్షాలు

వాతావరణ శాఖ బులెటిన్ విడుదల 2

చార్‌ధామ్ యాత్ర ప్రారంభం

తెరుచుకున్న యమునోత్రి, గంగోత్రి దేవాలయాలు

శుక్రవారం కేదార్‌నాథ్, ఆదివారం బద్రీనాథ్

భక్తుల కోసం ప్రత్యేక ఏర్పాట్లు VI

తలెత్తుకునేలా అమరావతి



రేపే రాజధాని పనులు పునఃప్రారంభం

- ప్రధాని మోదీ చేతుల మీదుగా రూ.49,040 కోట్ల పనులకు శ్రీకారం
- మరో 57,962 కోట్ల పనులకూ పచ్చ జెండా
- అమరావతి స్వయం ఆధారిత ప్రాజెక్టు
- మూడేళ్లలోనే మౌలిక సదుపాయాల కల్పన
- రాజధాని ఆదాయంతో మరింత వృద్ధి, సంక్షేమం
- ఈ నెలలోనే అన్నదాత, తల్లికి వందనం
- దేశంలో అత్యధిక పెట్టుబడులు ఏపీకే
- వీటిపై తప్పుడు ప్రచారాలను తిప్పికొట్టండి
- ఎంపీలు, ఎమ్మెల్యేలతో టెలికాన్ఫరెన్స్‌లో సీఎం
- ప్రతిష్ఠాత్మకంగా మోదీ సభ.. లోపాలు ఉండొద్దు
- మంత్రులు, అధికారులతో చంద్రబాబు సమీక్ష

> కర్ణాటక వాళ్లు మా బెంగళూరు, తెలంగాణ ప్రజలు మా హైదరాబాద్, తమిళనాడు వాసులు మా చెన్నై అని అంటారు. మన రాష్ట్ర ప్రజలు కూడా మా అమరావతి అని గర్వంగా చెప్పుకొనేలా రాజధానిని నిర్మిస్తాం.
> - సీఎం చంద్రబాబు

అమరావతి/న్యూఢిల్లీ, ఏప్రిల్ 30(ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రజలు, రాజధాని రైతుల పోరాటానికి ఫలితం లభించిందని, అన్ని వర్గాల ప్రజలూ, యువత ఆకాంక్ష తీరే విధంగా అమరావతి నిర్మాణం ఉంటుందని ముఖ్యమంత్రి చంద్రబాబు పేర్కొన్నారు. కేంద్రం సహకారంతో రాజధానికి ప్రపంచ బ్యాంకు, ఏడీబీ రుణం ఇచ్చాయని తెలిపారు. రాజధానిలో రూ.49,040 కోట్ల పనులకు శుక్రవారం ప్రధాని నరేంద్ర మోదీ చేతుల మీదుగా

మిగతా 10వ పేజీలో...



ఒప్పంద పత్రాలతో లోకేశ్ సమక్షంలో యునిసెఫ్, ఎస్ఎస్‌డీసీ ప్రతినిధులు

నిరుద్యోగ యువతకు యునిసెఫ్ శిక్షణ

3 యువశక్తి అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభం

ఇంటికో పారిశ్రామికవేత్త, స్వర్ణాంధ్రకు తోడ్పాటు

మంత్రి లోకేశ్ సమక్షంలో ఒప్పందం

అమరావతి, ఏప్రిల్ 30(ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో నిరుద్యోగ యువతీ యువకులకు నైపుణ్యాభివృద్ధితోపాటు సాధికారత సాధించేలా శిక్షణ ఇచ్చేందుకు యునిసెఫ్‌తో రాష్ట్ర ప్రభుత్వం ఒప్పందం కుదుర్చుకుంది. బుధవారం ఉండవల్లిలోని నివాసంలో రాష్ట్ర మానవవనరులశాఖ మంత్రి నారా లోకేశ్ సమక్షంలో జరిగిన ఈ కీలక ఒప్పంద పత్రాలపై రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ అధికారులు,

మిగతా IVవ పేజీలో...

2026 దాకా ఆగాల్సిందే!

2


- రాత్రికి రాత్రే డీలిమిటేషన్ చేయలేం: కేంద్రం
- వచ్చే ఏడాది జనాభా లెక్కల వరకు వేచి చూడాలి
- నియోజకవర్గాల పునర్విభజనపై సుప్రీంలో వాదనలు
- కశ్మీర్‌లాగే ఏపీ, తెలంగాణలోనూ అసెంబ్లీ సీట్లు పెంచాలి
- 2022 నాటి పిటిషన్‌పై తీర్పు రిజర్వ్ చేసిన ధర్మాసనం

శ్రీశైలం రాతి గోడలకు సపోర్టు వాల్స్!

- కొండ భాగం కోతకు గురికాకుండా చూడాలి
- రాష్ట్రానికి జాతీయ డ్యాం సేఫ్టీ అథారిటీ సూచన
- జంబాల్వే డ్యాం తరహాలో ప్లంజ్‌పూల్ మరమ్మతులు
- అథారిటీ చైర్మన్ అనిల్ జైన్ బృందం సూచన
- మరమ్మతులకు టెక్నాలజీ, డిజైన్లు ఇస్తామని వెల్లడి

3

మేడే కానుక.. 11 ఎంఎస్ఎంఈ పార్కులు



- నేడు నెల్లూరు జిల్లా నారంపేటలో ప్రారంభించనున్న సీఎం చంద్రబాబు
- ఒక ఎఫ్ఎఫ్‌సీకీ శ్రీకారం
- మరో 25 ఎంఎస్ఎంఈ పార్కులు, 14 ఎఫ్ఎఫ్‌సీలకు శంకుస్థాపనలు
- 2028 కల్లా అన్ని నియోజకవర్గాల్లో ఎంఎస్ఎంఈ పార్కులు
- ఇంటికొక పారిశ్రామికవేత్త.. లక్షలాది మందికి ఉద్యోగాల కల్పనే లక్ష్యం

అమరావతి, ఏప్రిల్ 30(ఆంధ్రజ్యోతి): నూతన పారిశ్రామిక విధానాలు, పెట్టుబడిదారులకు భారీ ప్రోత్సాహకాల ద్వారా రాష్ట్రంలో పారిశ్రామిక ప్రగతిని పరుగులు పెట్టించేందుకు ప్రభుత్వం చేస్తోన్న ప్రయత్నాలు కార్యరూపం దాల్చుతున్నాయి. రాష్ట్రంలోని 175 నియోజకవర్గాల్లోనూ ఎంఎస్ఎంఈ పార్కులను అభివృద్ధి చేయాలన్న ముఖ్యమంత్రి చంద్రబాబు సంకల్పం సిద్ధించే దిశగా తొలిఅడుగు పడింది. రాష్ట్రంలోని 11 నియోజకవర్గాల్లో అభివృద్ధి చేసిన 11 పారిశ్రామిక పార్కులను, ఒక ఫ్లాటెడ్ ఫ్యాక్టరీ కాంప్లెక్స్ (ఎఫ్ఎఫ్‌సీ)ను కార్మిక దినోత్సవ (మే డే) కానుకగా.. నెల్లూరు జిల్లా ఆత్మకూరు నియోజకవర్గం నారంపేటలో నిర్వహించే ప్రత్యేక కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు గురువారం ప్రారంభించనున్నారు. ఇక్కడ 55 ఎకరాల విస్తీర్ణంలో అభివృద్ధి చేసిన పార్కుతోపాటు అనకాపల్లి, పీలేరు, రాజానగరం, బద్వేల్, గన్నవరం, పాణ్యం, డోన్, దర్శి, పుట్టపర్తి నియోజకవర్గాల్లో అభివృద్ధి చేసిన ఎంఎస్ఎంఈ పార్కులను, యలమంచిలి నియోజకవర్గం రాంబిల్లిలో ఏర్పాటు చేసిన ఎఫ్ఎఫ్‌సీని సీఎం వర్చువల్‌గా ప్రారంభించనున్నారు. మొత్తం 909 ఎకరాల విస్తీర్ణంలో అభివృద్ధి చేసిన 11 పారిశ్రామిక పార్కుల్లో రోడ్లు, విద్యుత్తు, నీరు తదితర మౌలిక వసతుల కల్పనకు రాష్ట్ర ప్రభుత్వం రూ. 199 కోట్లు ఖర్చు చేసింది. త్వరలోనే మరో 1,455 ఎకరాల్లో అభివృద్ధి చేసే 25 ఎంఎస్ఎంఈ పార్కులు, 14 ఎఫ్ఎఫ్‌సీలను ముఖ్యమంత్రి శంకుస్థాపనలు చేయనున్నారు.

2028 నాటికి అన్ని నియోజకవర్గాల్లో ఎంఎస్ఎంఈ పార్కులు

రాష్ట్రంలో ఎంఎస్ఎంఈల అభివృద్ధికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యమిస్తోంది. 2028కల్లా రాష్ట్రంలోని 175 అసెంబ్లీ నియోజకవర్గాల్లో దశలవారీగా పారిశ్రామిక పార్కులను అభివృద్ధి చేసి వాటిలో పెద్దఎత్తున ఎంఎస్ఎంఈ యూనిట్లు నెలకొల్పే దిశగా ప్రభుత్వం కార్యాచరణ ప్రారంభించింది. మొత్తంగా తొలిదశలోనే రాష్ట్రవ్యాప్తంగా 40 నియోజకవర్గాల్లో ఎంఎస్ఎంఈ పార్కులను అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు సాగుతోంది. ఇక సూక్ష్మ పరిశ్రమల స్థాపన కోసం అర్బన్, సెమీ అర్బన్ ప్రాంతాల్లో ఎఫ్ఎఫ్‌సీలను నిర్మించి 50 వేల చదరపు అడుగుల విస్తీర్ణంలో ప్లగ్ అండ్ ప్లే విధానంలో యూనిట్లను నెలకొల్పనున్నారు. ప్రతి కోటి రూపాయల పెట్టుబడితో 10 మందికి ఉద్యోగాలు లభిస్తాయని ప్రభుత్వం అంచనా వేస్తోంది. రాష్ట్రంలో ఏర్పాటు చేసే ఎంఎస్ఎంఈ పార్కుల్లో రూ. 2వేల కోట్లకు పైగా పెట్టుబడులు వస్తాయని భావిస్తోంది. ప్రతి ఎంఎస్ఎంఈ పార్కు, ఎఫ్ఎఫ్‌సీ ఏర్పాటుకు రూ. 10 కోట్ల నుంచి రూ. 15 కోట్ల వరకు ప్రభుత్వం నిధులు కేటాయిస్తోంది. ఈ నిధులతో ప్రతి పార్కులో తొలుత 20 ఎకరాల్లో పారిశ్రామిక మౌలిక సదుపాయాలు కల్పిస్తారు. ప్రతి పార్కులో కనీసం 100 నుంచి 150 వరకు ఎంఎస్ఎంఈ యూనిట్లు నెలకొల్పేలా చర్యలు తీసుకుంటున్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఏర్పాటు చేసే పారిశ్రామిక పార్కుల్లో 15 వేల ఎంఎస్ఎంఈ యూనిట్లను నెలకొల్పడం ద్వారా కనీసం 2 లక్షల మందికి ఉద్యోగాలు కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది.

దేశవ్యాప్తంగా కులగణన

(మొదటిపేజీ తరువాయి)

నిర్వహించిన కుల సర్వేలు పారదర్శకంగా జరగలేదని, రాజకీయ ప్రయోజనాల కోసం ఆ గణనను పూర్తి చేశారని ఆరోపించారు. తాము జాతీయ స్థాయిలో నిర్వహించబోయే జనాభా లెక్కలతోపాటే కులగణనను పూర్తిచేస్తామని చెప్పారు. "నిజానికి కాంగ్రెస్ పార్టీ కులగణనకు వ్యతిరేకం. స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి చేపట్టిన జనాభా లెక్కల్లో కులగణనను చేర్చలేదు. 2010లో అప్పటి ప్రధాని మన్మోహన్‌సింగ్ నేతృత్వంలో జరిగిన కేంద్ర క్యాబినెట్ సమావేశంలో కుల గణనపై నిర్ణయం తీసుకుంటామని చెప్పారు. ఆమేరకు లోక్‌సభకు హామీ ఇచ్చారు. కానీ, మంత్రివర్గ ఉపసంఘాన్ని ఏర్పాటు చేసి.. కులగణనకు బదులు సామాజిక ఆర్థిక సర్వే(ఎస్ఈసీసీ)-2011ను నిర్వహించారు. కేవలం రాజకీయ ప్రయోజనాల కోసమే కాంగ్రెస్ నేతృత్వంలోని కూటమి కులగణనను వాడుకుంటున్నాయి" అని ఆయన ఆరోపించారు. జనగణన కేంద్ర ప్రభుత్వ బాధ్యత అని అశ్విని వైష్ణవ్ అన్నారు. "భారత రాజ్యాంగంలోని 246వ అధికరణ కింద.. ఏడో షెడ్యూల్‌లో 69వ జాబితాలో జనాభా లెక్కల ప్రస్తావన ఉంది. జనగణన కేంద్ర ప్రభుత్వ బాధ్యత అని రాజ్యాంగం స్పష్టం చేస్తోంది. కొన్ని రాష్ట్రాలు కులాలపై సర్వేలు చేశాయి. కానీ, ఒకట్రెండు రాష్ట్రాలే సమగ్రంగా సర్వేలను నిర్వహించాయి. మిగతా రాష్ట్రాలు నిర్వహించిన సర్వేల్లో పారదర్శకత లేదు. కేవలం రాజకీయ దృక్కోణంతోనే నిర్వహించాయి. ఇలాంటి అసమగ్ర సర్వేలు సమాజంలో సందేహాలను కల్పిస్తాయి. ఈ నేపథ్యంలో రాజకీయాల వల్ల మన సామాజిక ఐక్యత దెబ్బతినకుండా ఉండేందుకు కులగణనను జనాభా లెక్కల్లో భాగంగా పారదర్శకంగా నిర్వహించాలని కేంద్ర క్యాబినెట్ నిర్ణయించింది" అన్నారు. ఉత్తుత్తి సర్వేలు జరపడం తమ లక్ష్యం కాదని తెలిపారు. తాము జరిపే జనగణన, కులగణనతో దేశ సామాజిక, ఆర్థిక నిర్మాణం పటిష్ఠం అవుతుందని, దేశం అభివృద్ధి పథంలోకి పయనిస్తుందన్నారు. దేశ, సమాజ ప్రయోజనాలకు, విలువలకు మోదీ ప్రభుత్వం ఎంత కట్టుబడి ఉందో ఈ నిర్ణయంతో స్పష్టమవుతుందన్నారు.

పారదర్శకంగా నిధులను కేటాయించాలి: ఖర్గే

కేంద్రం కులగణన కోసం పారదర్శకంగా నిధులను కేటాయించాలని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే డిమాండ్ చేశారు. తాము ముందు నుంచి జాతీయ స్థాయిలో కులగణనకు డిమాండ్లు చేస్తున్నామని, నిధుల కేటాయింపు జరిగితే కులగణన ప్రారంభమవుతుందన్నారు. ఇంతకాలం మోదీ సర్కారు కులగణన పేరెత్తితే.. విపక్షాలు సమాజాన్ని విభజించాలని ప్రయత్నిస్తున్నాయని ఆరోపించిందన్నారు.

ఆలస్యమైనా మంచి నిర్ణయం: జైరాంరమేశ్

కులగణనపై మోదీ సర్కారు ఆలస్యంగా స్పందించినా.. ఇది మంచి నిర్ణయమని కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జైరాంరమేశ్ అన్నారు. "అసలు కులగణన జరపకపోవడం కంటే.. ఆలస్యమైనా ఆమోదయోగ్యమే" అన్నారు. 2023 ఏప్రిల్ 16న కులగణన కోసం ప్రధాని మోదీకి కాంగ్రెస్ అధ్యక్షుడు ఖర్గే రాసిన లేఖను, గత నెల 9న అహ్మదాబాద్ సమావేశంలో కులగణనపై చేసిన తీర్మానం ప్రతులను ఆయన 'ఎక్స్'లో పోస్టు చేశారు. కాగా మోదీ సర్కారు కులగణనపై చాలా ఆలస్యంగా నిర్ణయం తీసుకుందని కమ్యూనిస్టు పార్టీలు అభిప్రాయపడ్డాయి. కులగణనపై మోదీ మాటమార్చారని సీపీఎం ఎంపీ జాన్ బ్రిటాస్ ఆరోపించారు. "కులగణన ప్రస్తావన వస్తే పేదలు, యువకులు, మహిళలు, రైతులు అనే నాలుగు కులాలే సమాజంలో ఉన్నాయని అని మోదీ అనేవారు. ఇప్పుడు మాటమార్చి కులగణనకు సిద్ధమయ్యారు" అని అన్నారు. కులగణన ఎప్పటిలోగా పూర్తవుతుందో కేంద్రం చెప్పాలని సీపీఎం ప్రధాన కార్యదర్శి ఎంఏ బేబి డిమాండ్ చేశారు. కులగణనపై చాలా ఆలస్యంగానైనా.. నిర్ణయం తీసుకున్నారని సీపీఐ(ఎంఎల్) లిబరేషన్ ప్రధాన కార్యదర్శి దీపంకర్ భట్టాచార్య అన్నారు.



తెలంగాణలో గతేడాది కులగణన సర్వే నిర్వహించినప్పటి చిత్రం

దేశాభివృద్ధికి దోహదం: నితీశ్‌కుమార్

దేశవ్యాప్త కులగణన తమ పార్టీ(జేడీయూ) పాత డిమాండ్ అని బిహార్ సీఎం నితీశ్‌కుమార్ అన్నారు. కేంద్రం నిర్ణయం అన్నివర్గాలకు సామాజిక న్యాయం చేస్తూ.. దేశాభివృద్ధికి దోహదం చేస్తుందన్నారు. మొట్టమొదటగా తాము బిహార్‌లో కులగణన జరిపామని జేడీయూ అధికార ప్రతినిధి రాజీవ్ రంజన్ ప్రసాద్ అన్నారు. దీన్ని విస్మరిస్తున్న కాంగ్రెస్ కులగణనకు తమనుతామే ఆద్యులుగా చెప్పుకొంటోందన్నారు.

కాంగ్రెస్ చేయనిది మేం చేస్తున్నాం: షా

దశాబ్దాలుగా దేశాన్ని పాలించిన కాంగ్రెస్ పార్టీ చేయలేని కులగణనను తాము చేపడుతున్నామని కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్‌షా ఎక్స్‌లో పోస్టు చేశారు. అధికారంలో ఉన్నప్పుడు కులగణన చేపట్టని కాంగ్రెస్..ఇప్పుడు రాజకీయ ప్రయోజనాలతో మాట్లాడుతోందన్నారు.

బిహార్ ఎన్నికలకోసమే కులగణనప్రకటన: స్టాలిన్

కులగణనను తిరస్కరించేందుకు, జాప్యం చేసేందుకు చేసిన ప్రయత్నాలన్నీ విఫలమవ్వడంతోనే కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం జనగణనతోపాటు కులగణనను చేపడతామని ప్రకటించిందని తమిళనాడు సీఎం ఎంకే స్టాలిన్ అన్నారు. 'జనగణన ఎప్పుడు ప్రారంభమై ఎప్పుడు ముగుస్తుంది?' అని బుధవారం ఆయన ప్రశ్నించారు. బిహార్ ఎన్నికల్లో సామాజిక న్యాయం కీలకం కాబట్టి, కేవలం రాజకీయ ప్రయోజనం కోసమే కేంద్రం ఈ ఆకస్మిక చర్యకు ఉపక్రమించిందన్నారు. ప్రతిపక్షాలు ప్రజల్ని కులం ఆధారంగా విభజిస్తున్నాయని విమర్శించిన ప్రధాని.. ఇప్పుడు అదే డిమాండ్‌కు తలొగ్గారని చెప్పారు. కులగణన తమిళనాడు ప్రభుత్వం, డీఎంకే సాధించిన విజయమన్నారు.

50% కోటా పరిమితి ఎత్తివేతకు మార్గం: రాహుల్



మోదీ సర్కారు కులగణనపై తీసుకున్న 'అకస్మాత్' నిర్ణయాన్ని స్వాగతిస్తున్నట్లు లోక్‌సభలో ప్రధాన ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీ వ్యాఖ్యానించారు. 11 ఏళ్లుగా ఈ అంశాన్ని విస్మరించి, ఇప్పుడు నిర్ణయం తీసుకున్నారని, అయినా.. కాలపరిమితిని చెప్పలేదని విలేకరులతో అన్నారు. "ఇది ముమ్మాటికీ తెలంగాణ రాష్ట్రం ఆదర్శంగా నిలిచిన అంశమే. ఇంతకాలం 50% రిజర్వేషన్ కోటా నిబంధనలో ఉన్నాం. కులగణన జరిగితే.. ఆ పరిమితిని దాటడానికి మార్గం సుగమమవుతుంది. ఆ పరిమితిని ఎత్తివేసేదాకా మేం పోరాడుతాం. మేము కోరుకునేది జనాల కులగణన మాత్రమే. బ్యూరోక్రాట్ల కులగణన కాదు" అని వ్యాఖ్యానించారు. తమ ఒత్తిడి వల్లే కేంద్రం కులగణనకు సన్నద్ధమైందని పేర్కొన్నారు.

సమ్మిళిత వృద్ధిపై నిబద్ధత: చంద్రబాబు

దేశంలో సమ్మిళిత వృద్ధిపై ప్రధాని మోదీకి ఉన్న నిబద్ధతకు నిదర్శనం కులగణన నిర్ణయమని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అన్నారు. ఇది చరిత్రాత్మక నిర్ణయమని, దీని వల్ల సమాజంలో అణగారిన వర్గాలకు మేలు జరిగే విధానాల రూపకల్పన సుసాధ్యమవుతుందన్నారు. సబ్‌కా సాథ్.. సబ్‌కా వికాస్‌తో దేశంలో సామాజిక న్యాయం సాధ్యమవుతుందని ఎక్స్‌లో పోస్టు చేశారు.

ఆ మూడు రాష్ట్రాలే ఆదర్శం!

దేశంలో కులగణనకు బిహార్, కర్ణాటక, తెలంగాణ రాష్ట్రాలు ఆదర్శంగా నిలిచాయని చెప్పవచ్చు. నిజానికి భారత్‌లో బ్రిటిష్ హయాంలో 1931లో చివరిసారిగా జనాభా లెక్కలతో పాటు.. కులగణనను నిర్వహించారు. స్వాతంత్ర్యం తర్వాత.. 1951 నిర్వహించిన జనగణనలో.. కులగణనను తొలగించారు. దాంతో.. 1931లో నమోదైన ఓబీసీల లెక్క మేరకు ఆ కేటగిరీకి 27% రిజర్వేషన్లను కొనసాగిస్తున్నారు. 2011లో కులగణనను నిర్వహించాలని నిర్ణయించినా.. సామాజిక ఆర్థిక సర్వే(ఎస్ఈసీసీ)ను చేపట్టారు. ఆ డాటాను ఇప్పటికీ విడుదల చేయలేదు. అయితే.. సామాజిక న్యాయం కోసం కులగణన జరిగి తీరాల్సిందేననే డిమాండ్లు ఉన్నా.. కేంద్ర ప్రభుత్వం ఆ దిశగా చర్యలు తీసుకోలేదు. బిహార్ ప్రభుత్వం మాత్రం 2023లో కులగణను చేసి, చూపించింది. న్యాయపరమైన అవాంతరాలెదురైనా.. బాలారిష్టాలను దాటుకుని, ముందుకు సాగింది. 13 కోట్ల బిహార్ జనాభాలో(2011 జనాభా లెక్కల ప్రకారం 10.41 కోట్లు) 63.14% ఓబీసీలు ఉన్నట్లు తేల్చింది. దాంతో.. 63% ఉన్న జనాభాకు 27% కోటా న్యాయమేనా? అనే చర్చ మొదలైంది. బిహార్‌లో ఆర్థికంగా మరీ వెనకబడిన కులాలు మొత్తం జనాభాలో 36.01 శాతంగా ఉండడంతో.. కోటా పెంపు డిమాం డ్ మొదలైంది. దాంతో కాంగ్రెస్ పార్టీ కులగణన అంశాన్ని ఎన్నికల్లో ప్రముఖంగా ప్రస్తావించింది. కర్ణాటకలోనూ ఇచ్చిన హామీ మేరకు కులగణనను జరిపింది. నిజానికి కర్ణాటకలో 2015లోనే కులగణన మొదలై.. 2018 నాటికి సర్వే పూర్తయినా 2024లో బీసీ కమిషన్ చైర్మన్ జయప్రకాష్ హెగ్డే ప్రభుత్వానికి నివేదికను ఇచ్చారు. దీని ప్రకారం కర్ణాటకలో ఈబీసీల వాటా 69.6%. తెలంగాణలోనూ కాంగ్రెస్ పార్టీ కులగణన హామీని నెరవేర్చింది. 50 రోజులపాటు 1.03 లక్షల మంది ఎన్యుమరేటర్లు కులగణనను నిర్వహించగా.. 96.9% కుటుంబాలు వివరాలను వెల్లడించాయి. మొత్తం 3.54 కోట్ల మందిని సర్వే చేయగా.. బీసీల వాటా 46.25శాతంగా తేలింది. ముస్లిం మైనారిటీల్లో బీసీలను కలుపుకొంటే ఈబీసీల వాటా 56.33శాతం ఉంది. ఈ డాటాను తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి అసెంబ్లీలో ప్రవేశపెట్టారు. దీని ఆధారంగా విద్య, ఉద్యోగాలు, స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42% రిజర్వేషన్లను కల్పిస్తూ 2బిల్లులను అసెంబ్లీ ఆమోదించింది. ఈ బిల్లులను కేంద్రానికి పంపి, వీటిని రాజ్యాంగంలోని 9వ షెడ్యూల్‌లో చేర్చాలని కోరింది.

మే నెలలో మంటలే

- వాయవ్య, మధ్య, తూర్పుభారతంలో వడగాడ్పులు తీవ్రం
- మన రాష్ట్రంలో మాత్రం వడగాడ్పులు ఉండవ్
- నైరుతి సీజన్‌లో సాధారణం కంటే ఎక్కువ వర్షాలు

విశాఖపట్నం, ఏప్రిల్ 30(ఆంధ్రజ్యోతి): దేశంలోని అనేక ప్రాంతాల్లో మే నెలలో ఎండ సెగలు పుట్టించనుంది. దక్షిణ, తూర్పుభారతంలోని కొన్ని ప్రాంతాల్లో వేడి తీవ్రత తక్కువగా ఉండే అవకాశం ఉంది. మే నెలలో ఎండలు, వడగాడ్పులు, వర్షపాతంపై భారత వాతావరణ శాఖ(ఐఎండీ) బుధవారం బులెటిన్‌ను విడుదల చేసింది. మే నెలలో అనేక ప్రాంతాలు.. అంటే వాయవ్య, మధ్య, తూర్పు, పశ్చిమ, దక్షిణ భారతంలో పగటి ఉష్ణోగ్రతలు సాధారణం కంటే ఎక్కువగా నమోదు కానున్నాయి. కేరళ, దక్షిణ కర్ణాటక, తమిళనాడు, దానికి ఆనుకుని రాయలసీమలో కొద్ది ప్రాంతం, ఇంకా పశ్చిమబెంగాల్, మేఘాలయ, సిక్కింలో పగటి ఉష్ణోగ్రతలు సాధారణం కంటే తక్కువగా నమోదవుతాయి. రాత్రి ఉష్ణోగ్రతలు దేశంలోని అనేక ప్రాంతాల్లో సాధారణం కంటే ఎక్కువగా నమోదవుతాయి. హరియాణా, పంజాబ్, రాజస్థాన్, ఉత్తర ప్రదేశ్, మధ్యప్రదేశ్, బిహార్, ఝార్ఖండ్, పశ్చిమ బెంగాల్, ఉత్తర ఒడిశా, ఉత్తర ఛత్తీస్‌గఢ్, మహారాష్ట్ర, ఉత్తర తెలంగాణ, ఉత్తర కర్ణాటకల్లో సాధారణం కంటే ఎక్కువ రోజులు వడగాడ్పులు వీయనున్నాయి. దక్షిణ భారతంలో ఉత్తర కర్ణాటక, ఉత్తర తెలంగాణ తప్ప మిగిలిన ఏపీ, తమిళనాడు, కేరళ, దక్షిణ కర్ణాటక, దక్షిణ తెలంగాణ, ఏపీకి ఆనుకుని దక్షిణ ఛత్తీస్‌గఢ్‌లో వడగాడ్పులు వీచే అవకాశంలేదని ఐఎండీ పేర్కొంది. కాగా, మే నెలలో పలు ప్రాంతాల్లో సాధారణం కంటే ఎక్కువ వర్షపాతం నమోదుకానుంది. కాగా, భారత్‌తోపాటు దక్షిణాసియా దేశాల్లోని ఎక్కువ ప్రాంతాల్లో నైరుతి రుతుపవనాల సీజన్‌లో సాధారణం కంటే ఎక్కువ వర్షపాతం నమోదుకానుంది. జూన్ నుంచి సెప్టెంబరు వరకు దక్షిణ, ఈశాన్య భారతంలోని కొన్ని ప్రాంతాలు, పాకిస్థాన్, నేపాల్‌లోని కొన్ని ప్రాంతాల్లో సాధారణం కంటే తక్కువ వర్షం కురవనుంది. మూడు రోజులుగా పుణెలో జరుగుతున్న 31వ సౌత్ ఏషియన్ క్లైమేట్ అవుట్‌లుక్ ఫోరం సదస్సులో వచ్చే నైరుతి రుతుపవనాల సీజన్ వర్షాలపై నివేదిక విడుదల చేశారు. పసిఫిక్ మహాసముద్రంలో లానినా దశ ముగిసింది. ప్రస్తుతం పసిఫిక్ మహాసముద్రంలో ఏర్పడిన తటస్థ పరిస్థితులు నైరుతి సీజన్ ముగిసే వరకు కొనసాగుతాయి.

2026 దాకా ఆగాల్సిందే!

- రాత్రికి రాత్రే డీలిమిటేషన్ చేయలేం: కేంద్రం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 30(ఆంధ్రజ్యోతి): అసెంబ్లీ నియోజకవర్గాల పునర్విభజన (డీలిమిటేషన్) రాత్రికి రాత్రే చేపట్టలేమని కేంద్రప్రభుత్వం స్పష్టం చేసింది. ఇందుకోసం 2026 జనాభా లెక్కల సేకరణ వరకు వేచి చూడాల్సిందేనని తెలిపింది. ఇది చిన్న విషయం కాదని, పెద్దఎత్తున కసరత్తు చేయాల్సి ఉంటుందని సర్వోన్నత న్యాయస్థానానికి నివేదించింది. ఆంధ్రప్రదేశ్ విభజన చట్టం-2014లోని సెక్షన్ 26 ప్రకారం.. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో అసెంబ్లీ స్థానాలు పెంచేలా కేంద్రానికి ఆదేశాలివ్వాలని కోరుతూ ప్రొఫెసర్ కె.పురుషోత్తంరెడ్డి 2022 జూన్ 7న సుప్రీంకోర్టును ఆశ్రయించారు. కొత్తగా ఏర్పడిన ఈ రెండు రాష్ట్రాలను మినహాయించి... కేంద్రపాలిత ప్రాంతాలైన జమ్మూకశ్మీరు అసెంబ్లీ, పార్లమెంటు స్థానాలను మాత్రమే పునర్విభజించడం రాజ్యాంగ విరుద్ధమని పేర్కొన్నారు. దీనిపై సమాధానం చెప్పాలని ప్రతివాదులైన కేంద్ర ప్రభుత్వం, కేంద్ర ఎన్నికల సంఘం, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలను సుప్రీంకోర్టు ఆదేశించింది. ఆ వ్యాజ్యం బుధవారం జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ ఎన్.కోటీశ్వర్ సింగ్‌తో కూడిన ధర్మాసనం ఎదుట విచారణకు వచ్చింది. పిటిషనర్ తరఫున న్యాయవాది రావు రంజిత్ వాదనలు వినిపించారు, డీలిమిటేషన్ కమిషన్ నోటిఫికేషన్లలో రాష్ట్రాలను చేర్చడం, మినహాయించడం అనేది కేంద్ర ప్రభుత్వ బాధ్యతని ఎన్నికల సంఘం తన అఫిడవిట్‌లో పేర్కొందని గుర్తు చేశారు. ఈ విషయంలో ఇప్పటికీ కేంద్రం తన సమాధానం చెప్పలేదని ధర్మాసనం దృష్టికి తీసుకెళ్లారు. కేంద్రం తరఫు అదనపు సొలిసిటర్ జనరల్ కేఎం నటరాజ్ స్పందిస్తూ.. డీలిమిటేషన్ ప్రక్రియ కోసం 2026 జనాభా లెక్కల వరకు వేచి ఉండాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. పిటిషనర్ పదేపదే ప్రస్తావిస్తున్న జమ్మూకశ్మీరు కేంద్ర పాలిత ప్రాంతం కాబట్టే అక్కడ డీలిమిటేషన్ సాధ్యమైందని.. దానితో ఏపీ, తెలంగాణకు సంబంధంలేదన్నారు. ఈ వాదనపై రావు రంజిత్ అభ్యంతరం తెలిపారు. ఆర్టికల్ 370 రద్దుతో జమ్మూకశ్మీరు హోదా మారిందని తెలిపారు. ఆయన వాదనలపై జస్టిస్ సూర్యకాంత్ అసహనం వ్యక్తం చేశారు. జమ్మూకశ్మీరు గురించి ప్రస్తావించవద్దని సూచించారు. రంజిత్ తన వాదనలు కొనసాగిస్తూ.. కేంద్రం చెబుతున్నట్లు 2026 తర్వాత కూడా దక్షిణాదిన ఈ ప్రక్రియ చేపట్టే పరిస్థితి కనిపించడం లేదని తెలిపారు. జమ్మూకశ్మీరు కంటే ఐదేళ్ల ముందు ఏర్పడిన ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలను డీలిమిటేషన్ అంశంలో ఎందుకు పరిగణనలోకి తీసుకోలేదని ప్రశ్నించారు. అన్ని పక్షాల వాదనలు ముగియడంతో తీర్పును రిజర్వ్ చేస్తున్నట్లు ధర్మాసనం ప్రకటించింది.

విభజన చట్టంలో సీట్ల సంఖ్య పెంచుకునే వెసులుబాటు...

ఆంధ్రప్రదేశ్ విభజన చట్టం-2014 ప్రకారం.. రాజ్యాంగంలోని అధికరణ 170లోని నిబంధనలకు లోబడి చట్టంలోని సెక్షన్ 15కు భంగం కలుగకుండా ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో అసెంబ్లీ స్థానాలను పెంచుకునే వెసులుబాటు ఉంది. దీని ప్రకారం.. తెలంగాణలో 119 నుంచి 175కు, ఆంధ్రప్రదేశ్‌లో 175 నుంచి 225కు అసెంబ్లీ స్థానాల సంఖ్యను పెంచనున్నట్లు అందులో పేర్కొన్నారు. అయితే 2022 జూలై 27న బీజేపీ రాజ్యసభ సభ్యుడు జీవీఎల్ నరసింహారావు అడిగిన ప్రశ్నకు కేంద్ర హోం శాఖ స్పష్టంగా సమాధానమిచ్చింది. 'ఆంధ్రప్రదేశ్ విభజన చట్టం సెక్షన్ 26కి అనుగుణంగా ఆర్టికల్ 170ని సవరించే వరకు సీట్లు పెంచలేం' అని స్పష్టం చేసింది.

అతి వేగానికి ఆరుగురు బలి

- ఇంట్లోకి దూసుకెళ్లిన కారు.. నెల్లూరు జిల్లాలో పెను విషాదం
- వృద్ధుడు, ఐదుగురు వైద్య విద్యార్థుల దుర్మరణం

కోవూరు, ఏప్రిల్ 30(ఆంధ్రజ్యోతి): స్నేహితుడి సోదరి నిశ్చితార్థంలో ఉత్సాహంగా గడిపి తిరిగి బయలుదేరిన వారిని.. మృత్యువు కారు రూపంలో పొట్టన పెట్టుకుంది. వేగంగా వెళుతున్న కారు ఓ పూరింటిలోకి దూసుకెళ్లడంతో ఐదుగురు వైద్య విద్యార్థులతోపాటు, ఆ ఇంట్లో నిద్రిస్తున్న ఓ వృద్ధుడు మృత్యువాత పడ్డాడు. శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా కోవూరు మండలం పోతిరెడ్డిపాళెం సమీపంలోని జాతీయరహదారిపై బుధవారం మధ్యాహ్నం ఈ విషాదం చోటు చేసుకుంది. వివరాలివీ.. నెల్లూరు శివార్లలోని చింతారెడ్డిపాళెంలో ఉన్న నారాయణ మెడికల్ కళాశాలలో ఎంబీబీఎస్ రెండవ సంవత్సరం చదువుతున్న బుచ్చిరెడ్డిపాళేనికి చెందిన చక్రధర్ సోదరి నిశ్చితార్థం బుచ్చిలో బుధవారం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొనేందుకు చక్రధర్ స్నేహితులు 12మంది రెండు కార్లలో వెళ్లారు. మధ్యాహ్నం భోజనాలు పూర్తయ్యాక తిరుగు ప్రయాణమయ్యారు. కాలేజీకి త్వరగా వెళ్లాలన్న ఆతృతతో ముందు వెళుతున్న వారు కారు వేగం పెంచారు. కోవూరు మండలం పోతిరెడ్డిపాళెం సమీపంలో కారు అదుపు తప్పి ఓ పూరింటిలోకి దూసుకెళ్లింది. ప్రమాదం దాటికి పూరిల్లు పూర్తిగా ధ్వంసమవగా, కారు నుజ్జునుజ్జయ్యింది. ఇంట్లో మంచంపై ఉన్న నిడిగుంట రమణయ్య(65)పైకి కారు దూసుకుపోవడంతో అక్కడికక్కడే మృతిచెందారు. కారులో ఉన్న వైద్యవిద్యార్థులు ఖామవత్ అభిషేక్ రాజ్(అనంతపురం), గుండాల జీవన్‌చంద్రారెడ్డి (సిద్దీపురం, నెల్లూరు జిల్లా), గుర్రం యజ్ఞేష్ (ఒంగోలు), లవడియా నరేష్ నాయక్(ధర్మవరం- అనంతపురం జిల్లా), గోను అభిసాయి పురుషోత్తం (తిరుపతి), వీరమల్లు నవనీత్‌రెడ్డి (మైదుకూరు, కడప జిల్లా) తీవ్రంగా గాయపడ్డారు. వెనుకనే మరో కారులో వస్తున్న స్నేహితులు క్షతగాత్రులను ఆస్పత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ ఐదుగురూ మృతి చెందారు. తీవ్రంగా గాయపడిన మైదుకూరుకు చెందిన వీరమల్లు నవనీత్ నెల్లూరు నారాయణ వైద్యకళాశాల ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు.

దేవుడి శాఖకు ఇన్‌చార్జులే దిక్కు..!

- కమిషనరూ, ఈవోలూ అదనపు బాధ్యతల్లోనే
- దేవదాయ శాఖలో అధికారుల కొరత తీవ్రం

(అమరావతి-ఆంధ్రజ్యోతి)

దేవదాయ శాఖలో ఇన్‌చార్జుల పాలన నడుస్తోంది. కమిషనర్ నుంచి ప్రధాన ఆలయాల ఈవోల వరకూ ఇన్‌చార్జులనే పెట్టి ప్రభుత్వం చోద్యం చూస్తోంది. దేవుడి శాఖలో రూ.కోట్ల విలువైన ఆస్తులు.. లక్షల ఎకరాల భూములున్నా.. వాటి సంరక్షణకు ఇన్‌చార్జి అధికారులే దిక్కవుతున్నారు. శాఖ కమిషనర్ రామచంద్ర మోహన్ ఇన్‌చార్జిగానే కొనసాగుతున్నారు. ఎస్.సత్యనారాయణను బదిలీ చేసిన తర్వాత ప్రభుత్వం ఐఏఎస్‌ను నియమించుకుండా.. సీనియర్ అధికారి, అదనపు కమిషనర్-2గా ఉన్న రామచంద్ర మోహన్‌కు ఇన్‌చార్జి కమిషనర్‌గా బాధ్యతలు అప్పగించింది. ఈయనే విజయవాడ కనకదుర్గమ్మ ఆలయానికి ఇన్‌చార్జి ఈవోగా అదనపు బాధ్యతలు నిర్వహిస్తున్నారు. మరోవైపు ఆయనే అదనపు కమిషనర్-2గానూ కొనసాగుతున్నారు. సింహాచలం ఆలయం ఈవో కూడా ఇన్‌చార్జే. రెవెన్యూ శాఖ నుంచి వచ్చిన సుబ్బారావును దేవదాయ శాఖ అధికారులు రాజమండ్రి ఆర్జేసీగా నియమించారు.

రెవెన్యూ అధికారులే దిక్కు..: దేవదాయ శాఖలో రెగ్యులర్ అధికారుల కొరత తీవ్రంగా ఉంది. దీంతో రెవెన్యూ అధికారులపైనే ఆధారపడుతోంది. ప్రస్తుతం రాష్ట్రంలోని ఏడు ప్రధాన ఆలయాల్లో ద్వారకాతిరుమల, కనకదుర్గమ్మ ఆలయాలకు తప్ప సింహాచలం, అన్నవరం, శ్రీశైలం, కాణిపాకం, శ్రీకాళహస్తి ఆలయాలకు రెవెన్యూ అధికారులే ఈవోలుగా ఉన్నారు. ఇన్‌చార్జి అధికారులు పూర్తిస్థాయి బాధ్యతలు తీసుకోకపోవడమూ సమస్యగా మారింది. వారు ఉపకార్యనిర్వహణాధికారులకు బాధ్యతలు అప్పగించడంతో పాలన అస్తవ్యస్తంగా మారుతోందన్న ఆరోపణలున్నాయి. దేవదాయ శాఖలో 11 ఆర్జేసీ పోస్టులున్నాయి. డైరెక్టుగా డిప్యూటీ కమిషనర్ల నియామకం, అసిస్టెంట్ కమిషనర్లకు డిప్యూటీ కమిషనర్లుగా పదోన్నతులు కల్పిస్తే.. తర్వాత రెండేళ్లకు వాళ్లకు ఆర్జేసీగా పదోన్నతులు లభిస్తాయి. ప్రస్తుతం శాఖలో భ్రమరాంబ, సత్యనారాయణమూర్తి, త్రినాథ్‌రావు, చంద్రశేఖర్ ఆజాద్ మాత్రమే రెగ్యులర్ ఆర్జేసీలు. వీరిలో భ్రమరాంబ, సత్యనారాయణమూర్తి ఈ ఏడాది, త్రినాథ్‌రావు, ఏడీసీ చంద్రకుమార్ వచ్చే జనవరిలో పదవీ విరమణ చేయనున్నారు. మిగిలే ఒకేఒక్క ఆర్జేసీ చంద్రశేఖర్ ఆజాద్. దేవదాయశాఖలో రెగ్యులర్ పోస్టులున్నప్పటికి డైరెక్ట్ రిక్రూట్‌మెంట్ చేయకుండా కాలయాపన చేస్తున్నారు. 29 ఏళ్లుగా డిప్యూటీ కమిషనర్ పోస్టులకు నోటిఫికేషనే ఇవ్వలేదంటేనే పరిస్థితి ఎంత తీవ్రంగా ఉందో అర్థమవుతుంది. 1996లో చంద్రబాబు సీఎంగా ఉన్న సమయంలో ఏపీపీఎస్సీ ద్వారా నియమితులైన ఇద్దరు అధికారులు ఇప్పుడు రిటైర్‌మెంట్‌కు దగ్గరపడ్డారు. ఈ పోస్టుల భర్తీపై ప్రభుత్వం దృష్టి పెట్టకపోతే దేవదాయ శాఖలో అధికారుల కొరత మరింత తీవ్రమయ్యే అవకాశం ఉంది.

ప్రభుత్వ నిర్లక్ష్యంతోనే ఈ దారుణం

- మృతుల కుటుంబాలకు రూ.కోటి పరిహారమివ్వాలి: జగన్



విశాఖపట్నం, ఏప్రిల్ 30(ఆంధ్రజ్యోతి): సింహాచలం అప్పన్న చందనోత్సవం సందర్భంగా గోడకూలి ఏడుగురు ప్రాణాలు కోల్పోవడానికి రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్యమే కారణమని మాజీ ముఖ్యమంత్రి, వైసీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్ ఆరోపించారు. బుధవారం ఈ ఘటనలో మృతిచెందిన మధురవాడ చంద్రంపాలేనికి చెందిన సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ పిళ్లా మహేశ్ కుటుంబ సభ్యులను ఆయన పరామర్శించారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. చందనోత్సవానికి లక్షలాది మంది భక్తులు వస్తారని తెలిసినా దారుణమైన ఏర్పాట్లు చేశారని ఆరోపించారు. తాను సీఎంగా ఉన్నప్పుడు ఎల్‌జీ పాలిమర్స్ ఘటన జరిగితే మృతులకు రూ.కోటి పరిహారం ఇచ్చామని.. చందనోత్సవం సందర్భంగా చనిపోయినవారి కుటుంబాలకు కూడా రూ.కోటి పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో తమ ప్రభుత్వం వచ్చిన తర్వాత గుర్తుపెట్టుకుని వారి కుటుంబాలకు మిగిలిన మొత్తాన్ని అందజేస్తామని జగన్ హామీ ఇచ్చారు.

మృతుల కుటుంబాలకు అండగా ఉంటాం

- పునరావృతం కాకుండా చర్యలు: స్పీకర్ అయ్యన్న, అశోక్ గజపతి

(ఆంధ్రజ్యోతి న్యూస్ నెట్‌వర్క్)

సింహాచలం దుర్ఘటనపై పలువురు నేతలు తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సంతాపాన్ని ప్రకటించారు. ఘటనలో పలువురు మృతిచెందడం, గాయపడడం బాధాకరమని స్పీకర్ అయ్యన్న పాత్రుడు పేర్కొన్నారు. దేవస్థానం అనువంశిక ధర్మకర్త అశోక్ గజపతిరాజు మాట్లాడుతూ... 'సింహాచలం ఘటన తీవ్రంగా కలిచివేసింది. ఇలాంటివి పునరావృతం కాకుండా దేవస్థానం వైపునుంచి చర్యలు తీసుకుంటాం. మృతుల కుటుంబాలను, క్షతగాత్రులను ఆదుకుంటాం' అన్నారు. కాగా, సింహాచలం ఘటన తనను తీవ్ర ఆవేదనకు గురి చేసిందని, బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని మంత్రి లోకేశ్ పేర్కొన్నారు. క్షతగాత్రులకు విశాఖ కేజీహెచ్‌లో చికిత్స జరుగుతోందని, మెరుగైన చికిత్స అవసరమైతే ప్రైవేటు ఆసుపత్రులకు తరలిస్తామన్నారు. మృతుల కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

జగన్ శవ రాజకీయాలు చేస్తున్నారు: మంత్రి పార్థసారథి

సింహాచలం ఘటనను జగన్ శవ రాజకీయం చేయడం ఆయన దివాళాకోరుతనానికి నిదర్శనమని మంత్రి పార్థసారథి మండిపడ్డారు. చేతనైతే సాయం చేయాలి, మనోభావాలు దెబ్బతినేలా వైసీపీ నేతలు మాట్లాడటం దారుణమని మండిపడ్డారు. వైసీపీ హయాంలో ఎన్నో ప్రమాదాలు జరిగినా కనీసం బాధితులను పరామర్శించడానికి కూడా వెళ్లని జగన్ ఇప్పుడు శవ రాజకీయాలు చేస్తున్నారంటూ బ్రాహ్మణ సాధికార సమితి రాష్ట్ర కన్వీనర్ బుచ్చిరాంప్రసాద్ ఆగ్రహం వ్యక్తం చేశారు.

జగన్ దిగజారుడుతనానికి నిదర్శనం: మంత్రి ఆనం

ఆత్మకూరు/నెల్లూరు, ఏప్రిల్ 30(ఆంధ్రజ్యోతి): సింహాచలంలో గోడకూలి ఏడుగురు భక్తులు దుర్మరణం చెందడంపై దేవదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ప్రకృతి వైపరీత్యమే ఈ దుర్ఘటనకు కారణమని తెలిపారు. ఇలాంటప్పుడు హుందాగా ప్రవర్తించాల్సిన మాజీ సీఎం జగన్ తన క్షుద్ర రాజకీయాలకు వాడుకోవడం ఆయన దిగజారుడుతనానికి నిదర్శనమని మండిపడ్డారు.

బాధ్యులపై చర్యలు తీసుకోవాలి: సీపీఐ

అమరావతి, ఏప్రిల్ 30(ఆంధ్రజ్యోతి): సింహాచలం ఆలయంలో జరిగిన దుర్ఘటనపై సమగ్ర విచారణ జరిపించి బాధ్యులపై తగు చర్యలు తీసుకోవాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ డిమాండ్ చేశారు. అప్పన్నస్వామి చందనోత్సవంలో గోడ కూలి భక్తులు మరణించడం బాధాకరమన్నారు. మృతుల కుటుంబాలకు నష్టపరిహారం, క్షతగాత్రులకు మెరుగైన వైద్య సహాయం అందించాలని కోరారు.

ఐటీఐలో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

పొదలకూరు, ఏప్రిల్ 30 (ఆంధ్రజ్యోతి):చిట్టేపల్లి సమీపంలో ఉన్న ప్రభుత్వ ఐటీఐ కళాశాలలో 2025-26 విద్యా సంవత్సరానికి రాను వివిధ కోర్సుల్లో సీట్లు భర్తీ చేయనున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ బి.మురళీధర్ ప్రకటనలో కోరారు. ఈ మేరకు నోటిఫికేషన్ విడుదలైనట్లు ఆయన వెల్లడించారు. అభ్యర్థులు వెబ్‌సైట్ ద్వారా మే 24వతేదీలోపు ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలి. ఆ తర్వాత 26వతేదీ ఒరిజినల్ సర్టిఫికెట్లతో అభ్యర్థులు తమకు దగ్గరలోని ప్రభుత్వ ఐటీఐ కాలేజీకి వెళ్లి వాటిని వెరిఫికేషన్ చేయించుకోవాలని కోరారు. 8వతరగతి, 10వతరగతి పాసైన వాళ్లు అర్హులని ఆయన తెలిపారు.

బంగారం, వెండి ధరలు

బంగారం (22 క్యారెట్లు)

ఒక గ్రాము ధర	రూ.9250
వెండి కిలో ధర	రూ. 99000
వెండి ఒక గ్రాము	రూ.102.00

న్యూస్ బాక్స్

గోదాము ఆకస్మిక తనిఖీ



రికార్డులు పరిశీలిస్తున్న విజిలెన్స్ అధికారులు

రాపూరు, ఏప్రిల్ 30 (ఆంధ్రజ్యోతి): మండలంలోని మద్దెలమడుగు వద్ద ఉన్న రేషన్ బియ్యం గోదామును విజిలెన్స్ అధికారులు బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. నిల్వ ఉన్న రేషన్ బియ్యం బస్తాల రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా విజిలెన్స్ సీఐ ఏ.శ్రీనివాస్‌రావు మాట్లాడుతూ కార్డుదారులకు సకాలంలో రేషన్ పంపిణీ చేయాలని తెలిపారు. ఈ తనిఖీలో భాగంగా రేషన్ బియ్యం ఆరు బస్తాలు, 10 నూనె ప్యాకెట్లు తక్కువగా ఉన్నాయని, ఈ విషయమై జిల్లా అధికారులకు నివేదిస్తామని తెలిపారు. తనిఖీలో విజిలెన్స్ తహసీల్దార్ జీ.కృష్ణ, ఏఈఈ వెంకటరెడ్డి పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలకు పరామర్శ



సరస్వతమ్మ కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న చెన్ను తిరుపాల్‌రెడ్డి

రాపూరు, ఏప్రిల్ 30 (ఆంధ్రజ్యోతి) : ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించిన గంధం సరస్వతమ్మ, గార్లపాటి సురేష్ కుటుంబ సభ్యులను పెంచలకోన ఫెస్టివల్ కమిటీ చైర్మన్ చెన్ను తిరుపాల్ రెడ్డి బుధవారం పరామర్శించారు. ప్రమాదానికి గల వివరాలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు నల్లవడ్ల వెంకట రమణ రెడ్డి, మధురెడ్డి, రాజేష్ జల్లెల పాల్గొన్నారు.

3న డయాలసిస్ సెంటర్ ప్రారంభం

పొదలకూరు, ఏప్రిల్ 30 (ఆంధ్రజ్యోతి): స్థానిక సామాజిక ఆరోగ్యకేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన డయాలసిస్ కేంద్రాన్ని శనివారం రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్, సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి ప్రారంభించనున్నట్లు స్థానిక సీహెచ్‌సీ సూపరింటెండెంట్ ప్రసాద్ తెలిపారు. ఇకపై డయాలసిస్ కోసం అనేక వ్యయ ప్రయాసలు పడి నెల్లూరు వెళ్లాల్సిన అవసరం ఉండదన్నారు.

నేడు ఎమ్మెల్యే రాక

కొడవలూరు, ఏప్రిల్ 30 (ఆంధ్రజ్యోతి): గుండాలమ్మపాలెంలో గురువారం శాసనసభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి పర్యటించనున్నట్లు టీడీపీ మండల సీనియర్ నాయకుడు కేతు వెంకటరమణా రెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా గుండాలమ్మపాలెంలో పలు అభివృద్ధి పనులు ప్రారంభించనున్నట్లు పేర్కొన్నారు.

మంచి, చెడులు చెప్పే బాధ్యత తల్లిదండ్రులదే!

వెంకటాచలం, ఏప్రిల్ 30 (ఆంధ్రజ్యోతి): పిల్లలకు ఏది మంచి... ఏది చెడు చెప్పాల్సిన బాధ్యత తల్లిదండ్రులదే అని న్యాయ సేవాధికార సంస్థ జిల్లా కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి కే.వాణి తెలిపారు. వెంకటాచలంలోని మానసిక దివ్యాంగుల కేంద్రాన్ని బుధవారం ఆమె పరిశీలించి పిల్లలకు గుడ్ టచ్, బ్యాడ్ టచ్‌ల గురించి వివరించారు. నేటి బాలలే రేపటి పౌరులు అన్న విషయాన్ని గుర్తించుకుని పిల్లలను పెంచాలని కోరారు. అనంతరం చిన్నారుల భోజన వసతి, గదులు, మరుగుదొడ్లు, ఇతర సదుపాయాలను తనిఖీ చేశారు. అనంతరం పిల్లలకు బిస్కెట్లు పంపిణీ చేశారు. కేంద్రంలోని సమస్యలు, అవసరాలు ఉంటే జిల్లా న్యాయసేవాధికార సంస్థను సంప్రదించాలన్నారు.

సేవా కమిటీ ఏర్పాటు

బుచ్చిరెడ్డిపాళెం :జొన్నవాడ ఆలయానికి 12మందితో కొత్త సేవా కమిటీని ఏర్పాటు చేస్తూ అధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. మే 17నుంచి 27వరకు జరగనున్న ఆలయ వార్షిక ఉత్సవాల్లో వీరు భక్తులకు అన్ని వసతులు కల్పించనున్నారు.

రైలు ఢీకొని గుర్తుతెలియని వ్యక్తి మృతి

నెల్లూరు(క్రైం) : నెల్లూరులోని అయ్యప్ప గుడి ఫ్లైవోవర్ కింద బుధవారం తెల్లవారు జామున రైలు ఢీకొని గుర్తుతెలియని వ్యక్తి మృతిచెందాడు. రైల్వే పోలీసుల సమాచారం మేరకు.. 40 నుంచి 45 ఏళ్ల వ్యక్తి మృతి చెందాడు. మృతదేహంపై మెరూన్ కలర్ హాఫ్ హ్యాండ్స్ షర్ట్, ఆకు పచ్చపై తెలుపు డిజైన్ లుంగీ, బిస్కెట్ కలర్ టవల్ ఉన్నాయి. సమాచారం అందుకున్న రైల్వే ఎస్‌ఐ ఎన్ హరిచందన ఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పరిశీలించారు. పోస్టుమార్టం నిమిత్తం జీజీహెచ్ మార్చురీకి తరలించి కేసు దర్యాప్తు చేస్తున్నారు.

కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాత

పుచ్చలపల్లి సుందరయ్య

● నేడు జయంతి



కోవూరు, ఏప్రిల్ 29, (ఆంధ్రజ్యోతి): స్వతంత్ర్య భారతావనిలో మొదటిసారి పార్లమెంటుకు ప్రతిపక్షనాయకుడు పుచ్చలపల్లి సుందరయ్య. ఈయన అప్పటి కోవూరు తాలూకా పరిధిలోని అలగానిపాడులో భూస్వామ్య కుటుంబంలో జన్మించారు. ఆయన గ్రామస్థాయి నుంచి అంతర్జాతీయస్థాయికి ఎదిగిన కమ్యూనిస్టు నాయకుడు. కార్మికుల దీక్షాదినమైన మేడే రోజు యాదృచ్ఛికంగా జన్మించి కార్మిక,కర్షక పక్షపాతిగా నిలిచారు. దక్షిణదేశ కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాతగా ఆయన చరిత్రలో నిలిచిపోయారు. వీర తెలంగాణ విప్లవ పోరాటానికి నాయకత్వం వహించిన కమ్యూనిస్టు ఉద్యమ సారథి. గొప్ప సాతిహితీవేత్త.. తెలుగు సాహిత్యాభిమాని. ఆయన జయంతి సందర్భంగా తెలుగు జాతికి, సాహిత్యానికీ చేసిన సేవలను గుర్తుచేసుకుందాం.

● (అరసం) సభ్యులకు ఆయన దిశానిర్దేశం చేశారు. 1947లో 'అరసం' అధికార పత్రిక 'అభ్యుదయం'కు అమూల్య సూచనలిచ్చారు. 'కమ్యూనిస్టు సిద్ధాంతాల్ని నూరిపోసే నీకు తెలుగు సాహిత్యం గురించి ఎలా తెలుస్తుంది' అంటూ ఎవరో ప్రశ్నిస్తే ఆయన భారత, భాగవత, రామాయణ, కావ్యాలు, సమకాలీన సాహిత్యం వరకు శ్రద్ధగా అధ్యయనం చేసినట్లు స మాధానం ఇచ్చారు.

● భాషాప్రయుక్త రాష్ట్రాల్ని ఏర్పాటు చేయాలనే నినాదంతో వెలువరించిన 'విశాలాంధ్రలో ప్రజారాజ్యం' స్ఫూర్తి. భాషా, జాతుల సమస్యల పరి ష్కారానికి ఆయన చెప్పిన అంశాల్ని అప్పటి కేంద్రం పరిశీలించింది. ఉద్యమం ఊపందుకోవడం..తదనంతర పరిణామాలతో మొదటిభాషా ప్రయుక్త రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ ఏర్పడింది. అలాగే 'వీర తెలంగాణ విప్లవ పోరాటం- గుణపాఠాలు' చారిత్రక గ్రంథాలు. సుందరయ్య వెలువరించిన 'ఆంధ్రప్రదేశ్‌లో సమగ్రనీటి పథకం' నదీజలాల సమస్యను పరిష్కరించే కరదీపిక. 'విప్లవ పథంలో విద్యార్థి ఉద్యమం' ఆయన రచన లో మచ్చుతునకలు.

● యువకుడిగా ఉన్నపుడే బాలగంగాధర తిలక్ గ్రంథాలయం ఏర్పాటు చేసి విలువైన పుస్తకాల్ని సేకరించారు.



మహాకవి శ్రీశ్రీతో చర్చిస్తున్న సుందరయ్య

'భారతి' సాహిత్య మాసపత్రికల్ని క్రమంతప్పకుండా గ్రంథాలయానికి చేర్చేవారు. సొంతంగా మాసపత్రికల్ని ఏళ్లగా బైండింగు చేశారంటే ఎంతటి సాహితీపిపాసుడు సో అర్థం అవుతుంది. నన్నయ ప్రబంధ కావ్యాలతో సహా వెలువడిన సాహిత్యాన్ని అధ్యయనం చేసి ప్రజల జీవనస్థితిని తెలుసుకునే సాధనంగా గుర్తించాలని ఓ సందర్భంలో చెప్పారు.

● అభ్యుదయ రచయితలకు సూచనలివిగో..

అభ్యుదయపత్రికలో కథలు, పద్యాలు, నాటకాలు, పాటలు, సారస్వత వ్యాసాలు, ఇతర కళరూపాలు, వ్యంగ చిత్రాలు, ప్రజల అభ్యుదయ ఉద్యమాలు పొందిపరిచేవారు.

● గుభాష పుస్తకాలు.. పత్రికల సాహిత్యంపై సమీక్షలు
● సాహిత్య రచయితల మర్మ.. నిర్మాణాత్మక వ్యాసాలు
● సినిమా, నాట్యకళ సంగీతంపై సమీక్షలు
●ఇతరదేశాల సాహిత్యం..రాష్ట్రాల సాహిత్య పోకడలు

ఇష్టానుసారం గ్రావెల్‌రోడ్డు నిర్మాణం

● పనుల్లో నిబంధనలకు నీళ్లు ● విచారించాలంటున్న టీడీపీ నాయకులు



గాదెలదిన్నెలో వేసిన గ్రావెల్ రోడ్డు

విడవలూరు, ఏప్రిల్ 30 (ఆంధ్రజ్యోతి):మండల పరిధిలోని గాదెలదిన్నె గ్రామంలో వైసీపీ పాలనలో చేపట్టిన గ్రావెల్ రోడ్డు నిర్మాణంలో భారీగా అవినీతి జరిగిందన్న ఆరోపణలు వెల్లువెత్తాయి. ఇటీవల టీడీపీ నాయకులు కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డికి ఫిర్యాదు చేశారు. గాదెలదిన్నె గ్రామంలో ఆర్అండ్‌బీ రహదారి నుంచి పైడేరు కాలువ వరకు రింగ్ రోడ్డు నిర్మాణానికి రూ.10లక్షలతో గ్రావెల్ వేశారు. రోడ్డు నిర్మాణంలో నిబంధనలను పాటించకుండా తూతూమంత్రంగా పనుల చేశారన్న విమర్శలు ఉన్నాయి. రోడ్డుపై 8అంగుళాల మందం గ్రావెల్ తోలాల్సి ఉం డగా 3 అంగుళాలు మాత్రమే వేశారు. అలా గే ఇష్టానుసారం రోడ్డు వెడల్పు, జంగిల్ క్లియరెన్స్ చేపట్టలేదు. క్యూరింగ్ కూడా సక్రమంగా చేయలేదని, రూ.3 లక్షల వరకు నిధులు దుర్వినియోగమైనట్లు టీడీపీ నాయకులు తెలిపారు. జిల్లా ఉన్నతాధికారులు పూర్తిస్థాయిలో విచారించి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. గతంలో ఇక్కడ పని చేసిన పంచాయతీరాజ్ ఏఈ శ్రీనివాసులు ఈ వ్యవహారంపై వివరణ ఇస్తూ అవకతవకులు ఏమీ జరగలేదనీ, నిబంధనల మేరకే పనులు జరిగాయని, ఎలాంటి అవకతవకలు జరగలేదని అన్నారు. పనులకు సంబంధించి ఇంకా రూ.2లక్షల బిల్లులు రావాల్సి ఉందని అన్నారు.

జాతీయతా భవనతో మెలగాలి

● ఎన్‌సీసీ లెఫ్టినెంట్ కమాండర్ గణేష్ గొదంగవే



మాట్లాడుతున్న ఎన్‌సీసీ లెఫ్టినెంట్ కమాండర్ గణేష్ గొదంగవే

వెంకటాచలం, ఏప్రిల్ 30 (ఆంధ్రజ్యోతి): జాతీయతా భవనతో మెలిగితే మనం మంచి పౌరులుగా, సమాజానికి ఉపయో గపడే వ్యక్తులుగా మారుతామని ఎన్‌సీసీ లెఫ్టినెంట్ కమాండర్ గణేష్ గొదంగవే అన్నారు. మండలంలోని చవటపాళెం పంచాయతీ సరస్వతీనగర్‌లోని అక్షర విద్యాలయంలోని ఎన్‌సీసీ శిబిరంను బుధవారం ఆయన పరిశీలించి మాట్లాడారు. యువత బాల్యం నుంచే మంచి ఆరోగ్య అలవాట్లు, క్రమశిక్షణ అలవర్చుకోవాలన్నారు. ఈ సందర్భంగా ఎన్‌సీసీ తరుపున జ్ఞాపికలను అందజేశారు. అనంతరం క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. కార్యక్రమంలో ఎన్‌సీసీ అధికా రులు గుండాల నరేంద్రబాబు, మల్లి కార్జున్ రెడ్డి, మస్తానయ్య, కొండారెడ్డి, విద్యాసాగర్, అరోరా, సాయి శంకరి తదితరులు ఉన్నారు.

పంచాయతీ కార్యాలయం ముట్టడి

● సెక్రటరీకి వినతిపత్రం అందజేత



దామరమడుగు సచివాలయం-1ను ముట్టడించిన స్థానికులు

బుచ్చిరెడ్డిపాళెం, ఏప్రిల్ 30 (ఆంధ్రజ్యోతి): కొంతకాలంగా పరిష్కారం కాని గ్రామ సమస్యలపై బుధవారం దామరమడుగు టీడీపీ అధ్యక్షుడు చేజర్ల మహేష్ అధ్వర్యంలో స్థానికప్రజలు గ్రామ సచివాలయంను ముట్టడించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. పల్లిపాళెం, ఆర్ఆర్.నగర్, కాలువకట్ట ప్రాంతాల్లో పారిశుధ్యం కొరవడటంతో రోడ్డుపైనే మురుగునీరు నిలువ ఉంటుందన్నారు. పంచాయతీకి నిధులు వచ్చినా ఎందుకు సమస్యలు పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవడం లేదని మండిపడ్డారు. కొద్దినెలల్లో పంచాయతీ పాలకవర్గం సమయం ముగుస్తుండడంతో ఈ ప్రాంతాల్లో సమస్యలు పరిష్కరించి ప్రజలకు న్యాయం చేయాలని కోరారు. ఎమ్మెల్యే సహకారంతో ఆర్ఆర్ నగర్‌కు శుద్ధిజలాల ప్లాంటు మంజూరు చేసినా నేటికీ స్థలం చూపించలేదని ఆవేదన చెందారు. ఈ మేరకు పంచాయ తీ కార్యదర్శి రాధాకృష్ణకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో టీడీపీ కార్యదర్శి మస్తాన్, ఉపాధ్యక్షుడు చంద్రమోహన్, రామచంద్రయ్య, శేషుకుమార్, విష్ణు, చిన్న, సుమంత్, వెంకటేష్, దొరబాబు, శ్రీనివాసులు,కమలేంద్ర, వివేక్, రాజేష్, మహిళలు ఉన్నారు.

ఊటకాలువ కరకట్టల మట్టి తరలింపు



మట్టి తవ్వి ట్రాక్టర్లకు లోడు చేస్తున్న ఎక్సకవేటర్

బుచ్చిరెడ్డిపాళెం,ఏప్రిల్ 30(ఆంధ్రజ్యోతి):మట్టి వ్యాపారులకు కాదేదీ అనర్హం అన్నట్లు ఆఖరికి ఊట కాలువల కరకట్టల మట్టిని వదలడం లేదు. మండలంలోని పంచేడు తూర్పు హరిజనవాడ సమీపంలోని చెల్లాయపాళెం ఊట కరకట్ట మట్టిని స్థానిక వైసీపీ నాయకుడి తవ్వి తరలిస్తున్నట్లు పలువురు రైతులు వాపోతున్నారు. వరద ప్రవాహాలతో మునిగిన పంట పొలాలను రక్షించేందుకు ఈ ఊట కాలువలు ఏర్పాటు చేశారు. ఈ కరకట్టల మట్టిని వదలకుండా తవ్వి తరలించేస్తున్నా సంబంధిత అధికారులు పట్టించు కోవడంలేదనే విమర్శలు ఉన్నాయి. ఇలా చేస్తుడటంతో కరకట్టలు బలహీనపడి తెగే ప్రమాదం వుందని చెబుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

● విచారించి చర్యలు తీసుకుంటాం

- డ్రైన్స్ ఈఈ శ్రీనివాసరావు

పంచేడు ఊట కరకట్టల మట్టి తరలింపుపై ఈఈ శ్రీనివాసరావును వివరణ కోరగా డీఈ కలిసి పరిశీలిచి తదుపరి చర్యలు తీసుకుంటాం.

వీఎస్‌యూలో పోటాపోటీగా సాఫ్ట్‌బాల్ మ్యాచ్‌లు

● తొలిరోజు 20 మ్యాచ్‌లు ● ఉత్కంఠభరితంగా సాగిన ప్రతి మ్యాచ్

వెంకటాచలం, ఏప్రిల్ 30 (ఆంధ్రజ్యోతి): విక్రమ సింహపురి యూనివర్సిటీలో బుధవారం ప్రారంభమైన జాతీయస్థాయి అఖిల భారత అంతర యూనివర్సిటీల సాఫ్ట్‌బాల్ టోర్నమెంట్ పోటీలు రసవత్తరంగా జరిగాయి. టోర్నమెంట్‌కు దేశవ్యాప్తంగా ఉన్న పలు యూనివర్సిటీల నుంచి 94 మహిళ జట్లు హాజరయ్యాయి. కాగా తొలిరోజు 20 మ్యాచ్‌లు జరిగాయి. ప్రతి మ్యాచ్ ఎంతో ఉత్కంఠభరితంగా హోరాహోరీగానే సాగాయి. వర్సిటీ వీసీ ప్రొఫెసర్ అల్లం శ్రీనివాసరావు, ఇన్‌చార్జ్ రిజిస్ట్రార్ డాక్టర్ కే సునీత దగ్గరుండి పర్యవేక్షించారు.



క్రీడాకారులతో వర్సిటీ వీసీ శ్రీనివాసరావు, రిజిస్ట్రార్ సునీత

రోడ్డు పక్కనే కోళ్ల వ్యర్థాలు



రోడ్డు పక్కనే కోళ్ల వ్యర్థాలు

రాపూరు, ఏప్రిల్ 30 (ఆంధ్రజ్యోతి):పట్టణ పరిధిలోని తిక్కనపార్కు సమీపాన ఉన్న ఎన్.హెచ్-565 హైవేపైనే కోళ్ల వ్యర్థాలు పడేస్తున్నారు. మార్గం వెంబడి కొంతమంది చికెన్ స్టాళ్ల నిర్వాహకులు చనిపోయిన బాయిలర్, ఫారం కోళ్ల వ్యర్థాలను పారేస్తున్నారు.దీంతో అవి కుళ్లి దుర్వాసన వెదజల్లుతోందని ఆ మార్గంలో వెళ్లే వాహనదారులు, పాదచారులు అంటున్నా రు. దీంతో వారు అసౌకర్యానికి గురవుతున్నారు. పంచాయతీ పరిధిలోని ప్రధాన రహదారి కావడంతో నిత్యం ఉదయం, సాయంత్రం వేళల్లో వాకింగ్, జాగింగ్ చేసే వారు అధిక సంఖ్యలో ఉంటారు. ఇప్పటికైనా పంచాయతీ అధికారులు స్పందించి కోళ్ల వ్యర్థాలను ఇక్కడ వేయకుండా చూడాలని గ్రామస్థులు కోరుతున్నారు.

శివారులో ప్రాంతాల్లోనే చెత్త డంపింగ్

● ముత్తుకూరులో లేని డంపింగ్ యార్డులు
● పేరుకుపోతున్న నిల్వలు
● పీ4లో యార్డు నిర్మాణం చేపట్టాలంటూ స్థానికుల డిమాండు

ముత్తుకూరు, ఏప్రిల్ 30 (ఆంధ్రజ్యోతి):మండల కేంద్రంను ఆదర్శపంచాయతీగా తీర్చిదిద్దుతామని చెబుతున్న పాలకులు, ఉన్నతాధికారులు ఆ దిశగా చర్యలు తీసుకోవడం లేదు. ఇప్పటివరకు ముత్తుకూరులో డంపింగ్‌యార్డు లేకపోవడంతో పంచాయతీలో శివారులో.. మండల ప్రభుత్వ కార్యాలయాల వెనుక వేస్తుండటంతో చెత్త కుప్పలుగా పేరుకపోతోంది. ప్రైవేటు ప్రభుత్వ ప్రజల భాగస్వామ్యంతో అదానీ కృష్ణపట్నం పోర్టు ఆధ్వర్యంలో పీ4 కార్యక్రమంలో భాగంగా ముత్తుకూరును తీసుకున్నారు. అయినా కూడా ఏళ్ల తరబడి ముత్తుకూరులో డంపింగ్ యార్డు ఏర్పాటు కలగానే మిగిలింది. మూడేళ్ల నుంచి యార్డు ఏర్పాటు చేయాలన్న ప్రతిపాదనలు ఉన్నతాధికారులకు పంపుతున్నా అవి అమలుకు నోచుకోవడం లేదు. రోజురోజుకి చెత్త నిల్వలు కొండలా పేరుకుపోతూ ఈ ప్రాంతమంతా దుర్గంధం నెలకొంది. అప్పట్లో పంచాయతీ పాలకులు బోడిసామి కండ్రిగ సమీపంలో మూడు ఎకరాల ప్రాంతాన్ని డంపింగ్ యార్డు నిర్మాణానికి కేటాయించాలని తీర్మానం చేసి రెవెన్యూ అధికారులకు అందజేశారు. డంపింగ్ యార్డు నిర్మాణం చేస్తే చెత్త సమస్య తీరిపోతుందని స్థానికులు భావించారు. ఎందుకనో ఆ తర్వాత ఈ ప్రతిపాదనలు అమలుకు నోచుకోలేదు. నిత్యం ముత్తుకూరులోని దుకాణాల నుంచి వచ్చే చెత్త మొత్తాన్ని ప్రభుత్వ కార్యాలయాల వెనుక ఉన్న ప్రాంతంలో పారవేస్తున్నారు. అందులో పందులు చేరి మరింత అపరిశుభ్రంగా మారుస్తున్నాయి. పీ4 ప్రణాళికలో అన్ని వసతులతో కూడిన డంపింగ్ యార్డును ఏర్పాటు చేయాలని స్థానికులు కోరుతున్నారు. ఇప్పటికైనా రెవెన్యూ పంచాయతీ అధికారులు, పాలకులు స్పందించి చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.



ముత్తుకూరులో పేరుకుపోయిన చెత్త నిల్వలు

CRIME NEWS

టీడీపీ మహిళా నేతపై వైసీపీ నాయకుల దాడి

● తీవ్రంగా గాయపడిన మేదరమెట్ల ప్రశాంతి కుమారి



పొలం గట్టుపై పడిపోయిన ప్రశాంతి కుమారి

జలదంకి, ఏప్రిల్ 30(ఆంధ్రజ్యోతి): మండలంలోని బ్రాహ్మణక్రాకలో బుధవారం సాయంత్రం టీడీపీ మండల మహిళా నాయకురాలు మేదరమెట్ల ప్రశాంతికుమారిపై వైసీపీ నాయకులు దాడి చేశారు. ఆ దాడిలో ఆమె తీవ్రంగా గాయపడి స్పృహ కోల్పోయింది. దీంతో ఆమెను బంధువులు చికిత్స నిమిత్తం కావలి ఏరియా వైద్యశాలకు తరలించారు. వివరాలిలా ఉన్నాయి. బ్రాహ్మణక్రాకలో టీడీపీ నాయకురాలు ప్రశాంతికుమారి కుటుంబానికి వైసీపీకి చెందిన జడ్పీటీసీ మేదరమెట్ల శివలీల కుటుంబాల మధ్య గత కొంతకాలంగా పొలం వివాదం నడుస్తోంది. ఈ క్రమంలో వరికోత అనంతరం బుధవారం మహిళానేత బావ రమేష్‌రెడ్డి పొలంలో వరిగడ్డి మోపులు కట్టిస్తుండగా శివలీల అనుచరులైన వైసీపీ నాయకులు జిలుమూడి మల్లారెడ్డి, వాకా శ్రీనివాసులరెడ్డి, సూదలగుంట కృష్ణారెడ్డిలు పొలం వద్దకు వచ్చి గొడవకు దిగారు. దీంతో రమేష్‌రెడ్డి ఈ విషయాన్ని ప్రశాంతికుమారికి సమాచారం ఇచ్చారు. ఆమె తన కుమారుడిని వెంటబెట్టుకుని పొలం వద్దకు వచ్చి వైసీపీ నాయకులను ప్రశ్నించగా వారంతా మూకుమ్మడిగా ఆమెపై దాడికి పాల్పడ్డారు. ఈ దాడిలో ఆమె కిందపడి గాయాలై స్పృహకోల్పోయింది. దీంతో 108కి సమాచారం ఇచ్చి ఆమెను చికిత్స నిమిత్తం కావలి ఏరియా వైద్యశాలకు తరలించారు. ఇదిలా ఉండగా దాడి సమయంలో అక్కడే ఉన్న ఆమె కుమారుడు సెల్ ఫోనులో వైసీపీ నాయకులు తన తల్లిపై దాడి చేయడాన్ని చిత్రీకరించారు. ఈ దాడిపై సమాచారం అందుకున్న పోలీసులు వైద్యశాలకు వెళ్లి మహిళా నేత ప్రశాంతికుమారి వద్ద ఫిర్యాదు స్వీకరించి కేసు దర్యాప్తు చేస్తున్నారు.

రెండు మోటారు బైకులు ఢీకొని ఇద్దరికి తీవ్ర, ఒకరికి స్వల్ప గాయాలు



చికిత్స పొందుతున్న హరికృష్ణ

కావలి రూరల్, ఏప్రిల్ 30(ఆంధ్రజ్యోతి): రెండు మోటారు బైకులు ఎదురెదురుగా ఢీకొని ఇద్దరికి తీవ్ర, ఒకరికి స్వల్ప గాయాలైన ఘటన బు ధవారం పట్టణంలోని ఫ్లైఓవర్ బ్రిడ్జి పై జరిగింది. పోలీసుల కథనం మేరకు... గుడ్లూరు మండలం చే వూరుకు చెందిన ఎల్లంటి హరికృష్ణ పట్టణంలోని విట్స్ కళాశాల లో ఇంజనీరింగ్ మూడో ఏడాది చదువుతున్నాడు. పట్టణంలోని పా తూరుకు చెందిన స్నేహితురాలు దీప్తిని బైకుపై ఎక్కించుకు ని పట్టణంలోకి వస్తుండగా అదే సమయంలో చలంచర్లకు చెం దిన తల్లపనేని వేమయ్య పట్టణంలో జరిగిన దామిశెట్టి శ్రీనివాసులు నాముడు కర్మకృతులకు హాజరై తిరిగి స్వగ్రామానికి వెళు తుండగా బ్రిడ్జిపై రెండు మోటారుబైకులు ఎదురెదురుగా ఢీకొ న్నాయి. ప్రమాదంలో హరికృష్ణ, వేమయ్యలకు తీవ్రగాయాల య్యాయి. దీప్తి స్వల్పంగా గాయపడింది. క్షతగాత్రులను చికిత్స నిమిత్తం స్థానిక ఏరియా వైద్యశాలకు తరలించారు. ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం హరికృష్ణ, వేమయ్య లను నెల్లూరుకు తరలించారు. ఈ మేరకు రెండవ పట్టణ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

● స్పీడ్ బ్రేకర్‌ను గమనించక..



గాయపడిన వెంకట ప్రసాద్

రాపూరు,(ఆంధ్రజ్యోతి):రోడ్డు ప్రమాదంలో బుధవారం సాయంత్రం ఒకరు గాయపడ్డారు. వివరాలా ఉన్నాయి. డీ.వడ్డిపల్లికి చెందిన వెంకటప్రసాద్, అతడి స్నేహితుడి కుమారుడి పుట్టినరోజు సంద ర్భం గా పెంచలకోనకు వెళ్లి, తిరుగుప్ర యాణంలో టోల్ గేట్ దాటాక స్పీడ్ బ్రేకర్‌ను గమనించకుండా వేగంగా రావడం తో అదుపుతప్పి పక్కనే ఉన్న ముల్ల పొదల్లో పడ్డాడు. తీవ్రగాయా లైన అతన్ని వాహనదారులు గమనించి 108కి సమాచార మివ్వగా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మెరుగైన చికిత్సకు గూడూరు ఆసుపత్రికి తరలించారు. సంఘటనా స్థలానికి చేరు కున్న పోలీసులు కేసు విచారిస్తున్నారు.

● ఇసుక టిప్పర్ స్వాధీనం

కలువాయి (ఆంధ్రజ్యోతి): మండలంలోని రాజుపాళెం సమీపంలోని పెన్నానది నుంచి ఇసుక ను అక్రమంగా తీసుకుపోయేందుకు వచ్చిన టిప్పర్ ను బుధవారం మైనింగ్ అధికా రులు స్వాధీనం చేసుకున్నారు. అనంతరం దాన్ని పోలీసుస్టేషన్‌లో అప్పగించారు.

అధికారుల మౌనం...!?

● పొల్యూషన్ కార్యాలయానికి రైతులు, గ్రామస్థులు
● కందలపాడు తిప్పను పరిశీలిస్తామన్న అధికారులు

వెంకటాచలం, ఏప్రిల్ 30 (ఆంధ్రజ్యోతి): మండలంలోని కందలపాడులో ఉన్న 'తిప్పపై మాఫియా కన్ను' అనే కథనం బుధవారం ఆంధ్రజ్యోతి దినపత్రికలో ప్రచురితమైంది. కాగా కథనంపై అధికారులేవరూ స్పందించలేదు. అయితే కందలపాడు గ్రామస్థులు, రైతులు నేరుగా నెల్లూరు నగరంలోని పొల్యూషన్ కార్యాలయానికి వెళ్లి అధికారులను కలిసి వినతిపత్రాన్ని అందజేశారు. అయితే పొల్యూషన్ అధికారులు తిప్పను వచ్చి పరిశీలించిన అనంతరం రిపోర్ట్ ఇస్తామని గ్రామస్థులు, రైతులకు చెప్పినట్లు సమాచారం. కానీ తమ వద్ద అన్ని అనుమతులు ఉన్నాయని మైనింగ్ చేసేవారు చెబుతుండగా గతేడాది మే 29న మైనింగ్‌కు అనుమతి ఇచ్చినట్లు కాగితాలు చూపిస్తున్నారని, ఆ సమయంలో దేశవ్యాప్తంగా ఎన్నికల కోడ్ అమలులో ఉందన్నారు. గతేడాది జూన్ 4న ఎన్నికల ఫలితాలు వచ్చాయని, ఫలితాలకు ఐదురోజుల ముందే వారికి అనుమతి ఇచ్చినట్లు కాగితాలు చూపించడం ఎంతవరకు సాధ్యమవుతుందని చెప్పారు. దేశవ్యాప్తంగా ఎన్నికల కోడ్ అమలులో ఉన్నప్పుడు మైనింగ్ పనులు చేపట్టేందుకు ఎలా అనుమతి వస్తుందని ప్రశ్నిస్తున్నారు. అలాకాకుండా మైనింగ్ అనుమతినే రెన్యువల్ చేసుకోవాలన్నా ఎన్నికల కోడ్ అమలులో ఉన్నపుడు రెన్యువల్ చేసుకునే సాధ్యం కాదని చెబుతున్నారు. తిప్పను ఎత్తేస్తే పర్యావరణం దెబ్బతింటుందని, తమ జీవనోపాధి కోల్పోతామని, పశువులకు, గొర్రెలకు మేత కూడా దొరకని పరిస్థితి ఏర్పడుతుందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కాగా తమ వద్ద అన్ని అనుమతులు ఉంటే కొందరు మాత్రం మైనింగ్ పనులతో తమ సాగు చేసిన నిమ్మచెట్లు నష్టపోతాయని, వాటికి బదులుగా పరిహారం కింద తమకు రూ.10లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి.

చికెన్ ధరలు

నెల్లూరు పౌల్ట్రీ అసోసియేషన్

	కిలో (రూ.లలో)
బాయిలర్ లైవ్	112
స్కిన్ చికెన్	204
స్కిన్‌లెస్	224

కోడిగుడ్ల ధర (100): 440

పథకాలు అమలు చేయమంటే నోటీసులిస్తారా?

ఆర్‌పీఐ జిల్లా అధ్యక్షుడు మాబు

నెల్లూరు(క్రైం), ఏప్రిల్ 30 (ఆంధ్రజ్యోతి) : గత ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల మేరకు కూటమి ప్రభుత్వం పథకాలు అమలు చేసి పర్యటనలు చేయాల న్నందుకు పోలీసులు నోటీసులు ఇవ్వడం దారుణంగా ఉందని ఆర్‌పీఐ పార్టీ జిల్లా అధ్యక్షుడు ఎస్‌కే మాబు అన్నారు. నగరంలోని గాంధీబొమ్మ వద్ద ఉన్న ఆ పార్టీ కార్యాల యంలో బుధ వారం ఆయన విలేకర్లతో మాట్లాడారు. నోటీసులు ఇవ్వడం అధికారాన్ని అడ్డు పెట్టుకొని ప్రజల గొంతును నొక్కడమే నన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్ని కల్లో ప్రజలు కూటమి ప్రభుత్వానికి తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో షట్టపు రంగారావు, సంబూరు గణేష్, దుంపల సుబ్బారావు, బత్తల మధుసూదన్ పాల్గొన్నారు.

న్యూస్ బాక్స్

పోతిరెడ్డిపాళెం దుర్ఘటన విషాదకరం

● వేమిరెడ్డి దంపతులు

నెల్లూరు (హరనాథపురం), ఏప్రిల్ 30 (ఆంధ్రజ్యోతి) : కోవూరు నియోజకవర్గం పోతిరెడ్డిపాలెం వద్ద జరిగిన కారు ప్రమాదంలో ఆరుగురు మృతి చెందడం అత్యంత విషాదకరమని నెల్లూరు పార్లమెంటు సభ్యుడు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, కోవూరు శాసన సభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి ఓ ప్రకటనలో పేర్కొన్నారు. కారు ఓ ఇంట్లోకి దూసు కెళ్లడంతో ఇంటి యజమాని రమణయ్య, వైద్య విద్యార్థులు మృతి చెందడం తమను తీవ్రంగా కలిచివేసిందన్నారు. మృతుల ఆత్మకు శాంతి చేకూరాలని కోరారు. గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

సింహాచలం ఘటనతో దిగ్భ్రాంతి

విశాఖ జిల్లా సింహాచలం వరాహ లక్ష్మీ నరసింహస్వామి వారి చందనోత్సవానికి వచ్చిన భక్తులపై గోడ కూలి 8 మంది మృతి చెందడం తమను తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసిందని వేమిరెడ్డి దంపతులు మరో ప్రకటనలో పేర్కొన్నారు. బాధిత కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

బీద, అజీజ్ సంతాపం

నెల్లూరు (వైద్యం), ఏప్రిల్ 30 (ఆంధ్రజ్యోతి) : పోతిరెడ్డిపాళెం వద్ద జరిగిన ప్రమాదంలో వైద్య విద్యార్థుల మృతిపై ఎమ్మెల్సీ బీద రవిచంద్ర, ఏపీ వక్ఫ్ బోర్డు చైర్మన్ అబ్దుల్ అజీజ్ తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు సంతాపం తెలియచేశారు. ఉజ్వల భవిష త్తు ఉన్న యువత కుటుంబానికి దూరం కావడం బాధాకరమన్నారు.

చలివేంద్రం ప్రారంభం

నెల్లూరు (హరనాథపురం), ఏప్రిల్ 30 (ఆంధ్రజ్యోతి) : నగరంలోని ముత్తుకూరు రోడ్డు సెంటర్‌లో మాగుంట శరత్‌చంద్రా రెడ్డి సేవా సమితి ఆధ్వర్యంలో 'మన ఊరు.. మన బాధ్యత' కార్యక్రమంలో భాగంగా బుధవా రం చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. పుచ్చకాయ దబ్బలు, వాటర్ బాటిళ్లు, మజ్జిగ, సుగంధ వాటర్‌ను ప్రజలకు అందజేశారు. మాగుంట సేవా సమితి అధ్యక్షుడు సాయిబాబా మాట్లాడుతూ ప్రతి ఏడాది వేసవిలో చలివేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. కార్యక్రమంలో నిషాద్, అమన్, గురుకృష్ణ, దానా మహేష్, మోహన్, కిరీటీ, మోషే, సుకుమార్, సాయి, తదితరులు పాల్గొన్నారు.

టెన్త్ ఐసీఎస్‌ఈ ఫలితాల్లో 'సింహపురి' ప్రతిభ

నెల్లూరు(విద్య), ఏప్రిల్ 30 (ఆంధ్రజ్యోతి) : టెన్త్ ఐసీఎస్‌ఈ ఫలితాల్లో సింహపురి పాఠశాల విద్యార్థులు ఉత్తమ మార్కులు సాధించారని ఆ స్కూలు కరస్పాండెంట్ వై మోహన్‌రాజు తెలిపారు. బుధవారం పాఠశాల లో జరిగిన అభినందన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. తమ విద్యార్థులు కే సుజాశ్రీ 535, పీ భావన 533, పీ శ్రీజ 531 మార్కులు సాధించారని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు టీ శ్రీనివాస్, హరి ప్రసాద్, నాగరాజు, క్రాంతి. శ్రీను, సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా రాజారవివర్మ జయంతి

నెల్లూరు (సాంస్కృతికం), ఏప్రిల్ 30 (ఆంధ్రజ్యోతి) : ప్రముఖ చిత్రకారుడు రాజా రవివర్మ 178వ జయంతి వేడుకలు బుధవారం అమీర్ ఆర్ట్స్‌లో ఘనంగా జరిగాం ఐ. రవివర్మ చిత్రపటానికి పుష్పమాలలు వేసి చిత్రకారుడు డాక్టర్ అమీర్‌జాన్, వేసవి శిక్షణ తరగతులకు హాజరైన విద్యార్థులు నివాళులర్పించారు.

రేపు రామానుజులకు పుష్ప పల్లకీ మహోత్సవం

నెల్లూరు (సాంస్కృతికం), ఏప్రిల్ 30 (ఆంధ్రజ్యోతి) : సమతామూర్తి భగవద్ రామానుజాచార్యులు 1008వ తిరునక్షత్ర మహోత్సవాల్లో భాగంగా శుక్రవారం తల్పగిరి రంగనాథస్వామికి పుష్ప పల్లకీ ఉత్సవం జరుగుతుందని ఆలయ ఈవో ఆళ్ల శ్రీనివాసరెడ్డి ఓ ప్రకటనలో పేర్కొన్నారు. వివిధ రకాల పుష్పాలతో దాదాపు 60 అడుగుల పల్లకి రూపొందిస్తామని తెలిపారు. ఈ పల్లకిలో తల్పగిరి రంగనాథస్వామి, భగవద్రామానుజాచార్యులు, హనుమంతుడు, విష్వక్సేనుడి విగ్రహాలను వేంపు చేస్తామన్నారు. వేకువజామున 4గంటలకు భగవద్రామానుజులకు శ్వేత ఛత్ర (గొడుగులు) మహోత్సవం, మంగళ శాసనోత్సవం, తీర్థ సంగ్రహణం జరుగుతాయని పేర్కొన్నారు. 7 గంటలకు ఏకోత్తర సహస్ర (1001) కలిశాభిషేకం (తిరుమంజనం) జరుగుతుందని తెలిపారు. సాయంత్రం వివిధ సేవా కార్యక్రమాలు జరుగుతాయని, అనంతరం రాత్రి పుష్ప పల్లకీ ఉత్సవం నిర్వహిస్తామని, భక్తులందరూ తరలిరావాలని కోరారు.

కమ్యూనిటీ హెల్త్ అధికారుల

సమస్యలు పరిష్కరించాలి : హంస



డీఎంహెచ్‌వో కార్యాలయం వద్ద ధర్నానుద్దేశించి మాట్లాడుతున్న చేజెర్ల సుధాకర్‌రావు

నెల్లూరు (వైద్యం), ఏప్రిల్ 30 (ఆంధ్రజ్యోతి) : కమ్యూనిటీ హెల్త్ అధికారులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని ఏపీ హంస జిల్లా అధ్యక్షుడు చేజెర్ల సుధాకర్‌రావు కోరారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయం వద్ద బుధవారం ధర్నా చేస్తున్న కమ్యూనిటీ హెల్త్ అధికారులను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. మాతాశిశు మరణాలు నివారిస్తున్న కమ్యూనిటీ హెల్త్ అధికారులకు ఉద్యోగ భద్రత కల్పించి వేతనాలు సక్రమంగా అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీ హంస జిల్లా కోశాధికారి మజహర్, ఉపాధ్యక్షులు నాగరాజు, ఉమ, రవి, ఏపీ కమ్యూనిటీ హెల్త్ అధికారుల సంఘం జిల్లా అధ్యక్షుడు భానుమహేష్, కార్యదర్శి రెబకా, ఉపాధ్యక్షులు సుగుణ, చైతన్య, హనుమానాయక్, హెప్సిబా, జ్యోతి, సుమ, అంజలి తదితరులు పాల్గొన్నారు.

కాలువలో వ్యర్థాల తొలగింపు



వ్యర్థాలను తొలగిస్తున్న కార్మికుడు

నెల్లూరు(విద్య), ఏప్రిల్ 30 (ఆంధ్రజ్యోతి) : బుజబుజ నెల్లూరులోని డ్రైనేజీ కాలువల్లో వ్యర్థాలను నగర పాలక సంస్థ పారిశుధ్య సిబ్బంది బుధవారం తొలగించారు. బుజబుజనెల్లూరు మిట్టమీద ప్రధాన రహదారికి ఇరువైపులా ఉండే సైడు కాలువలు దీర్ఘ కాలంగా చెత్తాచెదారంతో నిండిపో వడంపై 'ప్రధాన వీధిలోనే పడకేసిన పారిశుధ్యం' శీర్షికన ఆంధ్రజ్యోతి ప్రత్యేక కథనం ప్రచురించింది. దీనికి స్పందించిన యంత్రాంగం కాలువల ను శుభ్రం చేసి వ్యర్థాలను తరలించింది. దీనిపై స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.

టీపీఎస్ @ రూ.10 లక్షలు

● ఇతర కార్పొరేషన్ల నుంచి పెరిగిన పోటీ
● ఆ సీట్లో ఆదాయం ఎంతుంటుందో?





నెల్లూరు(సిటీ), ఏప్రిల్ 30 (ఆంధ్రజ్యోతి) : నెల్లూరు నగర పాలక సంస్థలోని సిటీ ప్లానింగ్ విభాగంలో టీపీఎస్ (టౌన్ ప్లానింగ్ సూపర్ వైజరు) పోస్టుకు తీవ్రమైన పోటీ ఏర్పడింది. ఆ పోస్టును తమకు కేటాయిస్తే రూ.10 లక్షల వరకు సమర్పించుకుంటామంటూ బయట కార్పొ రేషన్లు, మున్సిపాలిటీలకు చెందిన ప్లానింగ్ విభాగం అధికారులు ఆఫర్ చేస్తున్నట్లు కార్పొరేషన్ కార్యాలయంలో గుసగుసలు వినిపిస్తున్నాయి. ఇప్పటి వరకు టీపీఎస్‌గా పనిచేసిన ప్రకాష్ బదిలీపై అద్దంకి వెళ్లారు. దీంతో ఆ సీట్లోకి వచ్చేందుకు ఆశావహులు అన్నీ ప్రయత్నాలు చేస్తున్నారు. ఈ క్రమంలో రూ.10 లక్షల వరకు ఖర్చుపెట్టుకుంటామని కూడా చెప్తున్నట్లు ప్రచారం జరుగుతోంది. గుంటూరు కార్పొరేషన్ నుంచి ఓ ఏసీపీ, ఒంగోలు కార్పొరేషన్ నుంచి ఓ టీపీఎస్ తీవ్రంగా ప్రయత్నిస్తున్నట్లు సమాచారం. ఒంగోలు టీపీఎస్ గతంలో నెల్లూరులో పని చేసి వెళ్లడంతో రాజకీయ అస్త్రాలను కూడా ఉపయోగిస్తున్నట్లు తెలిసింది. ఇక, గిద్దలూరు నుంచి ఒక టీపీవో, అనంతపురంలో ఏసీపీగా పని చేస్తూ సరెండర్ అయిన వ్యక్తి కూడా నెల్లూరు టీపీఎస్‌గా వచ్చేందుకు గట్టి ప్రయత్నాల్లో ఉన్నట్లు వినికిడి. ఒక సూపర్‌వైజర్ పోస్టుకు రూ.10 లక్షలు ఖర్చు పెట్టేందుకు సిద్ధపడ్డారంటే ఆ పోస్టులో వచ్చే ఆదాయం ఎంత ఉంటుందో ఊహించుకోవచ్చు!.

కార్పొరేషన్‌లో ముగ్గురు విభాగాధిపతుల బదిలీ

● అందరికీ పాత స్థానాల కేటాయింపు

నెల్లూరు నగర పాలక సంస్థ కార్యాలయంలో ముగ్గురు విభాగాధిపతులను బదిలీ చేస్తూ కమిషనర్ వైవో నందన్ బుధవారం ఉత్తర్వులిచ్చారు. ఇంజనీరింగ్ సెక్షన్‌లో సూపరింటెండెంట్‌గా ఉన్న నరేంద్రను సచివాలయా ల విభాగానికి బదిలీ చేశారు. ఆ విభాగంలో పని చేస్తున్న విజయను ఎగ్జామినర్ విభాగానికి మార్చారు. ఎలక్షన్ సెల్‌లో సూపరింటెండెంట్‌గా విధులు నిర్వహిస్తున్న పద్మను ఇంజనీరింగ్ విభాగంలో నియమించారు. వీరిని ఇటీవల పూర్వ కమిషనర్ సూర్యతేజ బదిలీ చేయగా తాజాగా పాత స్థానాల్లోనే నియమించడం చర్చనీయాంశంగా మారింది. కార్పొరేషన్‌లో మరోసారి ప్రక్షాళన మొదలైందని మంగళవారం ఆంధ్రజ్యోతి ప్రత్యేక కథనం వెలువడిన మరుసటిరోజే బదిలీలు జరగడం ప్రాధాన్యతను సంతరించుకుంది.

ఫ్లైవోవర్ సుందరీకరణ పనుల ప్రారంభం



అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే శ్రీధర్‌రెడ్డి

నెల్లూరు రూరల్, ఏప్రిల్ 30 (ఆంధ్రజ్యోతి) : నగరంలోని రామలింగా పురం జంక్షన్‌లో ఉన్న ఫ్లైవోవర్ వంతెన సుందరీకరణ పనులను బుధ వారం రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి ప్రారంభించారు. రూ.89 లక్షలతో బ్రిడ్జి బ్యూటిఫికేషన్ పనులకు శంకుస్థాపన చేశారు. తన నియోజ కవర్గంలో ఏ అభివృద్ధి పనైనా టెంకాయకొట్టి శంకుస్థాపన చేస్తే పూర్తి కావాల్సిందేనన్నారు. ఈ నెల 15వ తేదీన 303 అభివృద్ధి పనులు ప్రారంభిం చి చరిత్ర సృష్టించబోతున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో నగర కమిషనర్ నందన్, టీడీపీ నేత కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి, కార్పొరేటర్ జ్యోతిప్రియ, నాయకులు మదన్‌కుమార్‌రెడ్డి, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. కాగా, కావలి ఎమ్మెల్యే కృష్ణారెడ్డి బుధవారం రూరల్ ఎమ్మెల్యే శ్రీధర్‌రెడ్డిని ఆయన కార్యాలయంలో కలిశారు.

ఇసుక రీచుల్లో సీసీ నిఘా

● నిరంతరం పర్యవేక్షించేలా చర్యలు : కమిషనర్



ట్రాక్టర్ డ్రైవర్ నుంచి వివరాలు సేకరిస్తున్న కమిషనర్ నందన్

నెల్లూరు(సిటీ), ఏప్రిల్ 30,(ఆంధ్రజ్యోతి) : ఇక నుంచి ఇసుక రీచుల్లో సీసీ కెమెరాలతో నిఘాను పటిష్టం చేయాలని నెల్లూరు నగర పాలక సంస్థ కమిషనర్ వైవో నందన్ అధికారులను ఆదేశించారు. బుధవారం నగర పరిధిలోని బోడిగాడితోట, సుభాన్‌నగర్, దీన్‌దయాళ్‌నగర్, పొర్లుకట్ట, దొరతోపు సంఘం, వెంకటేశ్వరపురం ప్రాంతాల్లోని ఇసుక రీచ్‌లను ఆయన పరిశీలించారు. అక్కడ ఇసుక తవ్వే విధానాన్ని ట్రాక్టర్ల డ్రైవర్ల ద్వారా తెలుసుకున్నారు. నగర పరిధిలోని ఇసుక రీచ్‌లన్నింటిలో సీసీ కెమెరాలతో నిత్యం పర్యవేక్షణ ఉండాలని అధికారులను ఆదేశించారు. అక్రమ మార్గాన ఇసుక బయటకు వెళ్లేందుకు వీలు లేకుండా చూడాలని స్పష్టం చేశారు. అనంతరం హరనాథపురంలో పర్యటించారు. కాలువలపై ఉన్న ఆక్రమణలను ఎవరికి వారు స్వచ్ఛందంగా తొలగించు కోవాలని సూచించారు. బీవీఎస్ బాలికల పాఠశాలలో షటిల్ బాడ్మింటన్ ఇండోర్ స్టేడియంను, వాలీబాల్ కోర్టు నిర్మాణ పనులను, తడికల బజారు సెంటర్‌లోని అన్న క్యాంటీన్‌లో ఆహార నాణ్యతను పరిశీలించారు. కాగా, ఎంహెచ్‌వో చైతన్య 44, 46, 47 డివిజన్లలోని పారిశుధ్య పనులను ఆకస్మికంగా పరిశీలించారు.

'సత్తెనపల్లి' పరిశీలకుడిగా గిరిధర్‌రెడ్డి

నెల్లూరు రూరల్, ఏప్రిల్ 30(ఆంధ్రజ్యోతి) : అమరావతి పున ర్నిర్మాణ పనుల శంకుస్థాపనకు ప్రధాని మోదీ విచ్చేస్తున్న సంద ర్భంగా ఆ కార్యక్రమ ఏర్పాట్లకు సంబంధించి సత్తెనపల్లి నియోజకవర్గ సమన్వయ పరిశీలకుడిగా నెల్లూరు రూరల్ టీడీపీ నేత కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డిని పార్టీ అధిష్ఠానం నియమించింది. దీంతో ఆయన బుధవారం సత్తెనపల్లి వెళ్లారు. అక్కడి ఎమ్మెల్యే, మాజీ మంత్రి కన్నా లక్ష్మీనారాయణతో భేటీ అయ్యారు. పార్టీ నాయకులతో సమావేశమై మోదీ కార్యక్రమ విజయవంతంపై చర్చించారు.

ఆడపిల్లలూ జాగ్రత్తగా ఉండండి!

● న్యాయాధికారి వాణి



చిన్నారులతో మాట్లాడుతున్న న్యాయాధికారిణి

నెల్లూరు రూరల్, ఏప్రిల్ 30 (ఆంధ్రజ్యోతి) : ఆడపిల్లలు సమాజంలో చాలా జాగ్రత్తగా ఉండా లని న్యాయాధికారి కే వాణి సూచించారు. నెల్లూరు రూరల్ కొత్తూరు, ఆమంచర్లలోని ఆశ్రమాల్లో ఉన్న బాల, బాలికలతో ఆమె బుధవారం మాట్లాడారు. గుడ్‌టచ్, బ్యాడ్ టచ్‌పై పూర్తి అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ఎలాంటి న్యాయ సలహాలు అవసరమైన న్యాయ సేవాధికార సంస్థ సిద్ధంగా ఉందని వెల్లడించారు.

అన్నదానం



అన్నదానం చేస్తున్న వివేకానంద భావప్రచార కమిటీ సభ్యులు

నెల్లూరు (సాంస్కృతికం), ఏప్రిల్ 30(ఆంధ్ర జ్యోతి) : అక్షయ తృతీయ సందర్భం గా స్వామి వివేకానంద భావప్రచార కమిటీ ఆధ్వర్యంలో నగరంలోని ఆత్మకూరు బస్టాండ్ సెంటర్‌లో బుధ వారం పేదలకు అన్నదానం జరిగింది. కాకు మురళీరెడ్డి పాల్గొన్నారు.

వైభవంగా సీతారాముల గ్రామోత్సవం



గ్రామోత్సవంలో పాల్గొన్న భక్తులు

నెల్లూరు (వెంకటేశ్వరపురం), ఏప్రిల్ 30 (ఆంధ్రజ్యోతి) : వెంకటేశ్వరపురం పరిధిలోని జనార్దనరెడ్డి కాలనీలో ఉన్న అనంత కోదండ సీతారామ స్వామి ఆలయ వార్షికోత్సవం సందర్భంగా బుధవారం రాత్రి గ్రామోత్సవం వైభవంగా జరిగింది. కోలాటాలు, తప్పెట్లు, మంగళవాయిద్యాలు నడుమ సీతారాములను గరుడ వాహనంపై ఊరేగించారు. ఉభయకర్తలుగా మండవ రామయ్య, రాణి వ్యవహరించారు. ఆలయ కమిటీ సభ్యులతోపాటు స్థానిక టీడీపీ నాయకులు కిట్టు, సతీష్, చంద్ర, సురేంద్ర పాల్గొన్నారు.

వక్ఫ్ చట్టానికి దీపాలు ఆర్పి నిరసన

నెల్లూరు (సాంస్కృతికం), ఏప్రిల్ 30 (ఆంధ్రజ్యోతి) : కేంద్ర ప్రభుత్వం తెచ్చిన వక్ఫ్ చట్టం, దానికి మద్దతు తెలిపిన తెలుగుదేశం, జేడీయూ పార్టీల తీరును వ్యతిరేకిస్తూ ముస్లింలు బుధవారం నిరసన తెలిపారు. తమ గృహాలు, దుకాణాల్లో రాత్రి 9 నుంచి 9.15గంటల వరకు లైట్లు ఆపి నిరసన వ్యక్తం చేశారు. ఆలిండియా ముస్లిం పర్సనల్ లా బోర్డు ఆదేశాలు, రాజ్యాంగ పరిరక్షణ జేఏసీ పిలుపు మేరకు ఈ విధంగా నిరసన తెలిపారు.

ఉగ్ర దాడి అమరుల ఆత్మ శాంతించాలి

● జానపద డప్పు కళాకారుల సంఘం కొవ్వొత్తులతో ర్యాలీ



కొవ్వొత్తుల ర్యాలీలో కళాకారులు, నాయకులు

నెల్లూరు (వెంకటేశ్వరపురం), ఏప్రిల్ 30 (ఆంధ్రజ్యోతి) : కశ్మీర్ ఉగ్రవాద చర్యలను నిరసిస్తూ, ఇటీవల జరిగిన కాల్పుల్లో అమరులైన వారి ఆత్మ శాంతించాలని జానపద డప్పు కళాకారుల సంఘం అధ్యక్షుడు శీనయ్య కోరారు. వెంకటేశ్వరపురం పరిధిలోని జనార్దన రెడ్డి కాలనీలో ఆ సంఘం ఆధ్వర్యంలో బుధవారం కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించారు. ఉగ్రదాడులకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, మృతుల కుటుంబాలను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో మండవ రామయ్య, కిట్టు, డాక్టర్ ప్రసాద్, సతీష్, సురేంద్ర, చంద్ర తదితరులు పాల్గొన్నారు.

అబ్బా.. ఎన్నేళ్లకు!

● ఆర్టీవో కార్యాలయం వీధిలో రోడ్డు



రవాణాశాఖ కార్యాలయం వీధిలో నిర్మించిన రోడ్డు

నెల్లూరు(స్టోన్‌హౌస్‌పేట), ఏప్రిల్ 30 (ఆంధ్రజ్యోతి) : రవాణా శాఖ జిల్లా కార్యాలయం (ఆర్టీవో ఆఫీసు) ఉండే వీధికి ఎట్టకేలకు రోడ్డు వేశారు. బీవీ నగర్‌లోని ఈ కార్యాలయానికి వెళ్లే రోడ్డు ఎన్నో ఏళ్లుగా అధ్వానంగా ఉంది. చుట్టు పక్కల అన్నీ వీధుల్లో సిమెంటు రోడ్లు వేసినా ఈ వీధి మాత్రం అడుగడుగునా గోతులతో, వర్షాకాలంలో వాటి నిండా నీళ్లు, బురదతో నిండి ఉండేది. వివిధ పనుల నిమిత్తం రవాణా శాఖ కార్యాలయానికి వచ్చే వారు, ఆఫీసు సిబ్బంది, దుకాణాల వారు నిత్యం ఈ రోడ్డుపై రాకపోకలు సాగించడానికి నానా ఇబ్బందులు పడేవారు. ప్రభుత్వాలు మారినా ఈ రోడ్డును మాత్రం ఇన్నాళ్లూ ఎవరూ పట్టించుకోలేదు. ఈ రోడ్డుకు మోక్షం కల్పించాలని రవాణాశాఖ అధికారులు, ప్రజలు ఎన్నిసార్లు మొరపెట్టుకు న్నా, పత్రికల్లో ఎన్ని కథనాలు వచ్చినా ఫలించలేదు. ఎట్టకేలకు ఆ వీధిలో తారు రోడ్డు నిర్మించడంతో కార్యాలయ సందర్శకులు, ఉద్యోగులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

18న కన్యకాపరమేశ్వరి విగ్రహ పునఃప్రతిష్ఠ

కావలిటౌన్, ఏప్రిల్ 30(ఆంధ్రజ్యోతి) : కావలి పట్టణంలో ప్రతిష్టాత్మకంగా నిర్మించిన కన్యకాపరమేశ్వరీ ఆలయంలో పునః ప్రతిష్ఠ కుంభాభిషేక మహోత్సవం మే 18 జరగనుందని ఆలయ కమిటీ బాధ్యులు తెలిపారు. ఈ మేరకు బుధవారం ఆలయ ప్రాంగణంలో బ్రోచర్ ఆవిష్కరించారు. అనంతరం విలేకర్లతో మాట్లాడుతూ నూతనంగా నిర్మించి అమ్మవారి ఆలయంలో జరగనున్న విగ్రహ పునఃప్రతిష్ఠ మహోత్సవాలు శృంగేరి శారద పీఠాధిపతులు శ్రీవిధు శేఖర భారతీ స్వామి దివ్య ఆశీస్సులతో 14 నుంచి 18వరకు వైభవంగా జరుగుతాయని తెలిపారు. 13న మహిళా భక్తులు పట్టణంలో కలశాలతో ఊరేగింపు నిర్వాహిస్తారని, 17 స్వామి వారికి పూర్ణకుంభ స్వాగతం ఉంటుందన్నారు. కార్యక్రమంలో ఆలయ కమిటి గౌరవాధ్యక్షుడు కందుకూరి సత్యనారాణ, అధ్యక్షుడు ఓలేటి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా శ్రీశ్రీ జయంతి

నెల్లూరు (సాంస్కృతికం), ఏప్రిల్ 30 (ఆంధ్రజ్యోతి) : జిల్లా గ్రంథాలయంలో జరుగుతున్న వేసవి శిక్షణ తరగతుల్లో బుధవారం ప్రముఖ కవి శ్రీశ్రీ జయంతిని ఘనంగా నిర్వహించారు. విద్యార్థులకు శ్రీశ్రీ గురించి క్విజ్ నిర్వహించారు. శ్రీశ్రీ గురించి వివరించారు. బీ పాజిటివ్ సుబ్బారావు, డిప్యూటీ లైబ్రేరియన్ ప్రసాద్, సిబ్బంది కృష్ణయ్య, గిరిజ, ఈశ్వరయ్య పాల్గొన్నారు.

జన్మదిన శుభాకాంక్షలు









డా॥ చదలవాడ కృష్ణమూర్తి గారు

మాజీ శాసనసభ్యులు, తిరుపతి

మాజీ ఛైర్మన్, టిటిడి పాలకమండలి

శ్రీమతి చదలవాడ సుమలత
ట్రస్టీ, సి.వి.ఎస్. కృష్ణమూర్తి తేజ ఛారిటీస్

శ్రీమతి చదలవాడ కవిత
ట్రస్టీ, సి.వి.ఎస్. కృష్ణమూర్తి తేజ ఛారిటీస్

మేనేజింగ్ పార్టనర్స్, కృష్ణతేజ గ్రూప్ థియేటర్స్, తిరుపతి

జీవిత పయనంలో ఒక్కొక్క మెట్టు ఎక్కుతూ ఉన్నత శిఖరాలను చేరుకున్న స్వయం కృషీవలుడు, పారిశ్రామికవేత్త, సీనియర్ రాజకీయవేత్త, ఆధ్యాత్మిక చింతనాపరులు, మానవతావాది... తెలుగు గంగా జలంతో తిరుపతి ప్రజల దాహార్తిని తీర్చిన అభినవ భగీరథుడు, టిటిడి పాలక మండలి అధ్యక్ష హోదాలో సామాన్య భక్తులకు శ్రీవారిని చేరువ చేసిన ఆధ్యాత్మిక వేత్త, స్విమ్స్ ప్రాణదాన ట్రస్ట్ రూపకర్త, తిరుపతిని సుందర నగరంగా తీర్చిదిద్దేందుకు మాస్టర్ ప్లాన్ రూపకల్పన చేసిన మూలపురుషుడు, చదలవాడ ట్రస్ట్ ద్వారా విద్యా దానం, వైద్య సేవలు అందిస్తున్న వినయశీలి, ఆదర్శ వ్యాపారవేత్త, మా పెద్దాయన **చదలవాడ కృష్ణమూర్తి గారికి** జన్మదిన శుభాకాంక్షలు

ADMISSIONS ARE IN PROGRESS

BDS, MDS, B.Tech., B.Arch, MBA, MCA, PHARMACY, DEGREE, POLYTECHNIC

EAPCET / ECET / ICET / PGCET / POLYCET CODE: CHDL

అభిమానులు, మిత్రులు, శ్రేయోభిలాషులు మరియు సిబ్బంది

KRISHNA THEJA GROUP OF INSTITUTIONS

KRISHNA MURTHY EDUCATIONAL ACADEMY – మాతృ దేవో భవ

MANAGED BY CVS KRISHNAMURTHY TEJA CHARITIES, Chadalawada Nagar, Tirupati - 517506

- Chadalawada Ramanamma Engineering College (A)
- Chadalawada Ramanamma Engineering (Polytechnic 2nd Shift)
- CKS Theja Institute of Dental Sciences & Research
- Chadalawada Aruna College of Nursing (Proposed)
- Chadalawada Aruna School of Architecture(CASA)
- Krishna Theja Degree & PG College
- Krishna Theja College of Pharmacy
- Krishna Theja College of Hotel Management
- Krishna Theja College of Education
- Krishna Theja Junior College
- Krishna Theja Public School

✆ 91604 51118, 72079 41253, 72079 41252, 84988 10517 (Diploma), 63053 87277

ఆర్.సి.నెం.జి3/ఇ-43267/2025 తేది : 26-04-2025

శ్రీయుత జిల్లా కలెక్టర్ వారి కార్యాలయము, తిరుపతి

ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వము

ఫారం నెం. 6(ఎ)

2013 వ సంవత్సరము 30 వ చట్టము వలన భూ సేకరణ పునరావాసం పున స్థాయిలో న్యాయ పరమైన నష్ట పరిహారము పొందే హక్కు పారదర్శకత చట్టములో సెక్షన్ 11(1) మరియు ఆంధ్రప్రదేశ్ నియమావళి 2014 లో రూల్ 19 సబ్ రూల్ (1) ననుసరించి.

ప్రాధమిక ప్రకటన

ఈ దిగువ ఉదహరించిన షెడ్యులు దాఖలు భూములకు తిరుపతి జిల్లా, చిల్లకూరు మండలము, తమ్మినపట్నం గ్రామము నందు **చెన్నై & బెంగుళూరు ఇండస్ట్రియల్ కారిడార్ నిర్మాణము** కొరకు భూమి కావలయునని జోనల్ మేనేజర్, ఏ.పి.ఐ.ఐ.సి వారు, తిరుపతి వారు కోరినారు, 2013 వ సంవత్సరము 30 వ చట్టము వలన భూ సేకరణ పునరావాసం పున: స్థాపన లలో న్యాయ పరమైన నష్ట పరిహారము పొందే హక్కు పారదర్శకత చట్టములో సెక్షన్ 11(1) నిబంధనలను అనుసరించి ఇందుకు సంబందించిన యావన్మందికి ఇందు మూలముగా నోటిసు జారీ చేయడమైనది.

కలెక్టర్, తిరుపతి జిల్లా వారు పైన పేర్కొన్న చట్టములో సెక్షన్ - 12 క్రింద ఇవ్వబడిన అధికారములను వినియోగించి శ్రీయుత సబ్ కలెక్టర్, గూడూరు వారికి వారి సిబ్బందికి మరియు పనివారలకు ఆ భూములు భూ సేకరణ నిమిత్తము పై సెక్షన్ క్రింద ఇవ్వబడిన అధికారములను వినియోగించుటకు అధికారము ఇవ్వబడినది.

పై చట్టములోని సెక్షన్ 11(4) ననుసరించి ఈ ప్రాదమిక ప్రకటన వెలువడిన తేది నుండి కలెక్టర్, తిరుపతి / శ్రీయుత సబ్ కలెక్టర్, గూడూరు వారి ముందస్తు అనుమతి లేనిదే ఏ వ్యక్తి ఈ ప్రకటనలో తెలిపిన భూమిని ఏ విధమైన అమ్మకము/ కొనుగోలు (క్రయ/ విక్రయములు) లేదా ఏ విధమైన లావాదేవీలు జరపరాదని తెలియజేయడమైనది.

పై చట్టములో సెక్షన్ 15 ననుసరించి భూసేకరణ పై ఏమైనా అభ్యంతరములు / ఆక్షేపణలు ఉన్న యెడల సంబందించిన వ్యక్తి / వ్యక్తులు ఈ ప్రకటన ప్రచురించబడిన తేది నుండి 60 (అరువది) దినములలోగా శ్రీయుత జిల్లా కలెక్టర్, తిరుపతి,/సబ్ కలెక్టర్, గూడూరు వారి ఎదుట అభ్యర్ధనలు దాఖలు చేసుకొనవచ్చును.

షెడ్యూలు

జిల్లా : తిరుపతి **మండలము : చిల్లకూరు** **గ్రామము : తమ్మినపట్నం**

వరుస సంఖ్య	సర్వే నెం.	పూర్తి విస్తీర్ణం	భూసేకరణ విస్తీర్ణము ఎ.	పేరు మరియు చిరునామా	హద్దులు: ఉత్తరం	దక్షిణం	తూర్పు	పడమర	చెట్లు భవనములు ఇతరులు
1	187	7.54	7.54	క్రిష్ణపట్నం ఇన్ ఫ్రాటెక్ ప్రై లిమిటెడ్	708	188	186 & 692	189	జీడిమామాడి-4, తాటి-39, కాంపౌండ్ వాల్
2	188	7.25	7.25	కొట్టే భాస్కర రావు (వెంకటసుబ్బయ్య), కొట్టె రాజగోపాల్ (వెంకటసుబ్బయ్య), కోట్టె మురళీ క్రిష్ణ (వెంకటసుబ్బయ్య)	187	కొత్త పట్నం గ్రామము	692	189	మైనింగ్
3	200-C	0.07	0.07	టి.యల్.ప్రభాకర్ రావు (రాధాకృష్ణయ్య)	206	200-A	207	206	సవక
4.	211-2	0.08	0.08	కొట్టే దశరధరామయ్య (వీరాస్వామిశెట్టి), కొట్టే కుశుమ కుమారి భర్త బాల కృష్ణయ్య, కోటా వెంకట శేషయ్య తండ్రి రమణయ్య	211-1	211-3	621	216	సవక
7	258-2	0.18	0.18	మైలు నర్సయ్య (యానాది శెట్టి)	258-1	258-3	259-2	266	బీడు
8	259-2	0.1	0.10	మైలు నర్సయ్య (యానాది శెట్టి)	259-1	259-3	617	258-2	బీడు
9	284-1B	0.21	0.21	కాల్తిరెడ్డి సోమయ్య	284-1A	284-1C	291/1	284-2B	సవక
	284-2B	0.07	0.07	శ్రీ శ్రీ	284-2A	284-2C	291/1	3,12, 313	సవక
8	291-1B	1.80	1.80	సాదు జయరామయ్య (నారపశెట్టి)	291-1A	291-1A	291-1A	289	వేరుశెనగ
9	312-2	0.28	0.28	సాదు వెంకట్రామయ్య (నారప శెట్టి)	312-1, 313	312-3	284, 312-3	311/3	సవక
10	313-B2	0.01	0.01	సాదు వెంకట్రామయ్య (నారప శెట్టి)	313-B1	312	284	313-B1	సవక
11	327-1	1.27	1.27	దువ్వూరు వెంకటరమణయ్య	337	327/1-2	338	327/2	సవక
12	329/2-2	0.14	0.14	కొక్కు సుబ్రమణ్యం (పెద గోవిందయ్య)	329/2-1	329/2-3	331	328/3	సవక
13	331-1B	0.15	0.15	గుడి సోమయ్య తండ్రి పోలయ్య	329/2, 331-1A	331-1C	333	329/3	సవక
14	333-1B	0.09	0.09	గుడి పొలమ్మ (సుబ్బరామయ్య)	333-1B	333-2A1	333-2B2	331	సవక
	333-2A1	0.11	0.11	గుడి పొలమ్మ (సుబ్బరామయ్య)	333-1A	333-2A2	333-2B2	331	సవక
	333-2B2	0.14	0.14	కొట్టు వేమలయ్య	333-2B1, 1B	333-2B3	333-2C2	333-1A, 2A1	సవక
	333-2C2	0.11	0.11	కొట్టు వేమలయ్య	333-2C1	333-2C3	336/2	333-2B2	సవక
15	336-1B	0.03	0.03	పైడా సుబ్బయ్య (వెంకట సుబ్బయ్య)	336/1-A	336/1-A	336/1-A	336/1-A	వేరుశెనగ
16	336-2	0.16	0.16	అంగులూరు వెంకట సుబ్బయ్య (చిన్నయ్య)	336/2-1	336/1	336/1	332	తాటి - 8, జీడిమామిడి - 2
17	339/3-A1B	3.10	3.10	దువ్వూరు భారతి భర్త చిరంజీవి రెడ్డి	336/1	339/3-A4	339/3-A1C	339/3-A1A	సవక
	339/3-A5A	0.3	0.3	దువ్వూరు భారతి భర్త చిరంజీవి రెడ్డి, దువ్వూరు చిరంజీవి రెడ్డి, దువ్వూరు సాయి దీప్తి	339/3-A4	339/3-A5B	339/3-A5B	339/3-A5B	సవక
18	573-1B	0.57	0.57	పి.వి. సింధు, (పి.వి రమణ)	573-1A	573-2A	639/2	735	తాటి
	573-2A	2.53	2.53	పి.వి. సింధు, (పి.వి రమణ)	573-1B	573-2B	639/2	735	తాటి
19	622-B	1.04	1.04	దారా వెంకటసుబ్బయ్య	633	621	622-A	212	సవక
20	642-1A	0.94	0.94	గడ్డం సరళ (కృష్టారెడ్డి)	639	642-1B	580	577	తాటి - 5, జీడిమామిడి- 13
	642-1B	0.94	0.94	దూబగుంట సాయి సతీష్ కుమార్ (లక్ష్మీ మోహన్ రావు)	642-1A	642-1C	580	577	తాటి - 31, జీడిమామిడి - 19
	642-1C	0.94	0.94	డి యల్ యస్ ప్రసాద్‌రావు (వెంకట రత్నం)	642-1B	642-2	580	577	తాటి - 16, జీడిమామిడి - 10
	642-2	2.83	2.83	కే.పి.సి.యల్	642-1C	579	580	578, 577	వేరుశెనగ
21	692-2	0.98	0.98	కొట్టే భాస్కర రావు (వెంకటసుబ్బయ్య), కొట్టె రాజగోపాల్ (వెంకటసుబ్బయ్య), కోట్టె మురళీ క్రిష్ణ (వెంకటసుబ్బయ్య)	692-1	కొత్తపట్నం గ్రామము	693	188	గ్రావెల్ రోడ్
22	693	3.06	3.06	కొట్టే భాస్కర రావు (వెంకటసుబ్బయ్య), కొట్టె రాజగోపాల్ (వెంకటసుబ్బయ్య), కోట్టె మురళీ క్రిష్ణ (వెంకటసుబ్బయ్య)	700	కొత్తపట్నం గ్రామము	694	692 & 86	మైనింగ్
23	697-1	16.75	16.75	కొట్టే భాస్కర రావు (వెంకటసుబ్బయ్య), కొట్టె రాజగోపాల్ (వెంకటసుబ్బయ్య), కోట్టె మురళీ క్రిష్ణ (వెంకటసుబ్బయ్య)	641	కొత్తపట్నం గ్రామము	639	703, 698& 696	మైనింగ్, జీడిమామిడి - 42, తాటి - 20
24	704-1	4.00	4.00	ఇతర శాఖల భూములు	720	702	641	713	తాటి - 82, జీడిమామిడి - 41
25	705	5.35	5.35	కొట్టే కమలమ్మ (వీరయ్య శెట్టి), కొట్టే రాజయ్య	704	701	702	706	జామాయిల్, తాటి-12, జీడిమామిడి-11
26	716-A1	3.4	3.4	క్రిష్ణపట్నం ఇన్ ఫ్రాటెక్ ప్రై లిమిటెడ్	727-C	714& 715	716-A2	590	వేరుశెనగ జీడిమామిడి-14
	716-A2	0.9	0.9	చేవూరు రామకృష్ణయ్య (సుబ్బరాయల శెట్టి)	727-C	714	716-B	716-A1	వేరుశెనగ, జీడిమామిడి-14
	716-B	1.25	1.25	అంగులూరు సురేష్ తండ్రి వెంకట సుబ్బయ్య	727	714	716-C	716-A	జీడిమామిడి
	716-C	1.25	1.25	అంగులూరు రమాదేవి భర్త సుధాకర్	727	714, 718	717	716-B	జీడిమామిడి
27	717	4.36	4.36	వేమారెడ్డి సంపత్ కుమార్ రెడ్డి	726	718	724	716	జీడిమామిడి - 26, తాటి -104
28	719-A	1.31	1.31	అంగులూరు సురేష్ తండ్రి వెంకట సుబ్బయ్య	714, 718	720	719-B	184	జీడిమామిడి
	719-B	1.31	1.31	అంగులూరు రమాదేవి భర్త సుధాకర్	718	720	719-C	719-A	జీడిమామిడి
	719-C	5.24	5.24	క్రిష్ణపట్నం ఇన్ ఫ్రాటెక్ ప్రై లిమిటెడ్	718	720	183	719-B	జీడిమామిడి-15, తాటి - 72
29	726	10.97	10.97	కొట్టే రాజయ్య (శ్రీ), కొట్టే నారాయణస్వామి (లక్ష్మయ్య)	732	717	725	727,728 &729	తాటి-22, జీడిమామిడి 192
30	727-A	3.49	3.49	క్రిష్ణపట్నం ఇన్ ఫ్రాటెక్ ప్రై లిమిటెడ్	728	728-C	728-B	588	తాటి-1, జీడిమామిడి 36
	727-B	0.875	0.875	అంగులూరు సురేష్ తండ్రి వెంకట సుబ్బయ్య	727-A	727-C	726	727-A, 727-C	జీడిమామిడి
	727-C	0.875	0.875	అంగులూరు రమాదేవి భర్త సుధాకర్	727-A	716	727-B	727-A	జీడిమామిడి
31	728	7.26	7.26	కాల్తి ప్రభాకర్, కొట్టె ఉదైబాస్కర్ , కొట్టే లక్ష్మణ రావు (కొట్టే రాజయ్య), కొట్టే రామ మోహన్	729	727	726	587	తాటి-12, జీడిమామిడి 95
32	729-1A	1.3	1.3	కొట్టే ప్రభాకర్ రావు తండ్రి జయరామయ్య	730	729-2A, 729-2B,	729-1B	586	జీడిమామిడి
	729-2A	0.87	0.87	కొట్టే ప్రభాకర్ రావు తండ్రి జయరామయ్య	729-1A,	729-3A, 729-3B,	729-2B	586	జీడిమామిడి
	729-2B	0.93	0.93	కొట్టె ఉదయ భాస్కర్ (జయరామయ్య)	729-1A,1B	729-3B	726	729-2A	జీడిమామిడి
	729-3B	1.74	1.74	కొట్టె ఉదయ భాస్కర్ (జయరామయ్య)	729-2A, 2B	728	726	729-3A	జీడిమామిడి
33	730 -1A	0.38	0.38	కొట్టే చంద్రశేఖర్ (రాజయ్య), కొట్టే నారాయణస్వామి (లక్ష్మయ్య)	731	730-2	730-1B	582	జీడిమామిడి-11
	730 -1C	2.41	2.41	కొట్టే చంద్రశేఖర్ (రాజయ్య), కొట్టే నారాయణస్వామి (లక్ష్మయ్య)	731	730-2	732	730-1B	జీడిమామిడి-57
	730-3	1.43	1.43	కొట్టే నారాయణస్వామి (లక్ష్మయ్య)	730-2	730-4A, 730-4B & 730-4C	732	582	జీడిమామిడి-65
	730-4A	0.78	0.78	కొట్టే నారాయణస్వామి (లక్ష్మయ్య)	730-3	729	730-4B	582	
	730-4C	1.04	1.04	కొట్టే నారాయణస్వామి (లక్ష్మయ్య)	730-3	729	732	582	
	TOTAL:	**116.49**							

సం/- **డా. యస్.వెంకటేశ్వర్**, ఐ.ఏ.యస్.,
కలెక్టర్ మరియు జిల్లా మెజిస్ట్రేట్, తిరుపతి జిల్లా.

భూసార పరీక్షలతో అధిక దిగుబడులు

పెళ్లకూరు, ఏప్రిల్ 30 (ఆంధ్రజ్యోతి): భూసార పరీక్షల ఆధారంగా పంటలు సాగుచేస్తే అధిక దిగుబడులు సాధించవచ్చునని వ్యవసాయ అధికారి గొడవర్తి ప్రవీణ పేర్కొన్నారు. బుధవారం మండలంలోని చిల్లకూరు సచివాలయ పరిధిలోని జీలపాటూరు, దొడ్లవారిమిట్ట, చిల్లకూరు, వడ్డిపాలెం గ్రామాల్లో వ్యవసాయ పొలాల్లో మట్టి నమూనాలను సేకరించారు. ఈ కార్యక్రమంలో వీపీఏ చందు తదితరులు పాల్గొన్నారు.

ఉగ్రదాడి హేయనీయం



కొవ్వొత్తులతో నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే పాశిం సునీల్‌కుమార్ తదితరులు

గూడూరు, ఏప్రిల్ 30 (ఆంధ్రజ్యోతి): కశ్మీర్‌లోని పెహల్గాం ప్రాంతంలో పర్యాటకులపై ఉగ్రవాదులు దాడులకు పాల్పడడం హేయమైన చర్య అని ఎమ్మెల్యే పాశిం సునీల్‌కుమార్ అన్నారు. బుధవారం స్థానిక టవర్‌క్లాక్ సెంటర్‌లోని అంబేడ్కర్ విగ్రహం వద్ద పెహల్గాం ఉగ్రదాడుల్లో మృతిచెందిన వారికి నివాళులర్పిస్తూ వారి కుటుంబసభ్యులకు సానుభూతిని ప్రకటించారు. ముందుగా రెండు నిమిషాలు మౌనం పాటించి అంజలి ఘటించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఉగ్రదాడికి పాల్పడిన పాకిస్తాన్‌కు మన దేశం తగిన బుద్ధి చెబుతుందన్నారు. అనంతరం కొవ్వొత్తులతో ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శీలం కిరణ్ కుమార్, పులిమి శ్రీనివాసులు, బిల్లు చెంచురామయ్య, అబ్దుల్‌రహీం, జహంగీర్, జనార్ధన్‌రెడ్డి, ఎల్లసిరి శ్రీనివాసులు రెడ్డి, నరసింహులు నాయుడు, రవీంద్ర రెడ్డి, పెంచలయ్య, సురేంద్ర, పుట్టి వెంకటేశ్వర్లునాయుడు, చరణ్, వాటంబేడు శివకుమార్, జలీల్‌అహ్మద్, భారతి, చంద్రనీల్, మనోజ్‌కుమార్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



వైద్య ఖర్చులకు ఆర్థికసాయం



చిల్లకూరు, ఏప్రిల్ 30 (ఆంధ్రజ్యోతి): మండలంలోని తొణుమాల గ్రామానికి చెందిన అమీన్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడడంతో చికిత్స నిమిత్తం రాజనేని రామా నాయుడు చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో రూ. 20వేలు నగదును ఆర్థిక సాయంగా అందజేశారు. ట్రస్ట్ ఫౌండర్ రాజనేని శ్రీనివాసులు నాయుడు సహకారంతో ట్రస్ట్ సభ్యుడు బాబు అతడి కుటుంబ సభ్యులకు అందజేశారు.

పేదలకు అన్నదానం

గూడూరు అర్బన్, ఏప్రిల్ 30 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని పలు కూడళ్లల్లోని పేదలకు బుధవారం అబ్దుల్‌కలాం చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆహార పొట్లాలను, మజ్జిగ, మంచినీటి బాటిళ్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ అధ్యక్షుడు తాజుద్దీన్, సురేంద్రబాబు, ఫయాజ్, గౌస్ పాల్గొన్నారు.

గురుకుల ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

గూడూరు అర్బన్, ఏప్రిల్ 30 (ఆంధ్రజ్యోతి): మండలంలోని చెన్నూరు గిరిజన సంక్షేమ బాలుర గురుకుల పాఠశాలలో 2025-26 విద్యాసంవత్సరానికి గాను ఖాళీసీట్ల భర్తీకి అభ్యర్థులు మే 1వ తేదీ నుంచి 20వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవచ్చునని ప్రిన్సిపాల్ మధుసూదన్ బాబు బుధవారం తెలిపారు. వివరాలకు 9441736136, 98859 44982 ఫోన్ నంబర్లను సంప్రదించాలని కోరారు.

రూ.2కోట్లతో నాయుడుపేటలో అభివృద్ధి



ఎన్ఎస్ఆర్ కాలనీలో ప్రజల సమస్యలను తెలుసుకుంటున్న ఎమ్మెల్యే విజయశ్రీ, చైర్‌పర్సన్ కటకం దీపికలు

నాయుడుపేటటౌన్, ఏప్రిల్ 30 (ఆంధ్రజ్యోతి): నాయుడు పేట పట్టణంలో రూ. 2కోట్ల నిధులతో అభివృద్ధి పనులు ప్రారంభించబోతున్నట్లు సూళ్లూరుపేట ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ అన్నారు. పట్టణంలోని ఎన్ఎస్ఆర్ కాలనీ, సప్తగిరికాలనీ, ఎల్ఏసాగరం తదితర ప్రాంతాల్లో బుధవారం ఎమ్మెల్యే, చైర్‌పర్సన్‌తో కలసి పర్యటించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మున్సిపల్ శాఖ మంత్రి పొంగూరు నారాయణ నాయుడుపేట, సూళ్లూరుపేట మున్సిపాలిటీలకు కలిపి రూ.4 కోట్లు నిధులు మంజూరు చేశారని వివరించారు. ఈ నిధులతో ఆయా మున్సిపాలిటీలలో రోడ్లు, డ్రైనేజీలు, ఇతర సమస్యలను పరిశీలించి త్వరలోనే ప్రణాళికలు సిద్ధం చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్‌చైర్మన్ రఫి, నాయకులు నెలవల రాజేష్, పసల గంగాప్రసాద్, విజయ్‌కుమార్‌నాయుడు, సుధీర్, అవధానం సుధీర్, చేవూరు చెంగయ్య, దాసరి వెంకటేశ్వర్లు, ధనుంజయ, జువ్వలపాటి మస్తాన్, జీవీఆర్‌నాయుడు, మున్సిపల్ కమిషనర్ ఫజుల్లా, జనసేన నియోజకవర్గ ఇన్‌చార్జి ఉయ్యాల ప్రవీణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.


సాగరమాల నిర్వాసిత రైతుల నిరసన



రైతులతో మాట్లాడుతున్న తహసీల్దారు రాజేంద్ర

నాయుడుపేట, ఏప్రిల్ 30 (ఆంధ్రజ్యోతి): మండలంలోని కాపులూరు గ్రామంలో సాగరమాల నిర్వాసిత రైతులు పరిహారం చెల్లించాలని నిరసన చేపట్టారు. బుధవారం సాగరమాల నిర్మాణపనులు చేపడుతున్న పనుల వద్ద టెంటు ఏర్పాటు చేసుకుని బైఠాయించి నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాపులూరు గ్రామానికి సంబంధించి 26 మంది రైతులకు కోటి రూపాయలకు పైగా పరిహారం అందించాల్సి ఉందని తెలియజేశారు. సమాచారం అందుకున్న తహసీల్దారు రాజేంద్ర రైతుల వద్దకు చేరుకుని వారితో మాట్లాడారు. రికార్డులు పరిశీలించి ఉన్నతాధికారులకు పంపామని సమస్యను సాధ్యమైనంత త్వరగా పరిష్కరిస్తామని చెప్పడంతో ఆందోళన విరమించారు. తమకు న్యాయం జరగకపోతే త్వరలోనే ఆందోళన కార్యక్రమాలను ఉధృతం చేస్తామని రైతులు హెచ్చరించారు.





నిఘాకు సోలార్ సీసీ కెమెరాలు



గరుడ వారధిపై ఏర్పాటు చేసిన సీసీ కెమెరా

తిరుపతి(నేరవిభాగం), ఏప్రిల్ 30(ఆంధ్రజ్యోతి): జిల్లాలో నిఘాకు సోలారు సీసీ కెమెరాలను ఏర్పాటు చేస్తున్నారు. అందులో భాగంగా తిరుపతిలోని గరుడ వారధిపై 5, చంద్రగిరిలో 5, శ్రీకాళహస్తి రూరల్‌లో 6, గూడూరు 2 చొప్పున బుధవారం అమర్చారు. గరుడ వారధిపై ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదాలు, ఆకతాయిల ఆగడాలు, మందుబాబులు మద్యం తాగడం తదితరాలకు చెక్ పెట్టడానికి బుధవారం బ్లిస్ సర్కిల్‌లో రెండు, శ్రీనివాసం వద్ద రెండు, లీలామహల్ నుంచి అలిపిరి వెళ్ళే ఫ్లై ఓవర్‌పై ఒకటి చొప్పున ఐదు సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు. ఇక, జీవకోన, మంగళం ప్రాంతాల్లో మరో 20 ఏర్పాటు చేయనున్నట్లు సీఐ రాంకిషోర్ చెప్పారు. ప్రస్తుతం కొనుగోలు చేసిన 150 సోలార్ సీసీ కెమెరాలను జిల్లాలో నేరాలు ఎక్కువగా జరుగుతున్న ప్రాంతాల్లో ఏర్పాటు చేస్తామని ఎస్పీ హర్షవర్ధనరాజు చెప్పారు.

నేటి నుంచి 'వీఐపీ బ్రేక్' వేళల మార్పు

తిరుమల, ఏప్రిల్ 30 (ఆంధ్రజ్యోతి): తిరుమల శ్రీవారి వీఐపీ బ్రేక్ దర్శన వేళల మార్పు గురువారం నుంచి అమల్లోకి రానుంది. గతంలో వీఐపీ బ్రేక్ దర్శనాలు ఉదయం 5.30 గంటలకు మొదలై ఉదయం 11 గంటలకు ముగిసేవి. వైసీపీ హయాంలోని టీటీడీ బోర్డు వీఐపీ బ్రేక్ దర్శనాలను ఉదయం 10 గంటలకు మార్చింది. అయినప్పటికీ జనరల్ బ్రేక్ దర్శన భక్తులకు మాత్రం ఉదయం 8 నుంచి 10 గంటల్లోపు.. ఆ తర్వాత ప్రొటోకాల్, రెఫరల్, శ్రీవాణి, ఉద్యోగులకు.. మధ్యాహ్నం ఒంటి గంట వరకు బ్రేక్ దర్శనాలు నడుస్తున్నాయి. కూటమి ప్రభుత్వంలో ఏర్పాటైన ధర్మకర్తల మండలి తిరిగి బ్రేక్ దర్శనాల్లో మే ఒకటి నుంచి పూర్వపు విధానాన్ని ప్రవేశపెట్టేందుకు సిద్ధమైంది. ప్రొటోకాల్, రిఫరెల్, జనరల్ బ్రేక్ దర్శనాలను 7.30లోపు పూర్తి చేసి తర్వాత వీలైనంత మంది సామాన్య భక్తులకు దర్శనం కల్పించేలా టీటీడీ ప్రణాళికలు రూపొందించుకుంది. ఇక సిఫార్సు లేఖలపై ఇచ్చే బ్రేక్ దర్శనాలనూ మే1 నుంచి రద్దు చేసిన క్రమంలో ఉదయం గంట, మధ్యాహ్నం గంటన్నర అదనంగా సామాన్య భక్తులకు దర్శన సమయం లభించనుంది.

ఉదయం 5.45: ప్రొటోకాల్ దర్శనం
6.30: రిఫరెల్ ప్రొటోకాల్, **6.45:** జనరల్ బ్రేక్
10.15: శ్రీవాణి(ఆన్‌లైన్, ఆఫ్‌లైన్), **10.30:** దాతలు
11.00: టీటీడీ రిటైర్డ్ ఉద్యోగులు

● గురు, శుక్రవారాల్లో ఉదయం 8 గంటలకు బ్రేక్ దర్శనాలు ప్రారంభం.

నేడు పింఛన్ల పంపిణీ

తిరుపతి(కలెక్టరేట్), ఏప్రిల్ 30 (ఆంధ్రజ్యోతి): జిల్లాలోని 2,61,230 మంది లబ్ధిదారులకు ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రతా పింఛన్లు గురువారం నుంచి పంపిణీ చేయనున్నారు. ఇందుకుగాను ప్రభుత్వం మంజూరు చేసిన రూ.111.84 కోట్లను ఉదయం 6.30 గంటలకే సచివాలయ అధికారులు లబ్ధిదారులకు ఇంటింటికీ వెళ్లి అందజేయనున్నారు.

క్షతగాత్రులకు కొనసాగుతున్న వైద్య పరీక్షలు

తిరుపతి(వైద్యం), ఏప్రిల్ 30(ఆంధ్రజ్యోతి): పాకాల మండలం తోటపల్లి వద్ద మూడు రోజుల కిందట జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి స్విమ్స్‌లో చికిత్స పొందుతున్న గీతమ్మ, క్రిస్‌విన్‌లకు వైద్యులు మెరుగైన వైద్యం అందిస్తున్నారు. ప్రస్తుతం వారి ఆరోగ్య పరిస్థితి కొంత మెరుగ్గా ఉన్నట్లు స్విమ్స్ వైద్యులు పేర్కొన్నారు. మరో రెండు రోజులు గడిచే వరకు వారి ఆరోగ్యం గుర్తించి స్పష్టత రాదని తెలిపారు.

పంచాయతీలో రికార్డుల తారుమారు!

● విచారణకు ఆదేశం

తిరుపతి(కలెక్టరేట్), ఏప్రిల్ 30(ఆంధ్రజ్యోతి): ఒకరి ఇంటిపై మరొకరికి.. ఒకే ఇంటిపై రెండు పన్నులు, ఒకరి స్థలానికి ఇంకొకరికి అప్రూవ్ ఇవ్వడం.. ఇలా వైసీపీ హయాంలో జరిగిన అక్రమాలు ఒక్కొక్కటిగా వెలుగు చూస్తున్నాయి. ఇంటి పన్నుల రికార్డులనూ తారుమారు చేశారు. ఇలా తిరుపతి రూరల్, రేణిగుంట పంచాయతీలో జరిగిన అక్రమాలపై డీఎల్‌పీవోలను విచారణాధికారులుగా నియమించారు. తిరుపతి రూరల్ మండలం ఓటేరులో గతంలో పని చేసిన ఓ పంచాయతీ సెక్రటరీ సంతకాన్ని ఫోర్జరీ చేసి మహిళకు ఇంటికి సంబంధించి మరొకరికి ఇంటి పన్ను వేశారు. పద్మావతిపురం పంచాయతీలో ఒకే ఇంటికి ఇద్దరి పేర్లమీద పన్నులు వేసినట్లు తెలిసింది. రికార్డులూ తారుమారైనట్లు సమాచారం. ఈ రెండు ఘటనలపై విచారణకు తిరుపతి డీఎల్‌పీవో సురేష్‌నాయుడిని విచారణాధికారిగా నియమించారు. ఇక, రేణిగుంట మండలం తూకివాకం పంచాయతీలో ఒకరికి చెందిన భూమికి మరొకరికి ఇంటి నిర్మాణం చేసేందుకు అప్రూవల్, ఇంటి పన్ను, విద్యుత్‌సర్వీసులకు ఎన్‌వోసీ ఇచ్చినట్లు తెలిసింది. కలెక్టరేట్‌లో బాధితులు ఫిర్యాదు చేయడంతో డీఎల్‌పీవో ప్రభురెడ్డిని విచారణ అధికారిగా నియమించారు. ఇందులో ఓ ఈవోపీఆర్డీ ప్రమేయం ఉన్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ ఫిర్యాదులపై డీపీవో సుశీలాదేవిని 'ఆంధ్రజ్యోతి' వివరణ కోరగా.. వీటిపై విచారణకు డీఎల్‌పీవోలను నియమించామని నివేదికలు రాగానే బాధ్యులపై చర్యలు ఉంటాయని చెప్పారు. గతంలో ఆఫ్‌లైన్‌లో ఇంటి పన్నులు నమోదు చేసుకోవడంతో కొన్ని చోట్ల అక్రమాలు జరిగాయన్నారు. అందుకని ఆన్‌లైన్‌లో ఆస్తిపన్నులు చెల్లించే విధానం అమల్లోకి వచ్చిందన్నారు.





పద్మావతి బాలికల ఉన్నత పాఠశాలలో పరీక్ష రాసి వస్తున్న విద్యార్థులు - ఎస్వీఎస్ హైస్కూల్‌లో హాల్‌టికెట్ నెంబర్లు చూసుకుంటున్న విద్యార్థులు

ప్రశాంతంగా పాలిసెట్

● 4,640 మంది పరీక్షకు హాజరు

తిరుపతి(విద్య), ఏప్రిల్ 30(ఆంధ్రజ్యోతి): పాలిటెక్నిక్ కోర్సుల ప్రవేశానికి బుధవారం 'పాలిసెట్' నిర్వహించారు. ఈ పరీక్షలు ప్రశాంతంగా జరిగినట్లు పాలిసెట్ జిల్లా కోఆర్డినేటర్ డాక్టర్ వై.ద్వారకానాథ్‌రెడ్డి తెలిపారు. తిరుపతిలో 8, గూడూరులో 5, సత్యవేడులో 2 చొప్పున 15 కేంద్రాల్లో జరిగిన ఈ పరీక్షకు 5,288 మంది హాజరు కావాల్సి ఉంది. వీరిలో తిరుపతిలో 3,363 మంది, గూడూరులో 1,037, సత్యవేడులో 240 మంది చొప్పున 4,640 మంది పరీక్ష రాయగా, 648 మంది గైర్హాజరయ్యారు. అన్ని పరీక్షా కేంద్రాలను సాంకేతిక విద్య ఆర్జేడీ నిర్మల్‌కుమార్ ప్రియా, జిల్లా పరిశీలకుడు డాక్టర్ సత్యనారాయణ పరిశీలించారు.

ఇద్దరికి ప్రత్యేక అనుమతి: తిరుపతిలో టీటీడీ ఎస్వీ బాలిక పాఠశాలలో పరీక్ష రాయాల్సిన ఓ విద్యార్థి గోవిందరాజస్వామి పాఠశాలకు.. మరో విద్యార్థి ఎస్వీ జూనియర్ కళాశాల బదులు పొరపాటున ఎస్వీడబ్ల్యు జూనియర్ కళాశాలకు వచ్చారు. అప్పటికే సమయం మించిపోవడంతో వాళ్లు వచ్చిన కేంద్రాల్లోనే పరీక్ష రాసేందుకు అనుమతించినట్టు ద్వారకానాథ్‌రెడ్డి చెప్పారు.

సూళ్లూరుపేట కమిషనర్ చిన్నయ్యకు రివర్షన్

సూళ్లూరుపేట, ఏప్రిల్ 30(ఆంధ్రజ్యోతి): సూళ్లూరుపేట మున్సిపల్ కమిషనరు చిన్నయ్యకు రివర్షన్ ఇస్తూ బుధవారం ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సురేష్‌కుమార్ ఉత్తర్వులు జారీ చేశారు. చిత్తూరు నగరపాలక సంస్థలో శానిటరీ ఇన్‌స్పెక్టర్‌గా ఉన్న చిన్నయ్య పదోన్నతిపై మంగళగిరి మున్సిపాలిటీకి కమిషనర్‌గా వెళ్లగా ఆపై సూళ్లూరుపేటకు బదిలీపై వచ్చారు. ఈయన పదోన్నతిని పునఃపరిశీలించిన డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ చిత్తూరు శానిటరీ ఇన్‌స్పెక్టర్‌గా రివర్షన్ ఇచ్చింది. కాగా సూళ్లూరుపేట మేనేజర్ శ్రీనివాస్‌కు అక్కడ కమిషనర్‌గా అదనపు బాధ్యతలు అప్పగించింది.




బంగారు కొనుగోళ్ల సందడి

● గతేడాది 'అక్షయ తృతీయ'తో పోలిస్తే సగం తగ్గిన అమ్మకాలు

తిరుపతి(కల్చరల్), ఏప్రిల్ 30(ఆంధ్రజ్యోతి): అక్షయ తృతీయను పురస్కరించుకుని బుధవారం జిల్లాలోని బంగారు దుకాణాల వద్ద సందడి నెలకొంది. బంగారు ధర పెరిగడంతో కొన్ని రోజులుగా బంగారు కొనుగోళ్లు లేక వ్యాపారుల్లో ఆందోళన నెలకొంది. దీంతో కొందరు ప్రత్యేక ఆఫర్లు ప్రకటించారు. ఇక, అక్షయ తృతీయ సందర్భంగా తిరుపతిలోని బంగారు దుకాణాల్లో రూ.5 కోట్ల నుంచి రూ.6 కోట్ల వ్యాపారం జరిగిందని తిరుపతి గోల్డ్ అండ్ జ్యువెలర్ మర్చంట్ అసోసియేషన్ తెలిపింది. గతేడాదితో పోలిస్తే 50 శాతం వ్యాపారమే జరిగిందని పేర్కొంది.





తిరుమల ఘాట్‌లో అదుపుతప్పిన కారు

● నలుగురికి స్వల్పగాయాలు

తిరుమల, ఏప్రిల్30(ఆంధ్రజ్యోతి): తిరుమల మొదటి ఘాట్‌లో బుధవారం ఓ వాహనం కల్వర్టు గుంతలోకి దూసుకుపోయింది. చిత్తూరుకు చెందిన భాస్కర్ బుధవారం కుటుంబ సభ్యులతో కలిసి తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు. రాత్రి 8 గంటలకు కారులో తిరుగు ప్రయాణమయ్యారు. ఎస్ఎస్ టెంపుల్ వద్ద మలుపులో వాహనం అదుపుతప్పి కల్వర్ట్ గుంతలోకి దూసుకుపోయింది. కారులోని నలుగురు స్వల్పగాయాలతో బయటపడ్డారు.

'మాంగళ్యపూజ' అంటూ ముంచేస్తాడు

● తిరుమలలో మహిళల బంగారు కొట్టేసిన మాయగాడి అరెస్టు



మురుగన్ నాగరాజు

తిరుమల, ఏప్రిల్ 30 (ఆంధ్రజ్యోతి): 'పుణ్య పుష్కరిణిలో మునిగి రండి. ఆలయం ముందు మాంగళ్య పూజ చేస్తాం. మీ భర్తకీ, కుటుంబానికీ మేలు జరుగుతుంది' అని తిరుమలకు వచ్చిన భక్తులను నమ్మించి బంగారంతో ఉడాయించే ఒక ఘరానా మాయగాడిని తిరుమల పోలీసులు బుధవారం వలపన్ని పట్టుకున్నారు. టీటీడీ ఉద్యోగినని చెబుతూ ఇప్పటికే ఇతడు రూ.13 లక్షల విలువ చేసే బంగారు ఆభరణాలు కొట్టేసినట్లుగా గుర్తించారు. మదురైకి చెందిన మురుగన్ నాగరాజు అలియాస్ శంకర్‌రావు లీలలు తెలుసుకున్న పోలీసులు నివ్వెరపోయారు. తిరుమల ఆలయ పరిసరాల్లో భక్తిపారవశ్యంలో మునిగి కనిపించే వారిని మురుగన్ ఎంపిక చేసుకుంటాడు. టీటీడీలో పని చేస్తున్నానంటూ పరిచయం చేసుకుంటాడు. తిరుమల క్షేత్ర పవిత్రత గురించి గొప్పగా చెప్పి ఆలయం ముందు మాంగళ్యపూజ చేయించుకుంటే భార్యాభర్తల బంధం గట్టిగా ఉంటుందని నమ్మిస్తాడు. దుకాణాల వద్దకు తీసుకెళ్లి మట్టి గాజులు కొనిస్తాడు. ఒంటిమీదున్న బంగారు ఆభరణాలు తీసేసి.. పుష్కరిణిలో స్నానం చేసి ఆలయం ముందుకొస్తే మాంగళ్యపూజ చేస్తామని నమ్మిస్తాడు. అలా పుష్కరిణి స్నానానికి వెళ్లే భక్తుల నుంచి బంగారు ఆభరణాలు తీసుకుని, పూజకు ఏర్పాట్లు చేస్తానంటూ ఉడాయిస్తాడు. ఇలా మార్చి 29న 40 గ్రాముల బంగారు మాంగళసూత్రం, లక్ష్మీడాలర్ చైన్, సెల్‌ఫోన్లు కొట్టేశాడు. మార్చి14న తాను టీటీడీ విజిలెన్స్ అడ్మినిస్ట్రేషన్ ఆఫీస్‌లో పనిచేస్తానని చెప్పి కోయంబత్తూరుకు చెందిన శరణ్యను నమ్మించాడు. 80 గ్రాముల బంగారు నగలు తీసుకుని ఆమెను పుష్కరిణిలో మునిగి రమ్మని పంపి పరారయ్యాడు. ఇదేనెల 18న తిరువళ్లూరుకు చెందిన లక్ష్మీ నుంచి 12 గ్రాముల బంగారు గొలుసుతో మాయమైపోయాడు. భక్తుల ఫిర్యాదులతో తిరుమల వన్‌టౌన్ ఎస్‌ఐలు చలపతి, రమేష్ బాబు ప్రత్యేక బృందంగా ఏర్పడి మురుగన్ కోసం గాలింపు ప్రారంభించారు. చెన్నై, మదురై, పుదుచ్చేరి నగరాల్లో క్రైం స్టేషన్లను సందర్శించి పాత రికార్డులను పరిశీలించగా ఇతడి వివరాలు వెలుగులోకి వచ్చాయి. మురుగన్ నాగరాజుపై ఏపీ, తమిళనాడుల్లో 20కిపైగా కేసులున్నట్లు వెల్లడైంది. సాంకేతిక పరిజ్ఞానం సాయంతో ఆ మాయగాడిని అరెస్ట్ చేసి, 132 గ్రాముల బంగారు ఆభరణాలను స్వాధీనం చేసుకున్నారు. మురుగన్ నాగరాజు అలియాస్ శంకర్‌రావును తిరుపతి కోర్టులో హాజరు పరచగా రిమాండు విధించారు.

నమ్మించి.. హతమార్చి

● నగలు, నగదు కోసం మహిళను చంపిన ఐదుగురి అరెస్టు

తిరుపతి(నేరవిభాగం), ఏప్రిల్ 30(ఆంధ్రజ్యోతి): అద్దె ఇంటి యజమానితో సఖ్యతగా ఉంటూ.. కుటుంబ సభ్యుల్లా కలిసిపోయారు. చివరకు నగలు, నగదు కోసం ఆమెనే హతమార్చారు. తిరుపతిలో జరిగిన ఈ ఘటనకు సంబంధించి బుధవారం ఐదుగురు నిందితులను అలిపిరి పోలీసులు అరెస్టు చేశారు. వారి నుంచి 129 గ్రాముల బంగారు నగలు, రూ.35 వేల నగదు స్వాధీనం చేసుకున్నారు. ఈ వివరాలను తిరుపతి డీఎస్పీ భక్తవత్సలం మీడియాకు వెల్లడించారు. ఆయన తెలిపిన ప్రకారం.. అనంతపురం జిల్లా నల్లమడ మండలం రెడ్డిపల్లికి చెందిన జగదీష్, ఎర్రావారిపాలేనికి చెందిన హర్షితను ఇటీవల వివాహం చేసుకున్నాడు. తిరుపతి నగరం రాఘవేంద్రనగర్‌లోని రెండో అంతస్తులో ఇంటిని గతనెలలో అద్దెకు తీసుకున్నారు. అదే భవనంలో నాలుగో అంతస్తులో ఇంటి యజమాని శాంతమ్మ ఉంటున్నారు. గతంలో కువైట్ వెళ్లొచ్చిన ఈమె వడ్డీ వ్యాపారం చేసుకుంటున్నారు. ఇద్దరు కుమారులు, కుమార్తె దూరంగా ఉంటున్నారు. ఈ క్రమంలో జగదీష్, హర్షిత ఆమెతో సఖ్యతగా, నమ్మకంగా ఉంటూ వచ్చారు. ఆమె వద్ద నగలు, డబ్బు కొట్టేయడానికి వీరిద్దరూ కుట్రపన్నారు. దీనికి తన స్నేహితుడైన మైనర్ బాలుడు, అతడి ప్రియురాలు, మరో స్నేహితుడు ముదిగుబ్బకు చెందిన మురళిని జగదీష్ పిలిపించుకున్నాడు. ఈ నెల 10వ తేదీ అర్ధరాత్రి శాంతమ్మను నిద్రలేపి మాట్లాడుతున్నారు. నిద్ర మత్తులో, ఆదమరుపుగా ఉన్న ఆమెను చున్నీతో గొంతు నులిమి హత్య చేశారు. ఇంట్లోని ఫ్యానుకు చీరతో ఉరేసుకున్నట్లు చేసి ఆత్మహత్యగా చిత్రీకరించారు. ఆమె వద్ద వున్న 129 గ్రాముల బంగారు నగలు, రూ 35 వేలు, రెండు జతల కాలి గొలుసులు తీసుకుని, తమ ఇంటికి వెళ్లారు. 11వ తేది ఉదయం శాంతమ్మ మృతి విషయం బయటకు పొక్కింది. అలిపిరి సీఐ రాంకిషోర్ నేతృత్వంలో ఎస్‌ఐలు నాగార్జునరెడ్డి, లోకేష్‌బాబు, క్రైం పార్టీ ఐడీ పోలీసులు ఘటనా స్థలానికి వెళ్ళి విచారించారు. తొలుత అనుమానాస్పద స్థితిలో మృతిగా కేసు నమోదు చచేశారు. పోస్టుమార్టం నివేదిక వచ్చాక హత్య కేసుగా మార్చారు. నిందితులు తమకేమీ తెలియనట్లుగా నటిస్తూ వచ్చారు. తొలుత మృతురాలి కుటుంబ సభ్యులపై అనుమానంతో విచారించారు. వారి పాత్ర లేనట్లు నిర్ధారణ కావడంతో అద్దెకు ఉంటున్న వారిని విచారించాలని నిర్ణయించారు. అదే రోజు నిందితులు ఇంటికి తాళం వేసుకుని శ్రీకాళహస్తికి వెళ్లారు. సెల్‌ఫోన్లు స్విచ్ ఆఫ్ చేశారు. వారిని అదుపులోకి తీసుకున్న ఈ క్రమంలో చేసుండటంతో పోలీసుల అనుమానం బలపడింది. హర్షిత, జగదీష్ దంపతులను పోలీసులు అదుపులోకి తీసుకుని విచారించడంతో హత్య విషయం బయటపడింది. ఈ ఘటనలో బాలుడు, అతడి ప్రియురాలు, మురళి ప్రమేయం ఉన్నట్లు నిర్ధారణ కావడంతో వారినీ అరెస్టు చేశారు. జగదీష్‌పై ఇప్పటికే ఒక హత్య కేసు ఉండగా, హర్షిత తండ్రి వెంకటరమణపై దాదాపు 17 ఎర్రచందనం కేసులు ఉన్నట్లు అలిపిరి సీఐ రాంకిషోర్ చెప్పారు. ఈ కేసును చేధించిన అలిపిరి హెడ్‌కానిస్టేబుల్ రవిరెడ్డి, కానిస్టేబుళ్ళు స్వయం ప్రకాష్, చంద్రశేఖర్‌కు డీఎస్పీ భక్తవత్సలం నగదు రివార్డులు అందచేశారు.




నిందితులతో పాటు బంగారు, నగదు స్వాధీనం చేసుకున్న పోలీసులు

గ్రావెల్ తరలిపోతోంది




మట్టి తరలింపుతో శెట్టిపల్లె భూముల్లో ఏర్పడిన గుంతలు



టిప్పర్ల రాకపోకలతో ఛిద్రమైన రోడ్డు

తిరుపతి అర్బన్, ఏప్రిల్ 30(ఆంధ్రజ్యోతి): తిరుపతి నగరం మంగళం-శెట్టిపల్లె రహదారి నుంచి తూర్పుగా వెళ్లే ఎరుకులబాటలోని శెట్టిపల్లె భూముల నుంచి వారం రోజులుగా అర్ధరాత్రి వేళ గ్రావెల్ తరలిపోతోంది. ఐదు టిప్పర్లు, ఒక ఎక్స్‌కవేటర్ సాయంతో మట్టి తరలిస్తున్నారు. ఇప్పటికే ఆ భూముల్లో బావులను తలపించేలా గుంతలు కనిపిస్తున్నాయి. ప్రస్తుతం ఆ భూములు రెవెన్యూ పరిధిలో ఉన్నాయి. త్వరలోనే బాధిత రైతులకు, ఇంటి స్థలాల లబ్ధిదారులకు అప్పగించాల్సి ఉంది. ఈ లోపే అక్రమార్కులు మట్టిని తరలిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. టిప్పర్ల రాకపోకలతో ఆ దారి ఛిద్రమైపోయింది. ఈ విషయమై పలుమార్లు పోలీసులు, రెవెన్యూ అధికారులకు విన్నవించినా పట్టించుకోవడం లేదని స్థానికులు వాపోతున్నారు. ఇప్పటికైనా దృష్టి సారించకపోతే పరిస్థితి మరింత దిగజారుతుందని అంటున్నారు. దీనిపై తహసీల్దార్ భాగ్యలక్ష్మిని వివరణ కోరగా తక్షణమే నిఘా పెడతామన్నారు.

తిరుపతిలో మూకుమ్మడి గస్తీ



తిరుపతి(నేరవిభాగం), ఏప్రిల్ 30 (ఆంధ్రజ్యోతి): తిరుపతిలో రాత్రి గస్తీ పంథా మారింది. ఇప్పటి వరకు ఆయా పోలీసు స్టేషన్ల పరిధిలో రాత్రి గస్తీ చేసేవారు. ఆకతాయిలు, మందుబాబులు, రౌడీలకు గట్టి హెచ్చరికలు జారీ చేసేలా నగరం పరిధిలోని పోలీసులందరూ ఒకేసారి వాహనాల్లో తిరుగుతూ రాత్రి గస్తీ ముమ్మరం చేయాలని ఎస్పీ హర్షవర్ధనరాజు ఆదేశాలు జారీ చేశారు. ఇందులో భాగంగా బుధవారం రాత్రి నగర వీధుల్లో వివిధ రకాల పోలీసు వాహనాల్లో గస్తీ చేపట్టారు. ఇలా అన్ని వార్డులు, నగర వీధుల్లో తిరుగుతూ రోడ్లపై తిరిగే వారి భరతం పట్టాలని ఎస్పీ ఆదేశించారు. ఇందులో భాగంగా దాదాపు 12 మందిని అదుపులోకి తీసుకుని కౌన్సెలింగ్ ఇచ్చారు.



శ్రీవారిని దర్శించుకున్న ఛత్రపతి వారసులు

ఛత్రపతి శివాజీ వారసులు యువరాజ్ సంభాజీరాజే ఛత్రపతి, షహజీరాజే ఛత్రపతి బుధవారం ఉదయం తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు. ఆలయం వెలుపలకు వచ్చిన వీరిని ఛత్రపతి వారసులని తెలుసుకుని పలువురు ఆసక్తిగా చూశారు. ప్రత్యేకించి మరాఠ భక్తులు దగ్గరకు వెళ్లి మరీ అభివాదం చేశారు. కాగా, అంతకుముందు ఎంపీ మాగుంట శ్రీనివాసులు, తెలంగాణ ఎమ్మెల్యే రాజా సింగ్ కూడా శ్రీవారిని దర్శించుకున్నారు.

- తిరుమల, ఆంధ్రజ్యోతి

→ యువరాజ్ సంభాజీరాజే, షహజీరాజే




సింహాచలం అప్పన్నకు టీటీడీ పట్టువస్త్రాలు

తిరుమల, ఏప్రిల్ 30 (ఆంధ్రజ్యోతి): విశాఖపట్నం సమీపంలోని సింహాచలం వరాహ లక్ష్మీనరసింహస్వామి(అప్పన్న)కి చందనోత్సవం సందర్భంగా టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు బుధవారం పట్టువస్త్రాలు సమర్పించారు. 1996 నుంచి టీటీడీ తరఫున లక్ష్మీనరసింహస్వామికి పట్టువస్త్రాలు సమర్పించడం ఆనవాయితీగా వస్తోంది.

తాతయ్యగుంట గంగమ్మ హుండీ ఆదాయం రూ.13లక్షలు

తిరుపతి(కల్చరల్), ఏప్రిల్ 30(ఆంధ్రజ్యోతి): తాతయ్యగుంట గంగమ్మ ఆలయంలో బుధవారం పరకామణి నిర్వహించారు. భక్తులు సమర్పించిన కానుకలు రూ.13,50,612 వచ్చినట్లు ఈవో జయకుమార్ తెలిపారు. 43 రోజులకు గాను ఈ మొత్తం వచ్చినట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో పర్యవేక్షణాధికారి ఫణిరాజసేయన, పోలీసులు, బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.

సర్వదర్శనానికి 9 గంటలు



తిరుమల వేంకటేశ్వరస్వామి దర్శనానికి 9 గంటల సమయం పడుతోంది. బుధవారం సాయంత్రం 5 గంటల వరకు ఉన్న సమాచారం మేరకు వైకుంఠం క్యూకాంప్లెక్స్2లో 18 కంపార్టుమెంట్లలో సర్వదర్శన భక్తులు, వైకుంఠం క్యూకాంప్లెక్స్1లో 2 కంపార్టుమెంట్లలో టైంస్లాట్ భక్తులు వేచి ఉన్నారు.

సోమవారం హుండీ ఆదాయం : రూ.4.35 కోట్లు

మంగళవారం శ్రీవారిని దర్శించుకున్న భక్తులు : 64,263

తలనీలాలు సమర్పించినవారు : 25,019

ఆటాడుకుందాం రండి



నేటి నుంచి వేసవి క్రీడాశిక్షణ శిబిరాలు

ఇన్నాళ్లు చదువుతో కుస్తీ పట్టిన పిల్లలకు ఆటవిడుపు లభించింది. వేసవి సెలవులిచ్చేశారు. సెలవుల్లోనూ చదువులేనా.. అవసరం లేదు.. సమ్మర్ క్యాంపుల్లో ఎంజాయ్ చేయడానికి రండంటూ ఆహ్వానం పలుకుతోంది శాప్. ఆసక్తి ఉన్న క్రీడల్లో ప్రతిభను చాటుకునే అవకాశం కల్పించింది. ఇందుకు మే 1నుంచి 31వరకు వార్షిక వేసవి క్రీడల ఉచిత శిక్షణ శిబిరాలు నిర్వహించనుంది. పట్టణాల్లో 25, గ్రామీణ ప్రాంతాల్లో 25 కేంద్రాల్లో శిబిరాలు నిర్వహించేందుకు ప్రభుత్వం అనుమతినిచ్చింది ఈదిశగా డీఎస్ఏ అధికారులు ఏర్పాట్లు పూర్తి చేశారు. శ్రీలక్ష్మీకరుణ, వినోద్, శశిధర్, నాగరాజు, చక్రవర్తి, హిందూజ, వి.జి.ప్రేమనాథ్, సాయిసుమతి, యహజాజ్, అశోక్‌రెడ్డి, దీపక్‌ఆకాశ్, మందనానిలను కోచ్‌లుగా నియమించారు.

- తిరుపతి(క్రీడలు), ఆంధ్రజ్యోతి



తిరుపతిలోని మల్టీపర్పస్ స్పోర్ట్స్ ఎరీన



శిబిరాలు ఎక్కడంటే (తిరుపతి పరిధి)...

కేపీరోడ్డులోని ఓల్డ్ ఏజీ కాలేజీ, ఎస్వీయూ మైదానం, శ్రీనివాస స్పోర్ట్స్ కాంప్లెక్స్, బైరాగిపట్టెడ చెస్‌కిడ్స్ అకాడమీ, శ్రీదేవి కాంప్లెక్స్ ఫస్ట్‌ఫ్లోర్, కరకంబాడీ రోడ్డు ఆర్‌సీఆర్ ఎంబీఏ కాలేజీ గ్రౌండ్, మంగళం ట్రెండ్స్ పాఠశాల మైదానం, జెన్ మార్షెల్ ఆర్ట్స్ అకాడమీ, జీవకోన పాఠశాల ఆవరణ, ఎస్ఆర్ఐ ఇంగ్లీషుమీడియం స్కూల్, రాక్‌ఫైటర్స్ క్లబ్, గోవిందరాజుల హైస్కూల్, ఎల్‌బీసీ బిల్డింగ్, ఎస్వీయూ క్యాంపస్‌స్కూల్.

మండలాల పరిధి..

శ్రీకాళహస్తి కేవీకే మైదానం, జడ్పీహెచ్ఎస్, ఆర్‌పీబీఎస్ బాయ్స్ జడ్పీహెచ్ఎస్, కోటలోని ఏవీకేఆర్ జడ్పీహెచ్ఎస్, కొత్తపాళెం జడ్పీహెచ్ఎస్, బీఎన్ కండ్రి జడ్పీహైస్కూల్, తిరుచానూరు జడ్పీహైస్కూల్, కిడ్స్ చెస్ అకాడమి, తుమ్మలగుంటలోని కేవీకే స్పోర్ట్స్ కాంప్లెక్స్, పుత్తూరు ఎస్ఆర్ఎస్ ప్రభుత్వ హైస్కూల్, అంగన్‌వాడీ స్కూల్‌గేట్, ఎస్బీఐ టౌన్‌బ్రాంచ్, నాయుడుపేటలోని రైల్వేగ్రౌండ్, జడ్పీహెచ్ఎస్, పల్లకూరు జడ్పీహెచ్ఎస్, చంద్రగిరి ఎ.రంగంపేటలోని జడ్పీహెచ్ఎస్, ఎస్వీనగర్, నరసింగాపురం, రేణిగుంట వెంకటాపురం సీఆర్‌సీ గ్రౌండ్, జడ్పీహెచ్ఎస్ గర్ల్స్, గూడూరులోని విందూర్ జడ్పీహెచ్ఎస్, వడమాలపేటలోని పొగల కుప్పయ్యగ్రౌండ్, నాగలాపురంలోని పాత జూనియర్ కాలేజీ, తడ జడ్పీహెచ్ఎస్, సూళ్లూరుపేటలోని ప్రభుత్వ హైస్కూల్ మైదానం.

క్రీడాంశాలు ఇవే

బాస్కెట్‌బాల్, ఫుట్‌బాల్, వాలీబాల్, హాకీ, క్రికెట్, జూడో, రెజ్లింగ్, తైక్వాండో, ఫెన్సింగ్, ఆర్చరీ, స్విమ్మింగ్, స్కేటింగ్, బాల్‌బ్యాడ్మింటన్, సాఫ్ట్‌బాల్, బేస్‌బాల్, బాక్సింగ్, షటిల్‌బాడ్మింటన్, రైఫిల్ షూటింగ్, టెన్నిస్, యోగా, చెస్, కరాటే, పికిల్‌బాల్, టెన్నీకాయిట్, ఖోఖో, కబడ్డీ, రగ్బీ ఆటలున్నాయి. ఆయా క్రీడలకు సంబంధించి వారంలో ఒక రోజు పోటీలు నిర్వహించి ప్రతిభ చాటిన క్రీడాకారులను ప్రోత్సాహిస్తారు. చివరి రోజున డీఎస్ఏ ద్వారా సర్టిఫికెట్ అందజేస్తారని డీఎస్‌డీవో సయ్యద్‌సాహెబ్ తెలిపారు.

ఎండకు ఉపశమన చర్యలు

మైదానంలో వడదెబ్బ తగలకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నారు. ఎలాంటి ప్రమాదాలకు ఆస్కారం లేకుండా మైదానాలను సిద్ధం చేశారు. అందుబాటులో ప్రథమ చికిత్స కేంద్రాన్ని ఉంచుతున్నారు. 2 లేదా 3 క్రీడలను ఎంపిక చేసుకునే వీలుంది. ఉదయం 6-8, సాయంత్రం 5-7గంటల వరకు ఆడవచ్చు. రోజూ దాతల ఆధ్వర్యంలో స్నాక్స్ సమకూర్చనున్నారు. 8నుంచి 14 ఏళ్ల వయసున్న బాలబాలికలు శిబిరాల్లో పాల్గొంటారు. సీనియర్ పీడీ లేవి రాష్ట్రస్థాయి సీనియర్ క్రీడాకారునితో శిక్షణ ఇప్పించనున్నారు.

రూ.379.8 కోట్లతో జడ్పీ బడ్జెట్



జడ్పీ సమావేశంలో మాట్లాడుతున్న ఛైర్‌పర్సన్ ఆనం అరుణమ్మ, వేదికపై జడ్పీ సీఈవో, డీఆర్వోలు

నెల్లూరు (జడ్పీ), ఏప్రిల్ 30 (ఆంధ్రజ్యోతి): ఈ ఏడాది (2025-26) జిల్లా పరిషత్ బడ్జెట్‌ను బుధవారం సభ్యులంతా ఏకగ్రీవంగా ఆమోదించారు. ఛైర్‌పర్సన్ ఆనం అరుణమ్మ అధ్యక్షతన సర్వసభ్య సమావేశం జడ్పీ సమావేశ మందిరంలో జరిగింది. ఈ సందర్భంగా ఈ ఏడాది బడ్జెట్‌ను అధికారులు సభముందు ప్రవేశపెట్టారు. ఈఏడాదికి రూ.10.86 కోట్ల మిగులుతో రూ.379.80 కోట్ల అంచనాలతో బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు. ఇందుకు ఛైర్‌పర్సన్‌తోసహా సభ్యులంతా ఏకగ్రీవంగా ఆమోదం తెలిపారు. జడ్పీ, పంచాయతీరాజ్, ఆర్‌డబ్ల్యూఎస్ విభాగాలకు సంబంధించి 2023-24 సంవత్సరం రూ.207.15 కోట్లు రాబడి ఉండగా, రూ.198.24 కోట్లు వ్యయమైందని, 2024-25 ఏడాదికి రాబడి రూ.374.44 కోట్లు కాగా, రూ.297.41 కోట్లు ఖర్చు అయిందని, 2025-26 ఏడాదికి రూ.379.8 కోట్లు రాబడి రానున్నదని, రూ.368.93 కోట్లు వ్యయం కానున్నదని బడ్జెట్‌లో పొందుపరచగా, సభ్యులంతా ఆమోదం తెలిపారు. ఇందులో జడ్పీ సాధారణ నిధులు రూ.46.14 కోట్లు వచ్చే అవకాశం ఉండగా, అందులో రూ.45.56 కోట్లు వ్యయం అవుతుందని బడ్జెట్‌లో చూపారు. అలాగే పంచాయతీరాజ్‌శాఖ ద్వారా రూ.231.69 కోట్లు రాబడి ఉంటుందని, ఇందులో అభివృద్ధి పనులకు రూ.223.94 కోట్లు ఖర్చు చేస్తామని చూపారు. గ్రామీణ నీటిసరఫరాశాఖ ద్వారా రూ.101.95 కోట్లు రాబడి ఉంటుందని, ఇందులో తాగునీటి సరఫరా నిర్వహణకు రూ.99.42 కోట్లు ఖర్చు చేయాల్సి ఉంటుందని బడ్జెట్‌లో చూపారు. మొత్తంగా రూ.379.8 కోట్లు రాబడి ఈఏడాది ఉంటుందని, అందులో రూ.368.93 కోట్లు ఖర్చు అవుతుందని బడ్జెట్ అంచనాల్లో చూపారు.

ఎంపీటీసీని అనర్హురాలిగా ప్రకటించడం తగదు

నాయుడుపేట ఎంపీపీ ధనలక్ష్మి మాట్లాడుతూ వెంకటగిరికి చెందిన ఓ మహిళా ఎంపీటీసీ మూడు సమావేశాలకు హాజరుకాలేదని, ఆమెను అనర్హురాలిగా ప్రకటిస్తూ ఎంపీడీవో నిర్ణయం తీసుకున్నారన్నారు. ఆరోగ్యం బాగాలేక రాలేకపోయానని ఎంపీటీసీ సంజాయిషీ ఇచ్చినా ఆమెను అనర్హురాలిగా ప్రకటించడం సరికాదని, ఆమెకు మరో అవకాశం ఇవ్వాలని కోరారు. ఈ సమావేశంలో జడ్పీ సీఈవో విద్యారమ, నెల్లూరు, తిరుపతి డీఆర్వోలు ఉదయభాస్కర్, నరసింహులు పాల్గొన్నారు.

తాగునీటిని విడుదల చేసినందుకు ప్రభుత్వానికి ధన్యవాదాలు

గూడూరు, ఏప్రిల్ 30 (ఆంధ్రజ్యోతి): వాకాడు మండలం దుగరాజపట్నం పంచాయతి కొండూరు పాళెం గ్రామానికి జలజీవన్ మిషన్ ద్వారా నిర్మించిన ఓవర్‌హెడ్ ట్యాంకు నుంచి తాగునీటిని విడుదల చేసినందుకు ప్రభుత్వానికి, ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులకు ధన్యవాదాలు తెలుపుతున్నామని ఎమ్మెల్సీ బల్లి కళ్యాణ్‌చక్రవర్తి తెలిపారు. బుధవారం నెల్లూరులో ఉమ్మడి నెల్లూరు జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశంలో ఆయన మాట్లాడారు. చిట్టమూరు మండలంలోని గునపాడు, గునపాటి పాళెం చెరువుకట్టల అభివృద్ధికి చెరువులో పూడిక తీసేందుకు మే నెలలో పనులు ప్రారంభించి త్వరితగతిన పూర్తిచేసి రైతులకు మేలు కలిగేలా చూడాలని ఇరిగేషన్ అధికారులను కోరామన్నారు.

కోట జడ్జి బదిలీ

కోట, ఏప్రిల్ 30 (ఆంధ్రజ్యోతి) : కోటలోని జూనియర్ సివిల్ జడి సీహెచ్ భరత్‌కమల్ కడప జిల్లా లక్కిరెడ్డిపల్లి జూనియర్ సివిల్ జడ్జికోర్టుకు బదిలీ కావడంతో న్యాయవాదులు ఆయనకు ఘనంగా వీడ్కోలు పలికారు. జడ్జి దంపతులను ఏపీపీ స్వాతి, న్యాయవాదులు మెమెంటోలతో సత్కరించారు.

బార్ అసోసియేషన్ సభ్యులకు అభినందన



బార్ అసోసియేషన్‌ను అభినందిస్తున్న వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి నాయకులు

కోట, ఏప్రిల్ 30 (ఆంధ్రజ్యోతి) : కోటలోని జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో బుధవారం కోట బార్ అసోసియేషన్ నాయకులకు అభినందన కార్యక్రమం జరిగింది. ఇటీవల కోట జూనియర్ సివిల్ జడ్జి కోర్టు బార్ అసోసియేషన్ ఎన్నికలు జరిగి నూతన కమిటీ ఏర్పాటైంది. ఈ నేపథ్యంలో ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి నాయకులు మీజూరు మాధవ్, భూపతి మోహన్‌సాయి, అశోక్, పోలయ్య, కేశవులు, బార్ నూతన కమిటీ సభ్యులైన మధుసూదన్‌రావు, పుచ్చకాయల మోహన్‌లతో పాటు పలువురిని అభినందించారు.

వేధింపులు తాళలేక వివాహిత ఆత్మహత్య

డక్కిలి, ఏప్రిల్ 30 : (ఆంధ్రజ్యోతి) : లైంగిక వేధింపులు తాళలేక వివాహిత ఆత్మహత్య చేసుకుంది. ఈ ఘటన మండలంలోని పాతనాలపాడు నక్కల కాలనీలో చోటుచేసుకుంది. ఎస్ఐ శివశంకర్ కథనం ప్రకారం..పాతనాలపాడు నక్కల కాలనీకి చెందిన జితేష్, కరిష్మా అలియాస్ చిత్ర దంపతులు. వీరికి ఇద్దరు పిల్లలు ఉన్నారు. ఇటీవల అదేకాలనీకి చెందిన డబ్బా రూపేష్ తరుచూ కరిష్మతో అసభ్యంగా ప్రవర్తిస్తూ వేధించేవాడు. ఇంట్లో తెలిస్తే భర్త అనుమానిస్తాడనే భయంతో ఆమె బుధవారం ఇంట్లో ఫ్యాన్‌కు ఉరేసుకుంది. భర్త జితేష్ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. మృతదేహన్ని వెంకటగిరి ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు.

హక్కులను తెలుసుకోవాలి

కోట, ఏప్రిల్ 30 (ఆంధ్రజ్యోతి): మండల పరిధిలోని చెందోడులోని నీలగిరి సంఘం గిరిజన కాలనీలో బుధవారం పౌర హక్కుల దినోత్సవం జరిగింది. ఈ సందర్భంగా డిప్యూటీ తహసీల్దార్ అజ్మతుల్లాఖాన్‌తో పాటు పలువురు అధికారులు పౌరహక్కులపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వార్డెన్ ఉషారాణి, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ అరవింద్, ఆర్ఐ ప్రసాద్, వీఆర్‌ఓ గౌతమి పాల్గొన్నారు.

గూడూరు అర్బన్: రాజ్యాంగం కల్పించిన హక్కులపై ప్రతిఒక్కరూ అవగాహన కలిగివుండాలని డీఎస్పీ గీతాకుమారి అన్నారు. బుధవారం మండలంలోని కొమ్మనేటూరు గ్రామంలో మానవ హక్కులపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దారు చంద్రశేఖర్, ఎస్ఐ మనోజ్ కుమార్, అట్రాసిటీ కమిటీ సభ్యుడు పెంచలయ్య తదితరులు పాల్గొన్నారు.

డక్కిలి: ప్రతి పౌరుడు తమకు హక్కులను విధిగా తెలుసుకోవాలని తహసీల్దార్ శ్రీనివాసులు అన్నారు. మండలంలోని లింగసముద్రం గిరిజనవాడలో పౌరహక్కుల దినోత్సవం నిర్వహించారు. గిరిజనులు తమకున్న హక్కులను తెలుసుకుని ప్రభుత్వ ఫలాలు అందుకోవాలని కోరారు. ప్రతి ఒక్కరూ అక్షరాస్యత సాధించాలని, చదువుతోనే మార్పు సాధ్యమని ఎస్ఐ శివశంకర్ అన్నారు. ఎంఈవో జగదీష్ బాబు, హౌసింగ్ వర్క్‌ఇన్‌స్పెక్టర్ అశోక్ పాల్గొన్నారు.

వైసీపీ ఎంపీటీసీ రాజీనామా



ఎంపీటీసీ శేఖర్

ఓజిలి, ఏప్రిల్ 30 (ఆంధ్రజ్యోతి) : ఓజిలి మండలం అత్తివరం ఎంపీటీసీ సభ్యులు కలపాటి శేఖర్ వైసీపీకి రాజీనామా చేశారు. గత ఎంపీటీసీ ఎన్నికల్లో అత్తివరం ఎంపీటీసీ స్థానం నుంచి ఆయన వైసీపీ అభ్యర్థిగా 2021లో జరిగిన ఎన్నికల్లో ఏకగ్రీవంగా ఎన్ని కయ్యారు. ఎంపీపీ ఎన్నిక క్రమంలో చోటు చేసుకున్న పరిణామాలతో ఆయనతోపాటు మరికొందరు ఎంపీటీసీలు పార్టీలో అంటీముట్టనట్లు వ్యవహరిస్తూ వచ్చారు. ఎంపీటీసీ శేఖర్ నాయుడుపేట మండలం మేనకూరుకు చెందిన వైసీపీ రాష్ట్ర అధికారప్రతినిధి కట్టా సుధాకర్ రెడ్డి అనుచరుడు. సుధాకర్‌రెడ్డి పార్టీకి రాజీనామా చేయడంతో ఆయన బాటలో శేఖర్ రాజీనామా చేశారు.

బాలాయపల్లి తహసీల్దార్ బాధ్యతల స్వీకరణ

బాలాయపల్లి, ఏప్రిల్ 30(ఆంధ్రజ్యోతి): మండల తహసీల్దార్‌గా విజయలక్ష్మి బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఈమె చిట్టమూరులో డీటీగా పనిచేస్తూ ఇక్కడికి వచ్చారు. పూర్తి అదనపు బాధ్యతలు అప్పగించారు. బాధ్యతలు స్వీకరించిన ఆమెకు ఆర్ఐ శ్రీకాంత్, విఆర్‌ఓలు, సిబ్బంది శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. కాగా ఇక్కడి తహసీల్దార్‌గా పనిచేస్తున్న శ్రీనివాసులును గూడూరు సబ్ కలెక్టర్ కార్యాలయానికి బదిలీ చేశారు.

కొడుకుపై తండ్రి కేసు

వెంకటగిరిటౌన్, ఏప్రిల్ 30(ఆంధ్రజ్యోతి): మండల పరిధిలోని పాళెంకోట గ్రామానికి చెందిన కుక్కటి శంకరయ్యకు ఐదుగురు కొడుకులు ఉండగా వారిలో మూడవ కుమారుడు గోపీ, కోడలు రజిత తనను చూసుకోవడం లేదని బుధవారం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. సీఐ రమణ, ఎస్ఐ సుబ్బారావు తెలిపారు. గోపి, భార్య రజిత తండ్రి ఉప్పుటూరు మాధవయ్యపై కేసు నమోదు చేశామని తెలిపారు.

వైభవంగా గరుడసేవ

తడ, ఏప్రిల్ 30 (ఆంధ్రజ్యోతి): మండలంలోని వాటంబేడుకుప్పం గ్రామంలోని పంచపాడవ ద్రౌపతి సమేత ధర్మరాజస్వామి దేవస్థానంలో గరుడసేవ నిర్వహించారు. ఆలయ బ్రహ్మోత్సవాల సందర్భంగా బుధవారం ద్రౌపదీ సమేత ధర్మరాజస్వామికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం గరుడసేవ ఉత్సవాన్ని నిర్వహించారు.

కాలువలో గుర్తుతెలియని మృతదేహం

నాయుడుపేట టౌన్, ఏప్రిల్ 30 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని అశోక్‌నగర్‌కు ఆనుకొని ఉన్న కాలువలో గుర్తు తెలియని యువకుడి మృతదేహన్ని స్థానికులు గుర్తించారు. పోలీసులకు సమాచారం అందించారు. మృతుడు చారలు టీషర్టు, బ్లూ కలర్ లుంగీ ధరించి ఉన్నాడు.

రైలు కింద పడి విద్యార్థి మృతి



గిరిధర్ (ఫైల్‌ఫోటో)

దొరవారిసత్రం, ఏప్రిల్ 30(ఆంధ్రజ్యోతి): దొరవారిసత్రం రైల్వేస్టేషన్ సమీపంలో బుధవారం ఉదయం రైలు కింద పడి అందలమాల గిరిధర్((18) అనే విద్యార్థి మృతి చెందాడు. మండలంలోని కట్టువపల్లి గ్రామానికి చెందిన అందలమాల సుబ్బయ్య, శాంతి కుమారుడైన గిరిధర్ చిట్టమూరు టీఎంఆర్ కళాశాలలో ఇంటర్ ఉత్తీర్ణత సాధించాడు. పై చదువుల కోసం వేచిచూస్తున్న సమయంలో మంగళవారం రాత్రి ఇంట్లో తల్లిదండ్రులు జులాయి తిరుగుళ్లపై మందలించారు. మనస్తాపానికి గురైన గిరిధర్ బుధవారం ఉదయం స్వగ్రామం నుంచి ద్విచక్ర వాహనంలో దొరవారిసత్రం వచ్చాడు. రైల్వేస్టేషన్‌కు సమీ పంలో రైలు కింద పడి ఆత్మహత్య చేసుకొన్నాడు. స్థానిక రైల్వే సిబ్బంది గుర్తించి సూళ్లూరుపేట రైల్వే పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు అతడి మృతదేహన్ని సూళ్లూరుపేట ఆస్పత్రికి తరంచారు. కేసు నమోదు చేశారు.

వైసీపీని బలోపేతం చేయాలి

వెంకటగిరిటౌన్, ఏప్రిల్ 30(ఆంధ్రజ్యోతి): వైసీపీ బలోపేతం దిశగా కార్యకర్త, నాయకులు పనిచేయాలని వైసీపీ వెంకటగిరి నియోజకవర్గ ఇన్‌చార్జ్ నేదురుమల్లి రాంకుమార్ రెడ్డి అన్నారు. బుధవారం స్థానిక ఎన్‌జేఆర్ భవన్‌లో పార్టీ కార్యకర్తలు, నాయకులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో ప్రభుత్వం మీద చూపినంత శ్రద్ధ కార్యకర్తలపై చూప లేదన్నారు. రాష్ట్ర విద్యా సంక్షేమ, మౌలిక వసతులు అభివృద్ధి సంస్థ ఛైర్మన్ యనమల నాగార్జున యాదవ్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. అంతకుముందు కశ్మీర్‌లోని పెహల్గాం ఉగ్రదాడిలో మృతి చెందిన వారికి నివాళులు అర్పించారు.

ఇంటింటా చెత్త సేకరించాలి

పెళ్లకూరు, ఏప్రిల్ 30 (ఆంధ్రజ్యోతి): ప్రతి రోజూ ప్రతి ఇంటి నుంచి క్రమం తప్పకుండా చెత్తను సేకరించాలని జిల్లా పంచాయతీ అధికారి సుశీలాదేవి ఆదేశించారు. బుధవారం మండలంలోని జీలపాటూరు పంచాయతీలో చెత్తతో సంపద తయారీ కేంద్రాన్ని పరిశీలించి గ్రామంలో ఇంటింటా జరుగుతున్న చెత్త సేకరణ తీరును పరిశీలించారు. ఈ కార్యక్రమంలో డీఎల్పీవో రవీంద్రబాబు, సర్పంచు కందమూడి శివకుమార్, పంచాయతీ కార్యదర్శి శాంతి ఉన్నారు.

పేకాట స్థావరంపై పోలీసుల దాడులు


సూళ్లూరుపేట, ఏప్రిల్ 30 (ఆంధ్రజ్యోతి): మండల పరిధిలోని కోటపోలూరు గ్రామ పొలిమేర పొలాల్లో పేకాట స్థావరం బుధవారం పోలీసులు దాడులు చేశారు. ఎస్ఐ బ్రహ్మనాయుడు తన సిబ్బందితో కూలీల్లా వెళ్లి పేకాట ఆడుతున్న ఆరుగురిని అదుపులోకి తీసుకున్నారు. రూ.9,110 నగదు, నాలుగు ద్విచక్ర వాహనాలు స్వాధీనం చేసుకున్నారు.

చందనాలంకరణలో ఆదిశంకరాచార్యులు

వెంకటగిరిటౌన్, ఏప్రిల్ 30(ఆంధ్రజ్యోతి): పట్టణంలోని కర్ణకమ్మ వీధిలోని జగద్గురు ఆదిశంకరాచార్య మఠంలో బుధవారం స్వామివారికి చందనాలంకరణ చేసి భక్తులకు దర్శనం కల్పించారు. సాయంత్రం ఆధ్యాత్మిక ప్రవచనం చేశారు. అనంతరం ప్రసాదం పంపిణీ చేశారు.

ఆక్రమణలో పంచాయతీ స్థలం

స్వాధీనం చేసుకోవాలని అధికారులకు టీడీపీ నేత వినతి



రమేష్ నాయుడు

పెళ్లకూరు, ఏప్రిల్ 30 (ఆంధ్రజ్యోతి): పెళ్లకూరులో పంచాయతీ కోసం కేటాయించిన కోట్లవిలువైన స్థలాన్ని ఓ వ్యక్తి కబ్జా చేశాడని తక్షణమే ఆ స్థలాన్ని స్వాధీనం చేసుకొని పంచాయతీ కార్యకలాపాలకు వినియోగించేలా చర్యలు తీసుకోవాలని టీడీపీ సీనియర్ నాయకులు, స్వర్ణముఖినది ఆనకట్ట ప్రాజెక్ట్ కమిటీ మాజీ ఛైర్మన్ పేరం రమేష్‌నాయుడు కోరారు. బుధవారం పెళ్లకూరులోని తన నివాసంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. నాయుడుపేట -రేణిగుంట 71వ జాతీయ రహదారి పక్కన మండల కార్యాలయాలకు సమీపంలో పంచాయతీ అనుమతులతో వేసిన ఓ ప్రైవేట్ లేఅవుట్‌లో సుమారు 4.50 ఎకరాల స్థలాన్ని ప్రజా ప్రయోజనాల కోసం పంచాయతీకి కేటాయించారని గుర్తుచేశారు. అయితే ఆ స్థలాన్ని ఓ వైసీపీ నాయకుడు కబ్జా చేశాడని ఆరో పించారు. ఇప్పటికే మండల, జిల్లా ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. రాష్ట్రంలో టీడీపీ అధికారంలో ఉన్నప్పటికీ మండలంలోని అధికారులు వైసీపీ నాయకుల అక్రమాలు, భూ కబ్జాల పట్ల వ్యవహరిస్తున్న ఉదాసీనతపై సీఎం, డిప్యూటీ సీఎంలకు ఫిర్యాదు చేస్తానని హెచ్చరించారు.

తాగునీటికి విలవిల

ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌లు పంచాయతీల అభివృద్ధికి నిధులు విడుదల చేస్తున్నప్పటికీ పెళ్లకూరు పంచాయతీలో ప్రజలు తాగునీటికి విలవిలలాడుతున్నారని ఆరోపించారు. ఓ పక్క తాగునీటి ఎద్దడి మరో పక్క అస్తవ్యస్తంగా ఉన్న డ్రైనేజీ వ్యవస్థలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని వాపోయారు. అధికారులు స్పందించి తాగునీరు, డ్రైనేజీ సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు పేరం సందీప్‌తేజ ఉన్నారు.

ప్రతి రైతుకూ న్యాయం చేస్తాం : జేసీ

కోట, ఏప్రిల్ 30 (ఆంధ్రజ్యోతి) : చెన్నై - బెంగళూరు కోస్టల్ కారిడార్‌లో భూములు కోల్పోయిన ప్రతి రైతుకూ పరిహారం అందేలా చర్యలు తీసుకోవాలని జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్ అధికారులను సూచించారు. మండల పరిధిలోని కొత్తపట్నం పంచాయతీలోగల శ్రీనివాససత్రం, యమదిన్నెపాళెం, గున్నంపడియ గ్రామాల్లో మంగళవారం జేసీ పర్యటించారు. రైతులు సాగుచేసిన వేరుశెనగ పంటలను పరిశీలించారు. పంచాయతీలోని అసైన్‌మెంట్, డీకేటీ భూముల వివరాలను అడిగి తెలుసుకున్నారు. రోడ్డు విస్తరణ పనుల్లో భూములు కోల్పోయే రైతుల వివరాలపై నివేదికలు తయారు చేయాలని అధికారులకు సూచించారు. ఆయన వెంట తహసీల్దార్ జయజయరావు, వీఆర్‌ఓ వెంకటేశ్వర్లు, సర్వేయర్ గోపిరెడ్డి తదితరులు ఉన్నారు.

ప్రకృతి వ్యవసాయంపై అవగాహన ర్యాలీ

కోట, ఏప్రిల్ 30 (ఆంధ్రజ్యోతి) : మండల పరిధిలోని గూడలిలో బుధవారం ప్రకృతి వ్యవసాయంపై అవగాహన ర్యాలీ జరిగింది. ప్రస్తుత సీజన్‌లో నవధాన్యాలు, పలురకాల పంటలు సాగు చేసే విధానంపై ప్రయోగాత్మకంగా రైతులకు వివరించారు. అదేవిధంగా సేంద్రియ ఎరువుల వాడకం వలన కలిగే ఉపయోగాలు, అధిక దిగుబడులు వంటి వాటిపై ప్రయోగాత్మకంగా అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా గూడలి గ్రామంలో రైతులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయం మోడల్ మేకర్ శ్రీనివాసులు, భాగ్యమ్మ, భాగ్యలక్ష్మి, భానుకుమారి, సీసీలు శ్రీకాంత్, శంకర్, రైతులు వెంకటకృష్ణారెడ్డి తదితరులు ఉన్నారు.

ఉపాధ్యాయ వృత్తి ఎంతో గౌరవప్రదమైంది

డక్కిలి, ఏప్రిల్ 30 : (ఆంధ్రజ్యోతి) : ఉపాధ్యాయ వృత్తి ఎంతో గౌరవప్రదమైందని ఎంపీడీవో గుణశేఖర్ రెడ్డి అన్నారు. మార్లగుంట ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయులుగా పనిచేస్తూ పదవీవిరమణ పొందిన యానాది శెట్టిని బుధవారం ఎంఈవో కార్యాలయంలో ఘనంగా సన్మానించారు. ఎంఈవోలు కిల్లి వెంకటేశ్వర్లు, పిన్నక జగదీష్ బాబులు ఆయన సేవలను కొనియాడారు. ఆయన విశ్రాంత జీవితం ప్రశాంతంగా సాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మోపూరు జడ్పీ ఉన్నత పాఠశాల, దేవునివెల్లపల్లి గిరిజన కాలనీ ప్రాథమిక పాఠశాల హెచ్ఎంలు దాసరి నాగభూషణం, దూడల పెంచలయ్యలు ఆయన్ను పూలమాలలు, శాలువలతో ఘనంగా సత్కరించారు.

ప్రశాంతంగా పాలిసెట్

గూడూరు, ఏప్రిల్ 30 (ఆంధ్రజ్యోతి): పాలిటెక్నిక్ ప్రవేశ పరీక్షలైన పాలిసెట్ పరీక్షలు బుధవారం ప్రశాంతంగా జరిగాయి. పట్టణంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల, డీఆర్‌డబ్ల్యు, ఎస్‌కేఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల, జడ్పీ ఉన్నత బాలుర, బాలికల పాఠశాలలు 5 కేంద్రాలలో ఈ పరీక్షలు నిర్వహించారు. ఉదయం 11 నుంచి 1గంట వరకు పరీక్ష నిర్వహించారు. పరీక్ష కేంద్రాలోకి విద్యార్థులను గంట ముందు అనుమతించారు. ఈ 5 కేంద్రాల్లో 1221 మంది విద్యార్థులు పరీక్షలు రాయాల్సివుండగా 1037 మంది పరీక్షలకు హాజరయ్యారని పరీక్షా కేంద్రాల అధికారులు తెలిపారు. పరీక్షలకు ఎగ్జామ్ కో-ఆర్డినేటర్‌గా పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ రవికృష్ణ వ్యవహరించారు.

గడువులోగా పనులు పూర్తిచేయాలి



క్రిస్‌సిటీలో జరుగుతున్న పనులను పరిశీలిస్తున్న జేసీ శుభంబన్సల్

చిల్లకూరు, ఏప్రిల్ 30 (ఆంధ్రజ్యోతి): మండలంలోని తమ్మినపట్నం గ్రామ సమీపంలోని క్రిస్‌సిటీలో జరుగుతున్న పనులను గడువులోగా పూర్తిచేయాలని జేసీ శుభం బన్సల్ ఆదేశించారు. బుధవారం క్రిస్‌సిటీలో జరుగుతున్న నిర్మాణపనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తీగపాళెం సమీపంలో రోడ్డు నిర్మాణ పనులకు సంబంధించి భూసేకరణలో నిర్వాసితులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామన్నారు. వీరికి అనువైన ప్రాంతంలో స్థలాలు కేటాయించ డంతోపాటు మౌలిక వసతులు కల్పించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దారు శ్రీనివాసులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పారదర్శకంగా పనులు కల్పించాలి

గూడూరు, ఏప్రిల్ 30 (ఆంధ్రజ్యోతి): ఉపాధిహామీ పథకంలో కూలీలకు పారదర్శకంగా పనులు కల్పించేలా సిబ్బంది చర్యలు తీసుకోవాలని డ్వామా పీడీ శ్రీనివాసప్రసాద్ అన్నారు. బుధవారం ఎంపీడీవో కార్యాలయంలో ఉపాధి సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ పనులు జరిగే ప్రాంతాల్లో వసతులు కల్పించాలన్నారు. ఏపీడీ వరప్రసాద్, సిబ్బంది పాల్గొన్నారు.